www.velthuru.com
RNI TEL TEL/ 2019 / 78609
రంగారెడ్డి
VELTHURU TELUGU DAILY

# వెలుతురు

తెలుగు దినపత్రిక
శనివారం 29 మార్చి 2025
సంపుటి :06 సంచిక : 298 , పేజీలు : 12 వెల:రూ.5/-
TELANGANA, ANDHRA PRADESH

## జూన్ చివరినాటికి వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ పనులు పూర్తి

మడికొండ డంపింగ్ యార్డుకు శాశ్వత పరిష్కారం

రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి, వరంగల్ జిల్లా ఇన్ ఛార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

పైలట్ గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని , బేస్‌మెంట్ పూర్తయిన ఇండ్లకు తక్షణం చెల్లింపులు జరపాలని వరంగల్ జిల్లా ఇన్ ఛార్జి , రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కలెక్టర్లను ఆదేశించారు.శుక్రవారం సచివాలయంలో వరంగల్ స్మార్ట్ సిటీ పనులు , వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, త్రాగునీరు, ఇందిరమ్మ ఇండ్లు తదితర అంశాలపై పంచాయితీ రాజ్ శాఖ మంత్రి శ్రీమతి ధనసరి అనసూయ సీతక్క, అటవీ , దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డితో కలిసి ఉమ్మడి వరంగల్ జిల్లా సమీక్ష నిర్వహించారు.



(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు,హైదరాబాద్ బ్యూరో, మార్చి 28:** ఈ సమావేశంలో ఉమ్మడి వరంగల్ జిల్లా శాసనసభ్యులు, కలెక్టర్లు తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ఈ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యతా అంశమని దీనిని దృష్టిలో పెట్టుకొని కలెక్టర్లు పనిచేయాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు ప్రభుత్వం నాలుగు విడతలలో చెల్లింపులు చేస్తుందని, మొదటి విడతలో బేస్ మెంట్ లెవెల్ పూర్తయిన ఇండ్లకు లక్ష రూపాయిలు ఇస్తుందని, బేస్ మెంట్ పూర్తయిన ఇండ్ల వివరాలను హౌసింగ్ విభాగానికి పంపిస్తే తక్షణమే చెల్లింపులు చేస్తామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో ఇండ్ల స్థలాలు లేని అర్హత కలిగిన లబ్దిదారులకు ఇప్పటివరకు కేటాయించని 2 బిహెచ్‌కే ఇండ్లను కేటాయించాలని అలాగే మొండి గోడలతో ఉన్న ఇండ్లను పూర్తిచేయడానికి కాంట్రాక్టర్ ముందుకు రాని పక్షంలో లబ్దిదారులే ఆ ఇండ్లను పూర్తిచేసుకోవడానికి అవసరమైన ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వమే చెల్లిస్తుందని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకొని లబ్దిదారులను ఎంపిక చేసి ఇండ్లను కేటాయించాలని సూచించారు. వేసవి కాలంలో ఏ గ్రామంలో పట్టణంలోగానీ త్రాగునీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలి. ప్రధానంగా జిల్లా కలెక్టర్లు ఈ అంశానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా అధికారులతో సమన్వయం చేసుకొని అధికారులు వారంలో మూడు రోజులు గ్రామాల్లో పర్యటించాలని సూచించారు. వచ్చే మూడు నెలలు చాలా కీలకమని ప్రజలకు ఎక్కగా త్రాగునీటి గురించి ఇబ్బంది కలగకుండా నీళ్లు రావడం లేదన్న విమర్శ రాకుండా పనిచేయాలన్నారు. నీటికొరత ఉన్న ప్రాంతాలలో ట్యాంకర్ల ద్వారా త్రాగునీరు సరఫరా చేయడం, చెడిపోయిన బోర్లు, హ్యాండ్ పంప్ లను తక్షణం మరమ్మతులు చేపట్టాలని



2 లో..

## మరోమారు రాహుల్ అమెరికా పర్యటన

- వచ్చే నెల 19 నుంచి అంటూ కథనాలు



**న్యూఢిల్లీ,మార్చి28( వెలుతురు):** కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మరోమారు అమెరికా పర్యటనకు వెళ్లనున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు పార్టీ వర్గాలు వెల్లడించినట్లు- ఆంగ్ల మీడియాల్లో కథనాలు వస్తున్నాయి. ఏప్రిల్ 19

2 లో..

## మరోమారు ప్రధాని మోడీ విదేశీ పర్యటన

- వచ్చే నెలలో థాయిలాండ్, శ్రీలంక షెడ్యూల్



2 లో..

## కేంద్రప్రభుత్వ ఉద్యోగులకు 2శాతం డిఏ పెంపు

- కేబినేట్ ఆమోదిస్తూ తీర్మానం




**న్యూఢిల్లీ,మార్చి28( వెలుతురు):** కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు మోదీ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. డియర్‌నెస్ అలవెన్స్ 2 శాతం పెంచింది. డీఏ పెంపు ప్రతిపాదనలకు కేంద్ర మంత్రివర్గం ఆమోద ముద్రవేసింది. తాజా నిర్ణయంతో జూలై ఒకటి నుంచి చెల్లించాల్సిన డియర్‌నెస్ అలవెన్స్ రేటు 53శాతం నుంచి 55శాతానికి పెరిగింది. కేంద్రం

2 లో..

## కాంగ్రెస్ విధానాలతో కుప్పకూలిన రియల్ రంగం

- ట్విట్టర్ వేదికగా కెటిఆర్ ఘాటు వ్యాఖ్యలు



**హైదరాబాద్,మార్చి28( వెలుతురు):** నగర అభివృద్ధి, రియల్ ఎస్టేట్ పరిస్థితి, ప్రభుత్వ పాలనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఆయన తన అధికారిక ట్విట్టర్ ఖాతాలో పోస్ట్ చేస్తూ, గత పదేళ్లలో కేసీఆర్ హయాంలో నగరం సౌభాగ్యంగా ఎదిగిందని, కానీ

2 లో..

## భావస్వేచ్ఛను గౌరవించాలి

- అది ప్రాథమిక హక్కు కిందకే వస్తుంది
- సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ,మార్చి28( వెలుతురు):** కవిత్వం, నాటకం, స్టేజీ ప్రదర్శనలు, వ్యంగ్యం మరియు కళల ద్వారా భావాన్ని స్వేచ్ఛగా వ్యక్తీకరించే ప్రాథమిక హక్కుని గౌరవించాలని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. 'ఏ ఖూన్ కే ప్యాసె బాత్ సునో ' అనే కవితను ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసినందుకు కాంగ్రెస్ ఎంపి ఇమ్రాన్ ప్రతాప్‌గర్హిపై గుజరాత్ పోలీసులు నమోదు చేసిన కేసును శుక్రవారం కొట్టివేసింది. వాక్‌స్వేచ్ఛ మరియు భావ ప్రకటనా స్వేచ్ఛను కాపాడటానికి కోర్టులు ముందంజలో ఉండాలని పేర్కొంది. ఉదారవాద, రాజ్యాంగబద్ధమైన ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైన



హక్కులైన వాక్ స్వాతంత్ర్యం, భావప్రకటనా స్వేచ్ఛ, ప్రతి విమర్శ లేదా అసమ్మతిని తమ అధికారం మరియు స్థానానికి ముప్పుగా భావించే అభద్రతా భావంతో బలహీనం చేయకూడదని జస్టిస్ ఎస్.ఓకా, జస్టిస్ ఉజ్వల్ భుయాన్‌లతో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది. వాక్ స్వాతంత్ర్యంపై సహేతుకమైన ఆంక్షలు సహేతుకంగానే ఉండాలని జస్టిస్ భుయాన్ వివరించారు. ఆంక్షలు హానికరం లేదా అణచివేతగా ఉండకూడదని, స్వేచ్ఛగా

2 లో..

## అర్హులందరికీ కార్డులు.. సన్నబియ్యం

- మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి వెల్లడి



**నల్లగొండ,మార్చి28( వెలుతురు):** అర్హులందరికీ రేషన్ కార్డులతో పాటు, సన్నబియ్యం ఇస్తామన్న వాగ్దానానికి కట్టుబడి ఉన్నామని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. ఆ దిశగా అడుగులు వేశామని అన్నారు. ఇందిరమ్మ పాలనలో ఇచ్చిన

2 లో..

## మయన్మార్‌ను వణికించిన భూకంపాలు

- థాయిలాండ్,చైనాలోనూ ప్రకంపనలు
- తీవ్రత కారణంగా పలు భవనాలు నేలమట్టం



**బ్యాంకాక్,మార్చి28( వెలుతురు):** మయన్మార్‌ను వరుస భూకంపాలు వణికించాయి. శుక్రవారం ఉదయం రిక్టరు స్కేలుపై 7.7, 6.4 తీవ్రతతో బలమైన ప్రకంపనలు నమోదయ్యాయి. సెంట్రల్ మయన్మార్ లోని మోనివా నగరానికి తూర్పున 50 కిలోమీటర్ల దూరంలో 10 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం ఉన్నట్లు యూఎస్ జియోలాజికల్ సర్వే

2 లో..

## జస్టిస్ వర్మపై ఎఫ్ఐఆర్ నమోదుకు నో

- పిటిషన్ తిరస్కరించిన సుప్రీంకోర్టు



**న్యూఢిల్లీ,మార్చి28( వెలుతురు):** స్టిస్ వర్మపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలంటూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు ధర్మాసనం శుక్రవారంనాడు కొట్టివేసింది. ఈ వ్యవహారంపై సుప్రీంకోర్టు త్రిసభ్య కమిటీ- విచారణ జరుపుతున్నందున

2 లో..

## ఐఐటీల స్థాపన గొప్ప ముందడుగు

- ఆర్థిక సంస్కరణలు భారత్‌ను నిలబెట్టాయి
- మరో 40 ఏళ్ల వరకు మనకు జనాభా సమస్య లేదు
- మద్రాస్ ఐఐటి కార్యక్రమంలో సిఎం చంద్రబాబు



**చెన్నై,మార్చి28( వెలుతురు):** ఐఐటీల స్థాపన దేశ విద్యారంగంలో గొప్ప ముందడుగు అని ఏపి సిఎం చంద్రబాబు నాయుడు చెప్పారు. ఆర్థిక సంస్కరణలు దేశ ముఖ చిత్రాన్ని సమూలంగా మార్చేశాయన్నారు. 1991లో తీసుకొచ్చిన సంస్కరణలు ఎంపిక కాదు.. తప్పనిసరి అని చంద్రబాబు తెలిపారు. రాజకీయ సంస్కరణలతో సోవియట్ రష్యా అనేక దేశాలుగా విడిపోయిందని అదే సమయంలో చైనా ఆర్థిక సంస్కరణలు ప్రారంభించిందని,ఆ తర్వాత ప్రపంచంలోనే రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఆ దేశం ఎదిగింది అని చెప్పారు. భారత్ కూడా సంస్కరణల తర్వాత అభివృద్ధి బాట పట్టిందన్నారు. అందుకే దేశానికి మరో 40 ఏళ్ల వరకూ జనాభా సమస్య లేదు అని సిఎం చంద్రబాబు అన్నారు.



2 లో..

(మొదటి పేజీ తరువాయి..)

## మరోమారు రాహుల్ అమెరికా పర్యటన

నుంచి రాహుల్ అగ్రరాజ్యంలో పర్యటిస్తారు. ఈసందర్భంగా ఆయన బ్రౌన్ యూనివర్సిటీని సందర్శిస్తారు. బోస్టన్‌లో ప్రవాస భారతీయులతోనూ ఆయన భేటీ అయ్యే అవకాశం ఉంది. అయితే, ఆయన యూఎస్‌లో ఎన్ని రోజులు పర్యటిస్తారనేది తెలియదు. అంతేకాక.. దీనిపై పార్టీ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన లేదు. గతేడాది సెప్టెంబరులో మూడ్రోజులు రాహుల్ యూఎస్‌లో పర్యటించారు. ఆ సమయంలో ఆయన పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆయా కార్యక్రమాల్లో రిజర్వేషన్లు, భారత్‌లో మత స్వేచ్ఛ వంటి అంశాలపై రాహుల్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. ప్రస్తుతం భారత్‌లో ఆదివాసీలు, దళితులు, ఓబీసీలకు సరైన ప్రాధాన్యం దక్కడం లేదని రాహుల్ అన్నారు. అప్పటివరకు అభివృద్ధిలో వారి భాగస్వామ్యం కూడా అంతంతమాత్రంగానే ఉంటుందని, దేశంలో అన్నివర్గాల వారికీ పారదర్శకంగా అవకాశాలు లభించే పరిస్థితులు వచ్చిన తర్వాతే రిజర్వేషన్ల రద్దు గురించి తమ పార్టీ ఆలోచిస్తుందన్నారు. ఇక, సిక్కులను ఉద్దేశిస్తూ ఆయన చేసిన వ్యాఖ్యలు వివాదానికి దారితీశాయి. భాజపా ఆయన మాటలను ఖండించింది. విదేశాల్లో భారత్ పరువుతీస్తున్నారని మండిపడింది. సిక్కులను ఉద్దేశిస్తూ ఆయన చేసిన వ్యాఖ్యలకు వ్యతిరేకంగా.. భాజపా మద్దతున్న ఒక గ్రూప్ దిల్లీలోని సోనియాగాంధీ నివాసం వెలుపల నిరసనలు సైతం తెలియచేసింది.

## మరోమారు ప్రధాని మోడీ విదేశీ పర్యటనం

**న్యూఢిల్లీ,మార్చి28( వెలుతురు):**

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మరోసారి విదేశీ పర్యటనకు వెళ్లనున్నారు. ప్రధాని నరేంద్ర మోడీ వచ్చేనెల ఏప్రిల్లో విదేశీ పర్యటనకు థాయ్‌లాండ్, శ్రీలంక దేశాలకు వెళ్లనున్నారు. ఏప్రిల్ 3–4 తేదీల్లో థారులాండ్ ఆతిథ్యం ఇస్తున్న ఆరవ బిఐఎంఎస్‌టిఇసి (శిఖరాగ్ర సమావేశంలో పాల్గొనగడానికి బ్యాంకాక్‌లో పర్యటించనున్నట్లు– భారత విదేశాంగ మంత్రిత్వశాఖ శుక్రవారం వెల్లడించింది. అనంతరం మోడీ ఏప్రిల్ 4–6 వరకు శ్రీలంకలో పర్యటించనున్నారు. మూడురోజుల పర్యటనలో భాగంగా ఇరుదేశాల ద్వైపాక్షిక సంబంధాలపై కొలంబోలో శ్రీలంక అధ్యక్షుడు అనుర కుమార దిసనాయకతో మోడీ చర్చలు జరపున్నట్లు– భారత విదేశాంగ వ్యవహారాల మంత్రిత్వశాఖ తెలిపింది. ఈ రెండు దేశాల పర్యటనలకు సంబంధించిన షెడ్యూల్ ఖరారైనట్లు– విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తాజాగా వెల్లడించింది. ఈ మేరకు ప్రకటన విడుదల చేసింది. ముందుగా ఏప్రిల్ 3 – 4 తేదీల్లో ప్రధాని థాయ్‌లాండ్‌లో పర్యటించనున్నారు. థాయ్‌లాండ్ ప్రధాని పేటోంగ్టార్న్ షినవత్రఆహ్వానం మేరకు ఆ దేశ పర్యటనకు వెళ్లబోతున్నారు. ఈ సందర్భంగా పేటోంగ్టార్న్‌తో భేటీ కానున్నారు. ఏప్రిల్ 4వ తేదీన బ్యాంకాక్‌లో జరగనున్న 'బే ఆఫ్ బెంగాల్ ఇనీషియేటివ్ ఫర్ మల్టీ సెక్టోరల్ టెక్నికల్ అండ్ ఎకనామిక్ కోఆపరేషన్'కూటమి సమావేశంలో పాల్గొంటారు. ఈ సమావేశంలో వాణిజ్యం, పెట్టు–బడులు, నైపుణ్యాభివృద్ధి వంటి అంశాలంపై దేశాధినేతలతో చర్చించనున్నారు. ఆ తర్వాత థాయ్‌లాండ్ పర్యటనను ముగించుకొని ప్రధాని ఏప్రిల్ 4న శ్రీలంక వెళతారు. ఏప్రిల్ 6వ తేదీ వరకూ ఆ దేశంలో పర్యటించనున్నారు. ఆ దేశాధ్యక్షుడు అనురకుమార దిసనాయకే గతేడాది భారత్‌లో పర్యటించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఆయన ఆహ్వానం మేరకు మోదీ శ్రీలంక పర్యటనకు వెళ్లబోతున్నారు. మోదీ తన పర్యటనలో రెండు దేశాల మధ్య కుదిరిన పలు ఒప్పందాలపై చర్చించనున్నారు.

## కేంద్రప్రభుత్వ ఉద్యోగులకు 2శాతం డిఎ పెంపు

నిర్ణయంతో కేంద్ర ప్రభుత్వంలోని దాదాపు కోటిమందికిపైగా ఉద్యోగులకు లబ్ధి చేకూరనున్నది. ఇందులో 48లక్షల మంది ఉద్యోగులు, 67లక్షల మంది పెన్షనర్లు ఉన్నారు. ప్రస్తుతం 7వ వేతన సంఘం సిఫార్సుల ప్రకారం ఉద్యోగుల జీతభత్యాలు నిర్ణయిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం సాధారణంగా ఏటా రెండుసార్లు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల డీఏ పెంచుతుంది. ఇది జనవరి, జూలైల్లో జరగాల్సి ఉన్నప్పటికీ ఏటా మార్చి, అక్టోబరులో ప్రకటిస్తూ వస్తోంది. ఆలస్యంగా ప్రకటించినా.. బకాయిలతో కలిపి జనవరి, జూలై నుంచే చెల్లిస్తారు. ముఖ్యంగా డీఏ సవరణ కోసం ఆల్ ఇండియా కన్జ్యూమర్ ప్రైస్ ఇండెక్స్ ఫర్ ఇండస్ట్రియల్ వర్కర్స్‌ను ప్రాతిపదికగా తీసుకుంటు–ంది. ఇదే ద్రవ్యోల్బణాన్ని అంచనా వేస్తుంది. గతేడాది అక్టోబర్‌లో దీపావళి కానుకగా డీఏ 3 శాతం పెంచిన విషయం తెలిసిందే. కేంద్రం డీఏను సరవించిన నేపథ్యంలో రాష్ట్రాలు సైతం తమ ఉద్యోగులకు ఆ మేరకు డీఏ పెంచే అవకాశం ఉంటుంది.

## అర్హులందరికీ కార్డులు.. సన్నబియ్యం

హామీని నిలబెట్టుకుంటున్నామని అన్నారు. ఈ క్రమంలో ఉగాది రోజున పేదల జీవితాల్లో విప్లవాత్మక మార్పు రానుందని మంత్రి ఉత్తమ్ అన్నారు. హుజూర్‌నగర్‌లో సన్నబియ్యం పథకాన్ని మంత్రి ఉత్తమ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో 85 శాతం జనాభాకు సన్నబియ్యం అందనుంది. రేషన్ బియ్యాన్ని చాలామంది ఉపయోగించుకోవడం లేదు. దొడ్డు బియ్యం తినకుండా కొందరు బ్లాక్‌లో అమ్ముతున్నారు. అందుకే సన్నబియ్యం ఇవ్వాలని నిర్ణయించామని అన్నారు. బియ్యంతో పాటు త్వరలోనే పప్పు, ఉప్పు లాంటి ఇతర సరకులు ఇస్తామని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడైనా రేషన్ తీసుకునేలా ఏర్పాటు చేశాం అన్నారు. కొత్త రేషన్ కార్డులు ఎంతమందికి కావాలన్నా అర్హతను బట్టి ఇస్తున్నాం. కార్డు లేకున్నా లబ్ధిదారుల జాబితాలో పేరు ఉంటే బియ్యం ఇస్తాం. రేషన్ బియ్యంపై కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి ఏటా రూ.10,665 కోట్లు– ఖర్చు చేస్తున్నాయని ఉత్తమ్ తెలిపారు. ఇప్పటికే కార్డుకు అర్హుల జాబితా సిద్ధం అయ్యిందన్నారు. సిఎం రేవంత్ చేతుల మీదుగా పథకం ప్రారంభం అవుతుందని అన్నారు.

## కాంగ్రెస్ విధానాలతో కుప్పకూలిన రియల్ రంగం

15 నెలల కాంగ్రెస్ పాలనలో అభాగ్యంగా మారిందని విమర్శించారు. హైదరాబాద్ నగరాభివృద్ధిని కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్రంగా దెబ్బతీసిందని కేటీఆర్ ఆరోపించారు. హైడ్రా, మూసీ ప్రక్షాళన పేరుతో నగరంలోని రియల్ ఎస్టేట్ మార్కెట్ పూర్తిగా కుంచించుకుపోయిందని తెలిపారు. పేదల ఇళ్లను బుల్డోజర్లతో నేలమట్టం చేస్తున్న ప్రభుత్వం, పెద్దల ఆస్తులతో సెటిల్మెంట్లు చేస్తోందని విమర్శించారు. గత త్రైమాసికంలో హైదరాబాద్‌లో ఇండ్ల విక్రయాలు 49శాతం తగ్గాయని, ఆఫీస్ లీజింగ్ రంగం 41శాతం క్షీణించిందని గణాంకాలతో తెలిపారు. వ్యవసాయ రంగంలో మాత్రమే కాదు, రియల్ వ్యాపారుల పరిస్థితి కూడా దారుణంగా మారిందని, కాంగ్రెస్ పాలనలో వ్యాపారస్తులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వచ్చిందని అన్నారు.కేటీ–ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వానికి పరోక్షంగా హితబోధ చేశారు. కూల్చడం కంటే కట్టడాన్ని నేర్చుకోవాలని, అబద్దాల కన్నా అభివృద్ధిని ప్రోత్సహించాలని సూచించారు. 'జాగో తెలంగాణ జాగో!' అంటూ తెలంగాణ ప్రజలను అప్రమత్తం చేశారు. తెలంగాణలో రియల్ ఎస్టేట్ పరిస్థితి, హైదరాబాద్ నగరాభివృద్ధి, కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలు తదితర అంశాలపై కేటీఆర్ వ్యాఖ్యలు ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి.

## జస్టిస్ వర్మపై ఎఫ్ఐఆర్ నమోదుకు నో

ఈ దశలో ఎఫ్ఐఆర్ నమోదుకు ఆదేశించలేమని స్పష్టం చేసింది. ఈ పరిణామాల నేపథ్యంలో అలహాబాద్ హైకోర్టుకు జస్టిస్ వర్మ బదిలీని కేంద్ర నోటిఫై చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. తన నివాసంలో పెద్ద ఎత్తున నోట్ల కట్టలు కనిపించిన ఆరోపణలు ఎదుర్కొంటున్న జస్టిస్ యశ్వంత్ వర్మ వ్యవహారంలో మరీ కీలక పరిణామం చోటు చేసుకుంది. దీనిపై ఒకవైపు సీజేఐ ఏర్పాటు చేసిన కమిటీ విచారణ జరుపుతుండగానే, అలహాబాద్ హైకోర్టుకు ఆయనను బదిలీ చేస్తూ సుప్రీంకోర్టు కొలీజియం ఇటీవల తీసుకున్న నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం శుక్రవారంనాడు నోటిఫై చేసింది. భారత రాజ్యాంగంలోని 222వ నిబంధనలోని క్లాజ్ వన్ ద్వారా రాష్ట్రపతి తనకు సంక్రమించిన అధికారాలను ఉపయోగించుకుని భారత ప్రధాన న్యాయమూర్తితో సంప్రదింపులు జరిపి, ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మను అలాహాబాద్ హైకోర్టుకు బదిలీ చేయాలనే సిఫారసు ఆమోదించారని ఆ ఉత్తర్వు తెలిపింది. జస్టిస్ వర్మ అలాహాబాద్ హైకోర్టులో బాధ్యతలు స్వీకరించాలని ఆదేశించినట్టు పేర్కొంది. జస్టిస్ వర్మపై ఆరోపణల దుమారం నేపథ్యంలో ఆయనను తిరిగి అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేయాలని సుప్రీంకోర్టు కొలీజియం ఇటీవల సిఫారసు చేసింది. అయితే ఈ నిర్ణయంతో అలబాహాద్ హైకోర్టు బార్ అసోసియేషన్ విభేదించింది. జస్టిస్ వర్మను అలహాబాద్ హైకోర్టుతో సహా దేశంలోని ఏ కోర్టుకు బదిలీ చేయరాదని, ఆయనపై ఉన్న అభియోగాలపై పూర్తి స్థాయి దర్యాప్తు జరపాలని, అభిశంసన చేపట్టాలని, ఆయన పాత కేసుల్లో తీర్పులను కూడా తిరగదోడాలని హైకోర్ట్ బార్ అసోసియేషన్ డిమాండ్ చేసింది.

## జూన్ చివరినాటికి వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ పనులు పూర్తి

సూచించారు. వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ భవన నిర్మాణ పనులను రెండు నెలల్లో పూర్తిచేసి ఆ తర్వాత మరో నెలరోజుల్లో వైద్య సేవలకు అవసరమైన పరికరాలను అమర్చి జూన్ చివరినాటికి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలి. ఈ ఆసుపత్రి అందుబాటులోకి వస్తే ఉత్తర తెలంగాణ ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయన్నారు. మడికొండ డంపింగ్ యార్డు సమస్యకు వారం రోజుల్లో తాత్కాలిక పరిష్కారం చూపించి ఆ తర్వాత శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. దీనికి సంబంధించి సిడిఎంఎ డైరెక్టర్ శ్రీదేవిని స్వయంగా అక్కడ పర్యటించి పరిష్కార మార్గాలను సూచించాలని ఆదేశించారు. వరంగల్, కరీంనగర్ రహదారి ప్రాంతంలో శాశ్వత డంపింగ్ యార్డు కోసం 150 నుంచి 200 ఎకరాల భూమిని సేకరించాలని కలెక్టర్లను ఆదేశించారు. వరంగల్ భద్రకాళి చెరువు పూడికతీత పనులను ఎట్టిపరిస్థితులలోను వర్షాకాలం ప్రారంభమయ్యేలోపు పూర్తిచేయాలన్నారు. వరంగల్ స్మార్ట్ సిటీ పనుల విషయంలో అధికారులు ప్రణాళికా బద్ధంగా వ్యవహరించాలని సూచించారు. ఈ సమావేశంలో శాసనసభ్యులు కడియం శ్రీహరి, నాయని రాజేందర్, యశస్విని రెడ్డి, దొంతి మాధవరెడ్డి, నాగరాజు, మురళీనాయక్, రామచంద్ర నాయక్, రేవూరి ప్రకాష్‌రెడ్డి, గండ్ర సత్య నారాయణ, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, వరంగల్ మేయర్ గుండు సుధారాణి, మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి దానకిశోర్, ఆర్ అండ్ బి సెక్రెటరీ హరిచందన, కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ కర్ణన్ తదితరులు పాల్గొన్నారు.

# భావస్వేచ్ఛను గౌరవించాలి

మాట్లాడే ప్రాథమిక హక్కుని ఆంక్షలు కప్పివేయలేవని జస్టిస్ భుయాన్ సూటిగా పేర్కొన్నారు. ఒక వ్యక్తి వాక్, భావ ప్రకటనా హక్కుని కాపాడటం , గౌరవించడం పోలీసుల, ప్రభుత్వాల భాద్యత అని ధర్మాసనం ఉద్ఘాటించింది. కవిత్వం, నాటకం, సినిమాలు, రంగస్థల ప్రదర్శనలు, వ్యంగ్యం, కళలు సహా సాహిత్యం జీవితాన్ని మరింత అర్థవంతం చేస్తుందని, వ్యక్తులు తమ అభిప్రాయాలను, ఆలోచనలను వ్యక్తీకరించే హక్కులను గౌరవించాలని జస్టిస్ ఓకా పునరుద్ఘాటించారు. ఆరోగ్యకరమైన ,నాగరిక సమాజంలో వాక్ స్వాతంత్ర్యం అంతర్భాగమని, మెజారిటీ– వ్యక్తులు అభిమానిస్తున్నారనే కారణంతో ఒక వ్యక్తి అభిప్రాయాలను అణచివేయలేమని కోర్టు వ్యాఖ్యానించింది. పోలీసులు కూడా భిన్నాభిప్రాయాలను కాపాడాలని, అవి కూడా ప్రజాస్వామ్య విధుల్లో ఒక భాగమని కోర్టు పేర్కొంది. ఆలోచనా స్వేచ్ఛ లేకుండా భావప్రకటన లేకుండా రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 హామీ ఇచ్చిన గౌరవప్రదమైన జీవితాన్ని గడపడం అసాధ్యం అని జస్టిస్ ఓకా పేర్కొన్నారు. పోలీసులు మరియు ప్రభుత్వం వాక్ స్వాతంత్యాన్ని కాపాడటంలో విఫలమైతే కోర్టులు తప్పకుండా జోక్యం చేసుకోవాలని, పౌరుల ప్రాథమిక హక్కులను కాలరాయకుండా చూసుకోవడం కోర్టుల విధి అని పేర్కొన్నారు.కులం మతం ఆధారంగా వివిధ వర్గాల ప్రజల మధ్య శతృత్వాన్ని పెంచుతున్నారని ఆరోపిస్తూ గుజరాత్ పోలీసులు ప్రతాప్‌గర్హిపై కేసు నమోదు చేశారు. మార్చి 3 విచారణ సమయంలో ఈ కవిత అహింసను సూచిస్తుందని మహాత్మాగాంధీ స్వయంగా అనుసరించిన మార్గమని మార్చి 3న జరిగిన విచారణలో జస్టిస్ ఓకా పేర్కొన్న సంగతి తెలిసిందే.

# మయన్మార్‌ను వణికించిన భూకంపాలు

గుర్తించింది. ఈ భూకంపం ధాటికి పలు భవనాలు ఊగిపోయాయి. పలుచోట్లు– ఎత్తయిన అంతస్తులు నేలకూలినట్లు స్థానిక మీడియా వెల్లడించింది. ఈ భూ ప్రకంపనలతో మయన్మార్‌లోని మండలేలో గల ఐకానిక్ అవా వంతెన కుప్పకూలిపోయింది.ఇరావడీ నదిలోకి వంతెన కూలిపోయిన దృశ్యాలు వైరల్ అవుతున్నాయి. మరోవైపు ఈ భూకంపం కారణంగా థాయ్‌లాండ్‌లో కూడా భూమి కంపించింది. థాయ్‌లాండ్ రాజధాని బ్యాంకాక్ లో 7.3 తీవ్రతతో భూ ప్రకంపనలు నమోదైనట్లు యూఎస్ జియోలాజికల్ సర్వే తెలిపింది. అంతేకాకుండా చైనాలోనూ ప్రకంపనలు చోటు చేసుకున్నాయి. చైనాలోని నైరుతి యునాన్ ప్రావిన్స్‌లో భూమి కంపించినట్లు బీజింగ్ భూకంపం సంస్థ తెలిపింది. ఈ ప్రకంపనలు రిక్టరు స్కేలుపై 7.9 తీవ్రతతో నమోదైనట్లు వెల్లడించింది. భూ ప్రకంపనలతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఇళ్లు, కార్యాలయాల నుంచి బయటకు పరుగులు తీశారు. భూకంపం తీవ్రత భారీ స్థాయిలోనే ఉండటంతో ప్రాణ, ఆస్తి నష్టం సంభవించే అవకాశం ఉంది. అయితే, అందుకు సంబంధించిన వివరాలు ఇంకా తెలియరాలేదు. మయన్మార్‌లో 12 నిమిషాల వ్యవధిలో రెండుసార్లు భారీ భూంకంపాలు సంభవించింది. రిక్టర్ స్కేలుపై దీని తీవ్రత 7.7గా నమోదైంది. ఈ భూకంపం కారణంగా పొరుగున ఉన్న థాయ్‌లాండ్ రాజధాని బ్యాంకాక్‌లో రెండుసార్లు తీవ్ర ప్రకంపనలు చోటుచేసుకున్నాయి. ప్రకంపనల కారణంగా పలు భవనాలు ధ్వంసమైనట్లు తెలుస్తోంది. ప్రజలు భయాందోళనకు గురై ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. బ్యాంకాక్‌లో ప్రకంపనల తీవ్రత 6.4, 7.3గా నమోదైంది. సెంట్రల్ మయన్మార్ లోని మోనివా నగరానికి తూర్పున 50 కిలోమీటర్ల దూరంలో 10 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం ఉన్నట్లు– యూఎస్ జియోలాజికల్ సర్వే గుర్తించింది. పలు భవనాల్లో అలారమ్ మోగడంతో ప్రజలు బయటకు పరుగులు తీశారు. ప్రకంపనల ధాటికి అనేక భవనాలు ఊగిపోయాయి. అనేక భవంతులు నేలమట్టమయ్యాయి. ఓ భారీ భవంతి పైఅంతస్తులో ఉన్న స్విమ్మింగ్ పూల్‌లోని నీరు కిందకు పడిపోయిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. నిర్మాణంలో ఉన్న బహుళ అంతస్తుల భవనం పేకమేడలా కూలిన దృశ్యాలు బయటికొచ్చాయి. ప్రమాదం సమయంలో ఆ భవనంలో ఎవరైనా కార్మికులు ఉన్నారా? శిథిలాల కింద చిక్కుకుపోయారా? అన్న వివరాలు ఇంకా తెలియరాలేదు. అయితే, 43 మంది కార్మికులు చిక్కుకున్నట్లు పలు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వస్తున్నాయి. తాజా పరిస్థితుల నేపథ్యంలో థాయ్‌లాండ్‌లో ప్రధాని షినవత్ర అత్యవసర పరిస్థితిని ప్రకటించారు. మరోవైపు, మయన్మార్‌లోనూ అనేక భవనాలు ధ్వంసమైనట్లు– తెలిసింది. పలు రహదారులపై చీలికలు ఏర్పడ్డాయి. అయితే.. భూకంపం కారణంగా ఆస్తి, ప్రాణనష్టం వివరాలు ఇంకా తెలియరాలేదు. ఈ భూకంప ప్రభావం ఆగ్నేయాసియా దేశాలపైనా కన్పించింది. భారత్‌లోని కోల్‌కతా, ఇంఫాల్, మేఘాలయలో స్వల్పంగా ప్రకంపనలు సంభవించాయి. దీంతో ప్రజలు భయాందోళనతో బయటకు పరుగులు తీశారు. మేఘాలయ ఈస్ట్‌గారో హిల్స్‌లో 4 తీవ్రతతో ప్రకంపనలు చోటు–చేసుకున్నాయి. బంగ్లాదేశ్‌లోనూ 7.3 తీవ్రతతో భూమి కంపించినట్లు తెలుస్తోంది.

# ఐఐటిల స్థాపన గొప్ప ముందడుగు

**(మొదటి పేజీ తరువాయి..)**

ముఖ్యమంత్రి చంద్రబాబు చెన్నైలో పర్యటిస్తున్నారు. శుక్రవారం మద్రాసు ఐఐటీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. 'ఆల్ ఇండియా రీసెర్చ్ స్కాలర్స్ సమ్మిట్–2025'లో పాల్గన్న ముఖ్యమంత్రి ... ఐఐటీ విద్యార్థులతో మాట్లాడారు. కొంతకాలంగా భారత్ వృద్ధిరేటు ప్రపంచంలోనే అత్యధికంగా ఉంటోందన్నారు. 2014లో మనది పదో ఆర్థిక వ్యవస్థ అని, ఇప్పుడు ఐదో స్థానానికి చేరిందని చెప్పారు. భారత్‌కు ఉన్న గొప్పవరం జనాభా అని, డెమోగ్రాఫిక్ డివిడెండ్ అని అన్నారు. మనమంతా కఅషి చేస్తే త్వరలోనే ప్రపంచంలో భారత్ అగ్రస్థానానికి చేరుకుంటుందని అన్నారు. చాలా దేశాలు జనాభా తగ్గుదల సమస్యను ఎదుర్కొంటున్నాయని, మన దేశానికి మరో 40 ఏళ్ల వరకూ ఆ సమస్య లేదు అని చంద్రబాబు ప్రసంగించారు. మద్రాస్ ఐఐటీ ఎన్నో విషయాల్లో నంబర్ వన్‌గా ఉందన్నారు. ఆన్‌లైన్ కోర్సులు కూడా అందిస్తోందని తెలిపారు. ఐఐటీ మద్రాస్ స్టార్టప్ అగ్నికుల్ మంచి విజయాలు అందుకుందని ప్రశంసించారు. ఇక్కడి స్టార్టప్‌లు 80 శాతం విజయవంతమవుతు న్నాయన్నారు. ఈ ఐఐటీలో సుమారు 35–40 శాతం తెలుగు విద్యార్థులే ఉన్నారని హర్షాన్ని వ్యక్తం చేశారు. బ్రిటిష్‌వారు మన దేశం నుంచి అంతా తీసుకెళ్లారనీ, ఒక్క ఇంగ్లీష్‌ను మనకు వదిలేశారని విమర్శించారు. 1990లలో కమ్యూనికేషన్ రంగంలో బీఎస్ఎన్ఎల్, వీఎస్ఎన్ఎల్ గుత్తాధిపత్యం ఉండేదని తెలిపారు. ఆర్థిక సంస్కరణల తర్వాత కమ్యూనికేషన్ల రంగంలో ప్రైవేటు సంస్థల రాక ఓ గేమ్ ఛేంజర్ అని అభివర్ణించారు. మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్‌గేట్స్‌ను మొదట కలుస్తానని అడిగినప్పుడు రాజకీయ నేతలతో సంబంధం లేదని చెప్పారు. ఆయన్ను ఒప్పించి అపాయింట్‌మెంట్ తీసుకున్నానన్నారు. 45 నిమిషాలు తనతో మాట్లాడారని తెలిపారు. హైదరాబాద్‌లో మైక్రోసాఫ్ట్ సంస్థ నెలకొల్పాలని కోరానన్నారు. ఇప్పుడు అదే సంస్థకు సీఈవోగా తెలుగు వ్యక్తి సత్య నాదెళ్ల ఉన్నారని సిఎం తెలిపారు. ఇప్పుడు ప్రపంచమంతా భారత్ వైపు చూస్తోందని చంద్రబాబు అన్నారు. భవిష్యత్ అంతా భారతీయులదేనని చెప్పారు. మరోవైపు సీఎం చంద్రబాబుకు మద్రాస్ ఐఐటీ– విద్యార్థుల నుంచి విశేష స్పందన లభించింది. కార్యక్రమంలో ఆయన ప్రస్తావన వచ్చినప్పుడల్లా కేరింతలు, చప్పట్లతో ప్రాంగణం మార్మోగింది.

# కిమ్స్ ఎదుట అంజలిబంధువుల ఆందోళన

### న్యాయం చేయాలంటూ పలువురు మద్దతు

**రాజమంద్రి,మార్చి28( వెలుతురు):**

రాజమంద్రి కిమ్స్ హాస్పిటల్‌లో విధి నిర్వహణలో ఉండగా ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన వైద్య విద్యార్థిని అంజలి ఆరోగ్యం రోజురోజుకు క్షీణిస్తుంది. దీంతో ఆస్పత్రి వద్ద బంధువులు, మద్దతుదారులు ఆందోళనకు దిగారు. ఆస్పత్రిలో చావు బతుకుల మధ్య కొట్టు–మిట్టాడుతున్న మెడికల్ విద్యార్థినికి మద్దతుగా బంధువులు, మహిళా సంఘాలు ఆందోళన చేపట్టాయి. ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన మెడికల్ విద్యార్థిని అంజలికి మెరుగైన వైద్య సహాయం అందించాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై సీఎం, డిప్యూటీ– సీఎం, హోం మంత్రి స్పందించాలని కోరుతున్నారు . అంజలి ఆత్మహత్యాయత్నానికి కారకుడైన కిమ్స్ హాస్పిటల్ సూపర్వేజర్ దీపక్ ను కఠినంగా శిక్షించాలి, దీపక్ పై అత్యాచారం కేసులు నమోదు చేయాలంటూ నినాదాలు చేశారు.. ఇక, అంజలి ఆత్మహత్యాయత్నం ఘటనపై న్యాయ విచారణ జరిపించాలని రాజమంద్రి మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్, పోలవరం మాజీ ఎమ్మెల్యే బాలరాజు డిమాండ్ చేస్తున్నారు. అంజలికి న్యాయం చేయాలని కోరారు. అంజలి ఆత్మహత్యకు కారకుడైన కిమ్స్ హాస్పిటల్ సూపర్వైజర్ దీపక్ ఓ టీడీపీ నేత అల్లుడని, దీపక్ ను కాపాడటానికి టీడీపీ నేతలు కొమ్ముకాస్తున్నారని ఆరోపించారు. అందుకే ఈ కేసు విషయంలో పోలీసులు తప్పుడు రిపోర్టులు పెడుతున్నారని విమర్శించారు. అంజలి కేసులో కూటమి ప్రభుత్వం స్పందించాలని, అంజలికి సరైన న్యాయం జరగకపోతే బాధిత కుటుంబాల పక్షాన పోరాడుతామని హెచ్చరిచారు.. రాజమండ్రి కిమ్స్ హాస్పిటల్ సూపర్వైజర్ దీపక్ లైంగిక వేధింపులు కారణంగా మనస్థాపనతో అంజలి.. పాయిజన్ తీసుకోవడం వలన మజిల్స్ దెబ్బతిని వెంటిలేటర్ మీద ఉంది.. బ్రెయిన్ కి డ్యామేజ్ అవ్వడంతో వెంటిలేటర్ సపోర్ట్ తో డైలీ మానిటరింగ్ చేస్తున్నారు.. ఎంఆర్ఐ స్కానింగ్ కూడా చేశారు. మిగతా అవయవాలు రికవరీ అవుతున్నప్పటికీ బ్రెయిన్ రికవరీ లేటుగా ఉంది.. బీపీ అన్నీ బాగానే ఉన్నాయని, రికవరీ అనుమానాస్పదంగా ఉందని, అది ఎలా మారుతుందో చెప్పలేమని, నేచురల్ గా రికవరీ అవ్వాలి తప్ప,




ఎస్యూరెన్స్ ఇవ్వలేమని వైద్యులు స్పష్టం చేశారు. బ్రెయిన్ డామేజ్ ఎక్కువగా ఉందని, ఇంకా బ్రెయిన్ డెడ్ అవ్వలేదని తెలిపారు. మరోవైపు, ఆత్మహత్యాయత్నంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా భావిస్తున్న దువ్వాడ మాధవరావు దీపక్ ను ప్రకాష్ నగర్ పోలీసులు అరెస్టు చేశారు. రాజమండ్రి నగరంలోని కిమ్స్ బొల్లినేని ఆసుపత్రిలో ఏజీఎం దీపక్.. ఇదే ఆస్పత్రిలో ఫార్మాలజిస్ట్ గా పని చేస్తున్న అంజలిపై లైంగిక వేధింపులకు పాల్పడ్డట్లు– ఆరోపణలున్నాయి.. ఈ క్రమంలో అంజలి ఆత్మహత్యాయత్నం చేసుకున్నట్లు–.. ఆమె ముందుగా రాసిన సూసైడ్ నోట్ ఆధారంగా పోలీసులు భావిస్తున్నారు. మరోపక్క బాధిత విద్యార్థిని తండ్రి, బంధువులు.. అంజలికి ఈ స్థితి రావడానికి దీపకే కారణమని బలంగా చెబుతున్నారు. ఈ క్రమంలో అంజలి తండ్రి ఫిర్యాదుతో పాటు–, బయటపడ్డ.. సూసైడ్ నోట్ ఆధారంగా పోలీసులు దర్యాప్తు చేపట్టారు. 2 రోజులుగా పరారీలో ఉన్న దీపక్ ని పోలీసులకు చిక్కడంతో.. మీడియా ముందు ప్రవేశపెట్టారు. దీపక్ పై ఫిర్యాదుల ఆధారంగా పలు సెక్షన్లలో కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. దీపక్ ను రిమాండ్ నిమిత్తం జైలుకు తరలించి, మరలా అవసరమైన మేరకు కస్టడీకి కోరి.. మరలా తదుపరి విచారణ సాగిస్తామన్నారు. ఈ కేసులో నిందితుడు అరెస్ట్ తో ముగిసిపోయిందని భావించవద్దని డీఎస్పీ భవ్య కిషోర్ స్పష్టం చేశారు. కాగా, 9 నెలలుగా కిమ్స్ బొల్లినేని హాస్పిటల్ లో ఫార్మలాజిస్ట్ గా నల్లపునాగ అంజలి పనిచేస్తున్నారన్నారు. అయితే.. అప్పటినుండి దీపక్ ఆమెకు దగ్గరగా ఉంటు–న్నట్లు– తెలియ వచ్చింది.. ఏజీఎంగా పనిచేస్తున్న దీపక్ ప్రేమ పేరుతో ఆమె వెనకే తిరుగుతూ.. లైంగికంగా వేధించేవాడని.. ప్రేమించానని నమ్మించి, శారీరకంగా ఇబ్బందులు పెట్టడం కూడా జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే.. అంజలిని బ్లాక్ మెయిల్ చేస్తున్నాడన్న బాధతో.. ఈనెల 23న అంజలి సూసైడ్ నోట్ రాసి ఇంజక్షన్ తీసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. ఆమె కళ్లు తిరిగి పడిపోయిందని సమాచారం ఇవ్వడంతో.. వారి కుటుంబ సభ్యులు అక్కడికి వెళ్లినట్లు డీఎస్పీ పేర్కొన్నారు. ఈ క్రమంలోనే అంజలి రూమ్ వద్ద డైరీలో సూసైడ్ నోట్ దొరకడం వల్ల.. దీపక్ వేధింపులు బయట పడ్డాయన్నారు. ఆ సూసైడ్ నోట్ తో పాటు, ఆమె తండ్రి ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా చేసుకుని దువ్వాడ మాధవరావు దీపక్ పై వివిధ కఠిన సెక్షన్లతో కేసు నమోదు చేశామన్నారు. జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్ ఆదేశాలతో.. రెండు రోజులుగా పరారీలో ఉన్న అతని కోసం గాలించి ఈరోజు పట్టుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా అతనిని రిమాండ్ కు తరలించనున్నట్లు– డీఎస్పీ భవ్య కిషోర్ వెల్లడించారు. అయితే. ప్రస్తుతం ఇప్పటికీ అంజలికి కిమ్స్ ఆస్పత్రిలోనే వైద్య చికిత్సలు అందిస్తున్నారన్నారు. ఆమె ఇప్పటికీ అపస్మారక స్థితిలోనే ఉన్నట్లు తెలిపారు. ఆమె కుటుంబ సభ్యులు అక్కడే ఉన్నట్లు తెలిపారు. వారి సొంత వైద్యుడు కూడా ఉన్నారన్నారు. అయితే.. ఇప్పటికీ ఆమె మాట్లాడే స్థితిలో లేదని డీఎస్పీ వెల్లడించారు. ఆమె ఆరోగ్య పరిస్థితిపై ఎప్పటికప్పుడు సమాచారం తెలియజేయాలని, సంబంధిత ఆసుపత్రి వర్గాలకు తెలియజేస్తామని డీఎస్పీ వెల్లడించారు.

# వేసవిలో నీటి ఎద్దడి సమస్య రావద్దు

- మిషన్ భగీరథ అధికారులతో మంత్రి సీతక్క సమీక్ష సమావేశం



(రాపర్తి భాస్కర్ గౌడ్)
వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 28:
హైదరాబాద్ ఎర్ర మంజిల్‌లోని మిషన్ భగీరథ కార్యాలయంలో సిఇ, ఎస్ఈ, ఈ ఈ ,డీఈ లతో సమీక్ష సమావేశం ను మంత్రి సీతక్క నిర్వహించారు, ఈ సమావేశంలో రాష్ట్రంలోని వివిధ జిల్లాల వారీగా తాగునీటి సరఫరా పరిస్థితిని పర్యవేక్షిస్తున్నామనీ ఆమె తెలిపారు, ఈ వేసవి కాలం దృష్ట్యా నీటి సరఫరాకు అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు, ఈ సమావేశంలో జిల్లాలాల వారీగా ఇంజినీర్లు వారంలో 4 రోజులు క్షేత్రస్థాయిలో ఉండాలనీ ,మండల స్థాయిలో ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేయాలని మంత్రి సీతక్క సూచించారు, అలాగే పండుగల సమయంలో తాగునీటి సమస్యలు రాకుండా ప్రత్యేక చర్యలను తీసుకోవాలని ఆదేశించారు, అభివృద్ధి పనుల వల్ల పైపుల డ్యామేజ్ కాకుండా జిల్లా కలెక్టర్లతో సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్లాలని మంత్రి సీతక్క స్పష్టం చేశారు,కొత్త బోర్ల వైపు కాకుండా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు ,ప్రతి ఇంటికీ నిరంతర తాగునీటి సరఫరా మా కర్తవ్యం అని మంత్రి సీతక్క పేర్కొన్నారు,

# బల్మూరి వెంకట్ నోరు జాగ్రత్త బిడ్డా...

- తొనుపునూరి శ్రీకాంత్ గౌడ్ బిఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి



హైదరాబాద్ వెలుతురు మార్చి 28:
గౌరవ ఎమ్మెల్సీ ,భారత జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అక్క గారి పై ఎమ్మెల్సీ బల్మూరి.వెంకట్ చేసిన వ్యాఖ్యలను భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం తరుపున తీవ్రంగా ఖండిస్తున్నాం. ప్రెస్మీట్లో మహిళ అని చూడకుండా బాధ్యతాయుతమైన పదవిలో ఉన్నానని మరిచి అడ్డగోలిగా కవిత అక్క గారిపై మాట్లాడుతున్నావ్ బిడ్డా ..నోరు జాగ్రత్త. మీరు ఎన్నికల హామీల్లో భాగంగా బి.సి లకి 42% రిజర్వేషన్లు కల్పిస్తామని కామారెడ్డి డిక్లరేషన్ చేసి, ప్రభుత్వం ఏర్పాటు అయిన కూడా హామీలను తుంగలో తొక్కేస్తే, మీ ప్రభుత్వం పై బి.సి పక్షాన నిలబడి నిర్విరామ పోరాటం చేసి ఈ అసెంబ్లీ సమావేశాలలో బిల్లును పెట్టించారు కవితక్క. వారు పోరాటం చేసి బిల్లు ఆమోదింపచేసి ,బి.సి లకు అండగా నిలిచారు. అది చూసి ఓర్వలేక పోతున్నారు. ఆనాడు జాగృతిని స్థాపించి,తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయలను ప్రపంచ వ్యాప్తం చేసి,తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో తనవంతు పాత్ర పోషించారు.తప్పుడు ఆరోపణలు చేసి, నెలల తరబడి జైల్లో ఉంచి వేదించారు. బైల్ రాకుండా చేసిన, తన పై నిందలు రుజువు చెయ్యలేక పోయారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్దిలేక ,ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా, అసెంబ్లీ లో కవిత అక్క అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పలేక, మొద్దునిద్ర పోయారు.అంకెల గారడిగా బడ్జెట్ ని కేటాయించి ప్రజలను మరోసారి మోసం చేశారు.పాలన చెయ్యలేక ,ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తూ ,మా నాయకుల పట్ల అడ్డగోలుగా మాట్లాడితే సహించేది లేదని హెచ్చరిస్తున్నాం.

# మాదిగ ఎమ్మెల్యే లకు మంత్రివర్గంలో చోటు కల్పించాలి

- సీఎం రేవంత్ రెడ్డి కి వినతి పత్రాన్ని అందజేసిన ఎమ్మెల్యేలు



,(రాపర్తి భాస్కర్ గౌడ్)
వెలుతురు ,హైదరాబాద్ బ్యూరో, మార్చి 28:
రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మాదిగ ఎమ్మెల్యేలు కలిసి త్వరలో జరుగబోయే మంత్రివర్గంలో చోటు కల్పించాలని కోరుతూ వినతి పత్రాన్ని సమర్పించారు,అలాగే ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ,కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీలకు లేఖ రాసిన కాంగ్రెస్ మాదిగ సామాజికవర్గంఎమ్మెల్యేలు. రాష్ట్రంలో 33 లక్షల జనాభా కల్గి కాంగ్రెస్ పార్టీ తో అత్యంత బలమైన రాజకీయ బంధం గా ఉన్న మాదిగలకు రాష్ట్ర మంత్రివర్గంలో స్థానం కల్పించాలంటూ లేఖను అందించారు,ఎన్నికల్లో మాదిగ సామాజిక వర్గం పూర్తిగా కాంగ్రెస్ కు అండగా నిలిచిందని ఆ లేఖల్లో ప్రస్తావించిన ఎమ్మెల్యేలు.మంత్రివర్గ విస్తరణలో మాదిగలకు స్థానం కల్పించాలని కోరిన కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యుల్లో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు తో పాటుగా శాసనసభ్యులు విప్ అడ్లూరు లక్ష్మణ్ ,వేముల వీరేశం , లక్ష్మీకాంతరావు ,కవ్వంపల్లి సత్యనారాయణ కాలే యాదయ్య తదితరులు పాల్గొన్నారు,

# కేటీఆర్‌కు బ్రిడ్జ్ ఇండియా ఆహ్వానం

(రాపర్తి భాస్కర్ గౌడ్)
వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 28:



లండన్ వ్యాపార వర్గాలతో పాటు ఇండో-యూకే కారిడార్లోని ప్రముఖ వ్యక్తులు, తెలుగు ప్రవాసులు కేటీఆర్‌ను కలవాలని ఆసక్తి చూపుతున్నారని లేఖలో ప్రత్యేక ప్రస్తావన,లండన్‌లో జరిగే 'ఇండియా వీక్ 2025' కి హాజరుకావాల్సిన కేటీఆర్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు మరో ప్రతిష్ఠాత్మక సదస్సుకు ఆహ్వానం అందింది బ్రిటన్‌లో జరిగే 'ఐడియాస్ ఫర్ ఇండియా' సదస్సుకి రావాలంటూ బ్రిడ్జ్ ఇండియా సంస్థ ప్రత్యేకంగా కేటీఆర్‌ను ఆహ్వానించింది మే 30, 2025న లండన్‌లోని రాయల్ లాంకాస్టర్ హోటల్లో జరిగే సదస్సుకు కేటీఆర్‌ను ముఖ్య వక్తగా పిలుస్తూ, బ్రిడ్జ్ ఇండియా వ్యవస్థాపకుడు ప్రతీక్ దత్తాని ఆహ్వాన లేఖ పంపారు. 2023లో ఇదే కార్యక్రమంలో ముఖ్య వక్తగా పాల్గొన్న కేటీఆర్ ప్రసంగం, ఆలోచనలు అందరినీ ఆకట్టుకున్నాయని ప్రతీక్ తెలిపారు. ఈసారి కూడా లండన్ వ్యాపార వర్గాలు, ఇండో-యూకే కారిడార్లోని ముఖ్య వ్యక్తులు, తెలుగు ప్రవాసులు కేటీఆర్‌ను కలవడానికి, ఆయన ప్రసంగాన్ని వినడానికి అమితంగా ఆసక్తి చూపిస్తున్నారన్నారు. దీంతో తెలంగాణలో ప్రభుత్వం మారినప్పటికీ కేటీఆర్ ను ప్రత్యేకంగా ఆహ్వానిస్తున్నామనీ బ్రిడ్జ్ ఇండియా సంస్థ తెలిపింది,

# శాప్ ఆధ్వర్యంలో నేషనల్ కరాటే పోటీలు

## ముఖ్య అతిథులుగా హాజరైన మంత్రి పొన్నం,స్పీకర్ గడ్డం ప్రసాద్ లు



(రాపర్తి భాస్కర్ గౌడ్)
వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 28:
గచ్చిబౌలి స్టేడియంలో శాప్ ఛైర్మన్ శివసేనా రెడ్డి ఆధ్వర్యంలో 4వ కియో నేషనల్ కరాటే ఛాంపియన్షిప్ 2025 పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్,స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ లు పాల్గొన్నారు, ఈకార్యక్రమంలో పాల్గొన్న పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్,ప్రపంచ బాక్సర్ నిక్హత్ జరిన్ ,స్థానిక కార్పొరేటర్ రాగం నాగేంద్ర యాదవ్ ఇతర



అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ జాతీయ స్థాయి కరాటే చాంపియన్ షిప్ 2025 కార్యక్రమం మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో జరుగుతుంది తెలంగాణ ప్రభుత్వం క్రీడలకు ప్రాధాన్యత ఇస్తుందన్నారు, తెలంగాణ ప్రభుత్వం యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ తీసుకొచ్చింది,క్రీడా మైదానాలు ప్రభుత్వం అమలు చేస్తుంది,ఈ ఈవెంట్ లకు తెలంగాణ పెద్ద పీట వేస్తుందని మంత్రి ప్రభాకర్ తెలిపారు ఆప్రభుత్వం బాధ్యతలు స్వీకరించిన తర్వాత క్రీడల అభివృద్ధిపై అధిక నిబద్ధత కలిగి ఉంది,తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ప్రారంభమైనప్పటి ముఖ్యమంత్రి ,ఉప ముఖ్యమంత్రి 2024-25 బడ్జెట్‌ను దాదాపు 4 రెట్లు పెంచిందన్నారు, సాట్జ్ చరిత్రలో అత్యధికంగా 2025-26 సంవత్సరానికి ప్రభుత్వం రూ.465.00 కోట్లను కేటాయించిందని మంత్రి పేర్కొన్నారు ప్రభుత్వం ఇప్పటికే ఉన్న మౌలిక సదుపాయాలను వరల్డ్ క్లాస్ వన్‌గా అప్‌గ్రేడ్ చేసే ప్రక్రియలో ఉందని చెప్పారు,అనేక జాతీయ, అంతర్జాతీయ క్రీడలను నిర్వహించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు,గత సంవత్సరంలో, ప్రభుత్వం ప్రధాన జాతీయ మరియు అంతర్జాతీయ టోర్నమెంట్‌లను విజయవంతంగా నిర్వహించింది 57 ఏళ్ల తర్వాత సంతోష్ ట్రోఫీ కోసం 78వ జాతీయ ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్,24 సంవత్సరాల తర్వాత ఇంటర్ కాంటినెంటల్ ఫుట్‌బాల్ కప్16 సంవత్సరాల తర్వాత FIFA అంతర్జాతీయ స్నేహపూర్వక మ్యాచ్ (భారతదేశం & మలేషియా) 12 సంవత్సరాల తర్వాత 14వ హాకీ ఇండియా సబ్-జూనియర్ మహిళల జాతీయ ఛాంపియన్‌షిప్ అండర్ 11 చెస్ నేషనల్ ఛాంపియన్‌షిప్ మొదటిసారి జరిగిందని తెలిపారు 7 సంవత్సరాల తర్వాత 49వ సబ్ జూనియర్ నేషనల్ బాస్కెట్‌బాల్ ఛాంపియన్‌షిప్. 2.96 లక్షల ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్‌తో పారా స్పోర్ట్స్‌తో సహా 36 క్రీడా విభాగాలతో ముఖ్యమంత్రి కప్ గ్రామపంచాయతీ స్థాయి నుంచి తొలిసారిగా ఆటలు నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన తెలంగాణ కరాటే అసోసియేషన్‌తో కలిసి తెలంగాణలో మొదటిసారిగా 4వ జాతీయ కరాటే ఛాంపియన్‌షిప్ 2025ని నిర్వహిస్తోంది.రాష్ట్రాలు



కేంద్రపాలిత ప్రాంతాలు, పారా మిలటరీ దళాలు మరియు సేవా బృందాలు జాతీయ టైటిల్ కోసం 49 విభాగాల్లో పోటీ పడుతున్నాయి. వరల్డ్ కరాటే అసోసియేషన్ మరియు ఆసియా కరాటే అసోసియేషన్ నుండి 70 మంది రిఫరీలతో పాటు 1500 మంది ఆటగాళ్లు మరియు అధికారులు ఈ ప్రతిష్టాత్మక ఈవెంట్‌లో పాల్గొంటున్నారు. ఈ ఈవెంట్ కరాటేను మంచి క్రీడగా ప్రచారం చేస్తుంది మరియు ఈ ఛాంపియన్‌షిప్ విజేతలు దక్షిణాసియా, ఆసియా మరియు ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లకు ఎంపిక చేయబడతారు.

# రంజాన్ ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతీక

- మంత్రి దామోదర్ రాజానర్సింహా



సంగారెడ్డి వెలుతురు మార్చి 28:
పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు లో రాష్ట్ర వైద్య, ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ, సైన్స్ & టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజానర్సింహా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రంజాన్ ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతీక అని అన్నారు. జోగిపేట స్థానిక శ్రీరామ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో మంత్రి పాల్గొన్నారు. సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లింలకు ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్ష విడిపించారు. ఇఫ్తార్ విందులో



పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. రంజాన్ మాస విశిష్టతను కొనియాడారు. అన్ని మతాలు చెప్పేది ఒక్కటేనని, మనుషులంతా సోదర భావంతో ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ జగన్మోహన్ రెడ్డి, ఆర్ డి ఓ పాండు, తహసీల్దార్ విష్ణు సాగర్,, ముస్లిం మైనారిటీ ప్రతినిధులు మీర్ గోరె అలీ, ముస్లిం మైనారిటీ సోదరులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సెంట్రల్ వర్సిటీ భూముల అమ్మకం అవివేకం

- ఇది ప్రకృతి విధ్వంసకర చర్య మాత్రమే
- ట్విట్టర్ వేదికగా కెటిఆర్ విమర్శలు



హైదరాబాద్,మార్చి28( వెలుతురు):
తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వ అవివేకపూరిత నిర్ణయం వల్ల హైదరాబాద్ నగరం ఒక పెద్ద హరిత ప్రాంతాన్ని కోల్పోనుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ రాష్ట్ర ప్రభుత్వ తీరును తీవ్రంగా విమర్శిస్తూ ట్విట్టర్ వేదికగా కీలక వ్యాఖ్య చేశారు. కంచె-గచ్చిబౌలిలో 400 ఎకరాల భూమిని అమ్మాలని ప్రభుత్వం నిర్ణయించడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నానని కేటీఆర్ పేర్కొన్నారు. అంతేకాదు, అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి చేసిన ఒక ప్రకటనపై కూడా ఆయన స్పందించారు. నిన్న అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి, ఆ భూమిలో ఎటువంటి జంతువులు లేవని తప్పుగా పేర్కొన్నారు. అయితే, విద్యార్థులు, అధ్యాపకుల సమాచారాన్ని ప్రకారం, హైదరాబాద్ విశ్వవిద్యాలయ ప్రాంగణంలో 700కు పైగా పుష్ప వృక్ష జాతులు, 10 రకాల సస్తన ప్రాణులు, 15 రకాల సరీసృపాలు , 200కి పైగా పక్షి జాతులు నివసిస్తున్నాయి. అంతేకాదు, అక్కడి శిలా నిర్మాణాలు ఏకంగా బిలియన్ సంవత్సరాల చరిత్ర కలిగి ఉన్నాయని వివరించారు. ఈ నిర్ణయాన్ని కెటిఆర్ తీవ్రంగా తప్పుబడుతూ, ఇది తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న ఓ విపరీతమైన నిర్ణయం. ఒక వైపు ప్రకృతి రక్షణ అంటూ మాట్లాడుతూ, మరోవైపు ప్రకృతి నాశనానికి పాల్పడటం ఆశ్చర్యకరం. ఈ భూమిని వాణిజ్య కేంద్రంగా మార్చేందుకు, భారీ భవనాలు, షాపింగ్ మాల్స్ నిర్మించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఇది నగర భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మార్చే చర్య అని మండిపడ్డారు. ఈ నేపథ్యంలోఈ అవివేకపు విధానాన్ని వెంటనే విరమించుకోవాలని తెలంగాణ ప్రభుత్వాన్ని నేను కోరుతున్నాను!అంటూ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# వారాసి గూడలో బైక్ పై సందడి చేసిన కేటీఆర్



వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 28:
సికింద్రాబాద్ నియోజకవర్గం, వారాసిగూడలో శుక్ర వారం నాడు ఇఫ్తార్ విందుకు స్థానిక ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ నివాసం నుంచి బైక్ పై వెళ్లిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ , కాగా కేటీఆర్ వెంట పార్టీ శ్రేణులు బైకులను నడిపి సందడి చేశారు, అనంతరం కేటీఆర్ తో కలిసి మాజీ మంత్రి, ఎమ్మెల్యే పద్మా రావు ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు,

# బ్యాంకాక్ పర్యటనలో ఎమ్మెల్యే మక్కన్ సింగ్

- భూకంపం నుంచి బయటపడ్డట్లు సమాచారం

హైదరాబాద్,మార్చి28( వెలుతురు):
మయన్మార్‌లో శుక్రవారం మధ్యాహ్నం భారీ భూకంపాలు పోటు- చేసుకున్న సంగతి తెలిసిందే. ఈ భూకంపాల ప్రభావం కారణంగా బ్యాంకాక్‌లో భారీ భూప్రకంపనలు సంభవించాయి. ఛాతుచక్ జిల్లాలోని ఓ ఎత్తైన భవనం కుప్పకూలిపోయింది. ఈ ఘటనలో ఇద్దరు బలయ్యారు. మరో 30 మంది శిథిలాల కింద చిక్కుకు పోయారు. ఈ నేపథ్యంలోనే బ్యాంకాక్ టూరులో ఉన్న రామగుండం ఎమ్మెల్యే కుటుంబం తృటిలో తప్పించుకుంది. రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ తన కుటుంబంతో కలిసి ప్రస్తుతం బ్యాంకాక్ టూరులో ఉన్నారు. మక్కన్ సింగ్ ఫ్యామిలీ తిరుగుతున్న ప్రదేశంలోనూ భూప్రకంపనలు సంభవించినట్లు తెలుస్తోంది. అదృష్టం కొద్దీ ప్రాణాలతో బయటపడ్డారు. అంతేకాదు.. భూప్రకంపలు వచ్చిన ప్రదేశాల్లో ఇండియాకు చెందిన వాళ్లు పెద్ద మొత్తంలో ఉన్నట్లు- సమాచారం. కాగా, శుక్రవారం మధ్యాహ్నం సమయంలో మయన్మార్లో వరుసగా రెండు భూకంపాలు వచ్చాయి. రెక్టార్ స్కేల్‌పై ఆ భూకంపాల తీవ్రత 7.7, 6.4గా నమోదైంది. మయన్మార్‌లో వచ్చిన భారీ భూకంపాల ప్రభావం బ్యాంకాక్‌తో పాటు భారత్, బంగ్లాదేశ్, చైనాలపై కూడా పడింది. మూడు దేశాల్లోనే పలు చోట్ల భూప్రకంపనలు సంభవించాయి. ప్రస్తుత భూకంపాలకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. జనం రోడ్ల మీద భయంతో అరుస్తూ పరుగులు పెడుతున్న దృశ్యాలు కలవరపెడుతున్నాయి.



# సిసిఐని ఆదానీకి కట్టబెట్టే కుట్ర: జాన్ వెస్లీ

ఆదిలాబాద్,మార్చి28( వెలుతురు):
జిల్లా కేంద్రంలోని సీసీఐ సిమెంట్ పరిశ్రమను అదానీకి అమ్మేందుకు కేంద్రం కుట్ర చేస్తుందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ ఆరోపించారు. పరిశ్రమను అమ్మితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. జిల్లా కేంద్రంలో మూతపడ్డ సీసీఐ సిమెంట్ పరిశ్రమను ఆయన ఇవాళ (మార్చి 28) సందర్శించారు. వెంటనే పరిశ్రమను పునఃప్రారంభించాలని డిమాండ్ చేశారు. పరిశ్రమ కోసం మాటిచ్చి తప్పిన బీజేపీ ఎంపీ, ఎమ్మెల్యే ఇద్దరూ రాజీనామా చేయాలన్నారు. సిమెంట్ పరిశ్రమ పునరుద్ధరణ కోసం పార్లమెంట్ వేదికగా ఉద్యమిస్తున్న జాన్ వెస్లీ... అన్ని పార్టీలతో కలిసి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు.

# సంపాదకీయం..

## నీతిమాలిన రాజకీయాలు పనిచేయవు !

ఎన్నికలంటేనే తిమ్మిని బమ్మిని చేయడం..ఎత్తులు పైఎత్తులు వేయడం....ఎదుటి వారిని బురిడీ కొట్టించడం.. అబద్దాలు చెప్పడం..ఆచరణ సాధ్యం కాని హామీలు గుప్పించడం.. ఓటర్లను ప్రలోభ పెట్టడం...ఇవన్నీ సర్వసాధారణం. మనమెంత నిజాయితీగా ఉన్నా..ఎదుటివారు అనుసరించే ఎత్తులను గమనించి ముందుకు సాగాలి. మనం నిజాయితీగా ఉంటూనే చెడును దునుమాడే ధైర్యం కూడా సొంత చేసుకోవాలి. రాజకీయంగా మనమెంత బలంగా ఉన్నా.. ఎదుటి పక్షం మనపై నిరంతరం బురదజల్లే ప్రయత్నం చేస్తుంది. బట్టకాల్చి మీద వేస్తుంటారు... ఇలాంటి అనుభవాలు మనకు లేకున్నా భరించాల్సిందే. అయితే వీటిని దీటుగా ఎదుర్కోవాలి. గట్టిగా తిప్పికొట్టాలి. ముల్లును ముల్లుతోనే తీయాలన్న సామెతను ఆధారం చేసుకుని ముందుకు సాగాలి. ప్రజల కోసం రాజకీయంలోకి దిగిన పార్టీలు కావచ్చు..నేతలు కావచ్చు...అందుకు దీటుగా ప్రచారాస్త్రాలను సంధించా ల్సిందే.. అందుకు వారి వాదనల ను బలంగా ప్రజలకు చేరవేయాల్సిందే. కొత్తగా నినాదాలు సిద్ధం చేసుకోవాల్సిందే.. అయితే ఇదే క్రమంలో మనం చేసిన మంచిని ఒకటికి పదిసార్లు పదేపదే ప్రజల చెంతకు చేర్చాలి. అభివృద్ధి పనులను ప్రజల్లో చర్చ జరిగేలా చేయాలి. గత ఐదేళ్లలో ఏ పనికి ఎంత మొత్తం కేటాయించామో చర్చ జరిగేలా చేయాలి. ఎన్ని మంచిపనులు చేశామో లెక్కలతో సహా చెప్పగల గాలి. అలాగే అవినీతికి ఎంతగా దూరం ఉన్నామో కూడా ముఖ్యం. అలాగే అభివృద్ధి కళ్లకు కనపడుతుందా అన్నది కూడా ముఖ్యమే. అందుకే రాజకీయాల్లో విలువలకు తావులేకుండా పోతోంది. రాజకీయాల్లో విలువలు పతనం అయ్యాయి. అధికారమే పరమావధిగా అన్ని పార్టీలు భ్రమిస్తున్నాయి. తామే మంచి చేశామని, చేస్తామని చెప్పకుంటూ పబ్బం గడుపుతున్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో అధికార పార్టీలోకి పలుఉవరు చేరికలు ఇప్పటికే మొదలయ్యాయి. ఇంకా కొనసాగుతాయి. బిఆర్ఎస్ నుంచి అధికార కాంగ్రెస్‌లో చేరిన పదిమంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు కోసం బిఆర్ఎస్ అలుపెరుగని పోరాటం చేస్తోంది. ఉప ఎన్నికలు వస్తాయని కూడా హెచ్చరికలు చేస్తోంది. ఈ విషయంలో గతంలో ఉన్న చట్టాలే ఇప్పుడూ ఉన్నాయని, ఆనాడు లేని ఎన్నికలు ఇప్పుడెలా వస్తాయని సిఎం రేంవత్ రెడ్డి పలు సందర్భాల్లో వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీ వేదికగా కూడా ఇవే వ్యాఖ్యలు చేశారు. అయితే కోర్టు తీర్పులకు, లేదా హెచ్చరికలకు స్పీకర్ లోబడి ఉండాలా అన్న చర్చ సాగుతోంది. స్పీకర్ కూడా చట్టపరమైన అధికారంలో ఉన్నవారే. అసెంబ్లీకి సంబంధించి ఆయన నిర్ణయాలకే ప్రాధాన్యం ఉన్నాయి. మని సుప్రీం తీర్పు ఎలా ఉన్నా, అధికారపక్షం మాత్రం ధీమాగా ఉంది. ఇకపోతే ఎపిలో వైకాపా నుంచి అనేకమంది జారుకున్నారు. అధికార టిడిపిలో చేరారు. అక్కడో వెసలుబాటు ఉంది. టిడిపి, జనసేన, బిజెపి పార్టీలు మూడూ కూటమిగా అధికారంలో ఉండదంతో మూడు పార్టీల్లోనూ చేరుతున్నారు. తమకు అనుకూలంగా ఉన్న పార్టీలో చేరిపోతున్నారు. దీంతో ఏ పార్టీకి వచ్చిన నష్టం లేదు. ఎందుకంటే రాజకీయాలు ఎప్పుడూ అధికారం చుట్టే తిరుగుతాయి. అధికారం ఉన్న పార్టీకే ఆకర్శణ ఎక్కువ. సిద్దాంత నిబద్దతలకు ఇక్కడ తావు లేదు. అందుకే ఏ పార్టీలో గెలిచామన్న దానికి నేతలు ప్రాధాన్యం ఇవ్వడం లేదు. అధికారంలో ఉన్న పార్టీలో ఉన్నామా లేమా అని లెక్కలు వేసుకుంటున్నారు. రాజకీయాల్లో నేర్చుకున్న సిద్ధాంతం ఇది. ఈ సిద్ధాంతాన్నే ఇప్పుడు కాంగ్రెస్ అనుసరిస్తోంది. ఎపిలో కూటమి నేతలు అనుసరిస్తున్నా గతంలో కాంగ్రెస్, సిపిఐ, టిడిపి ఎమ్మెల్యేలను నిస్సిగ్గుగా టిఆర్ఎస్‌లో చేర్చుకుని తెలంగాణ పునరేకీకరణ అంటూ ప్రచారం చేశారు. ఈ సూత్రాలే ఇప్పుడు పునరావృతం అవుతుంటే బిఆర్ఎస్ భుజాలు తుడుముకుంటోంది. సిగ్గు సిగ్గు అంటూ శివాలు వేస్తోంది. కెటిఆర్ లాంటి వారు రాజకీయ బేహారులు అంటూ విమర్శలు చేస్తున్నారు.కానీ ప్రచారంలోనే అభివృద్దిని చూపి అవినీతికి,అక్రమాలకు, అధికార దుర్విని యోగానికి పాల్పడ్డ విషయాలను బిఆర్ఎస్ నేతలు కనపడకుండా చేశామని అనుకున్నారు. అయితే ప్రజలకు ఇదంతా తెలిసిపోయింది. అందుకే బిఆర్ఎస్, వైకాపా నేతల అవినీతిని, అహంకారాన్ని భరించలేక పోయారు. అధికార మార్పుతో రెండు రాష్ట్రాల్లో కొత్త ప్రభుత్వాలు ఏర్పడ్డాయి. దీనిని జీరి÷–ంచుకుని మంచి సంప్రదాయం పాటించి మళ్లీ ప్రజల్లో పేరు తెచ్చుకుని సాగాల్సి ఉంటుంది. సామాజిక మాధ్యమాలు బలంగా ఉన్న ఈకాలంలో ప్రతి చిన్న అవినీతి, అక్రమం క్షణాల్లో ప్రజలకు చేరిపోతోంది. ప్రజల అభిప్రాయాలను తీసుకుని చేసిన మంచిని ప్రజల ముందుంచడంతో పాటు అవినీతి మట్టి అంటుకోకుండా పాలన చేయాల్సి నేతలు , అధికారం దక్కగానే అవినీతి బురదలో కూరుకుపోతున్నారు. అక్రమాలకు పాల్పడ్డారు. అవినీతిని సొంతం చేసుకున్నారు. అంతకు మించి ప్రజలతో మనకేమి సంబంధం అన్న రీతిలో వారిని దూరం పెట్టారు. ఒక సిఎం ప్రజలను కలవాల్సిన పనిలేదని అహంకారం ప్రద్శించారు. అందుకే ప్రజలు తీర్పునిచ్చారు. వారివెంట ఉన్న బలగం అంతా మెల్లగా జారుకోవడం అన్నది కూడా సహజ పరిణామం. ఇది ఏ రాజకీయ పార్టీకైనా వర్తిస్తుంది. సచ్ఛీలతతో మళ్లీ ప్రజల ముందుకు వెళ్లాలి. తమ సిద్ధాంతాలను మార్చుకోవాలి. ప్రజల కోసం పోరాటాలు చేయాలి. కానీ జగన్ అదేపనిగా విమర్శలకే పరిమితం అయ్యారు. ఐదేళ్లలో పోలవరం ముందుకు కదదలేదు. అమరావతిని పక్కన పెట్టాడు. అనేకరకమైన లిక్కర్ బ్రాండ్లతో అవినీతికి తెరలేపారు. ఇవన్నీ ప్రజల ముందున్న సజీవ సాక్ష్యాలు. అందుకే అధికారం పోవడంతో రాజరికాన్ని భరించడం,తట్టుకోవడం సాధ్యం కాదు కనక ఒక్కొక్కరే జారుకుంటున్నారు. పోరాటాలతో మళ్లీ రాటుదేలితేనే ప్రజలు వెంటనడుస్తారు.

# సంగారెడ్డి జిల్లాలో విషాద ఘటనలు

- అనుమానాస్పద స్థితిలో ముగ్గురు చిన్నారుల మృతి
- మరో ఘటనలో బావిలో పడి ఇద్దరు కార్మికుల దుర్మరణం

**సంగారెడ్డి,మార్చి28( వెలుతురు):**



సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్‌లో విషాదం చోటుచేసుకుంది. ఒకే ఇంట్లో ముగ్గురు చిన్నారులు అనుమానాస్పద రీతిలో మృతిచెందారు. అలాగే ఇద్దరు వలసకార్మికులు అనుమానాస్పద స్థితిలో బావిలో పడి చనిపోయారు. ఈ సంఘటన కోహీర్ మండలం పైడిగుమ్మల్ లో విషాదం చోటు చేసుకుంది. ఇకపోతే పిల్లల మృతి ఘటనలో వారి తల్లి రజిత తీవ్రమైన కడుపునొప్పితో స్పత్రిలో చికిత్స పొందుతోంది. ప్రస్తుతం ఆమె పరిస్థితి నిలకడగా ఉంది. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. అనుమానాస్పదంగా ముగ్గురు చిన్నారులు మృతి చెందడంతో స్థానికులు కంటతడిపెట్టారు. స్థానిక పోలీసుల కథనం ప్రకారం.. అమీన్‌పూర్‌లోని రాఘవేంద్ర కాలనీలో చెన్నయ్య, ఆయన భార్య రజిత తమ ముగ్గురు పిల్లలు సాయికృష్ణ (12), మధుప్రియ (10), గౌతమ్ (8)తో కలిసి నివాసముంటున్నారు. చెన్నయ్య వాటర్ ట్యాంకర్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. గురువారం రాత్రి 9 గంటల సమయంలో భార్యాభర్తలతో పాటు ముగ్గురు పిల్లలు ఇంట్లోనే భోజనం చేశారు. చెన్నయ్య అన్నం, పప్పు తిన్నాడు. భార్య, ముగ్గురు పిల్లలు పెరుగన్నం తిన్నారు. భోజనం తర్వాత చెన్నయ్య ట్యాంకర్ నడిపేందుకు చందానగర్ వెళ్లాడు. రాత్రి 11 గంటల ప్రాంతంలో తిరిగి ఇంటికి వచ్చాడు. రజిత తలుపులు తెరవగా.. పిల్లలు నిద్రపోతున్నారు. శుక్రవారం తెల్లవారుజామున 3 గంటల సమయంలో రజితకు తీవ్రమైన కడుపునొప్పి రావడంతో స్థానికుల సహాయంతో చెన్నయ్య ఆమెను ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించాడు. ఆ తర్వాత పిల్లలను పరిశీలించగా.. అప్పటికే ముగ్గురూ మృతిచెందినట్లు గుర్తించారు. దీంతో ఈ ఘటనపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. చెన్నయ్యది రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం మెడకపల్లి. ఉపాధి కోసం గత కొంతకాలంగా ఆయన అమీన్‌పూర్‌లో ఉంటున్నాడు. చిన్నారుల మృతిపై పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. పొట్టకూటి కోసం వచ్చిన ఇద్దరు వలస కార్మికులు బావిలో పడిపోయి చనిపోయారు. స్థానికుల సమాచారంతో ఘటనా స్థలానికి వచ్చిన పోలీసులు మృతి చెందిన ఇద్దరు యూపీ, ఒడిశాకు చెందిన బైద్యనాథ్ భట్ (25), హరిసింగ్ మజ్ హీ(30)గా గుర్తించారు. పైడిగుమ్మల్ లో వెంచర్ పనులకు వచ్చి ఇద్దరు కార్మికులు మార్చి 10న అదృశ్యమైనట్లు చెప్పారు. మార్చి 13న కోహీర్ పోలీస్ స్టేషన్‌లో అదృశ్యంపై ఫిర్యాదు వచ్చినట్టు చెప్పారు. పైడిగుమ్మల్ గ్రామానికి వచ్చి తిరిగి పని ప్రదేశానికి వెళ్తూ దారితప్పి బావిలో పడిపోయినట్లు పోలీసుల అనుమానిస్తున్నారు. మార్చి 27న రాత్రి వ్యవసాయ బావిలో మృతదేహాలను గుర్తించారు పోలీసులు. మృతదేహాలను బావిలో నుంచి వెలికితీసి పోస్టుమార్టం కోసం స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు కోహీర్ పోలీసులు.

# భూకంపం తాకిడికి 167 మంది దుర్మరణం

- 300కు పైగా గాయపడ్డారని సమాచారం
- కొనసాగుతున్న సహాయక చర్యలు



**న్యూఢిల్లీమార్చి28( వెలుతురు):**

మయన్మార్, థాయిలాండ్ దేశాలు శుక్రవారం భారీ భూకంపం తాకిడికి విలవిలలాడాయి. రిక్టర్ స్కేల్‌పై భూకంపం తీవ్రత 7.7గా నమోదైంది. భూకంపం ధాటికి మయన్మార్‌లో 167 మంది మరణించారని, 300 మందికిపైగా గాయపడ్డారని తెలుస్తోంది. అయితే సహాయక చర్యల్లో భాగంగా శిథిలాలను తొలగిస్తున్నారు. దీంతో మరికొందరు వాటికింద ఉండే అనుమానం ఉందని భావిస్తున్నారు. భారీ భవనాలు నేలమట్టం కాగా, శిథిలాల కింద వందలాది మంది చిక్కుకున్నట్లు వార్తా కథనాలు వెలువడతున్నాయి. జనం వీధుల్లో, రోడ్లపైనే బిక్కుబిక్కుమంటూ గడుపున్నారు. థాయిలాండ్ రాజధాని బ్యాంకాక్‌లో నిర్మాణంలో ఉన్న ఒక ఎత్తైన భవనం కుప్పకూలినప్పుడు కనీసం ముగ్గురు వ్యక్తులు దుర్మరణం చెందగా, 90 మంది శిథిలాల కింద చిక్కుకున్నట్లు ఆ దేశ ప్రభుత్వం ప్రకటించింది. సహాయక సిబ్బంది ఇప్పటి వరకు ఏడుగురిని కాపాడారు. మయన్మార్‌లోనే నిమిషాల వ్యవధిలో ఆరు భూకంపాలు సంభవించాయి. ఈ భూకంపం ప్రభావంతో భారత్, చైనా, వియత్నాం, బంగ్లాదేశ్‌లలో కూడా భూప్రకంపనలు చోటు చేసుకున్నాయి. అయితే ఆయా దేశాల్లో భూకంప తీవ్రత రిక్టర్ స్కేల్‌పై 4వరకు పరిమితం కావడంతో ప్రాణ, ఆస్తి నష్టం సంభవించలేదు. మయన్మార్ రాజధాని నేపిడా, మాండలే సహా ఆరు ప్రాంతాలు, రాష్ట్రాల్లో ఎమర్జన్సీ ప్రకటించారు. భూప్రకంపల ప్రభావంతో రెండవ పెద్ద నగరం మాండలేలో ఐకానిక్ వంతెన కుప్ప కూలిపోయింది. నగరంలో భూప్రకంపన తీవ్రత 6.4గా నమోదైంది. దేశంలో పలు చోట్ల ఎత్తైన ప్రార్థనా మందిరాలు, గోపురాలు కూలిపోయాయి. భూకంపం నేపథ్యంలో మయన్మార్ సైనిక ప్రభుత్వం అంతర్జాతీయ సాయం కోరింది. మానవతా దృక్పథంతో సాయం అందజేయాలని ప్రపంచ దేశాలకు ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది. భూకంపం ప్రధాన కేంద్రం వాయవ్య నగరం సగాయింగ్‌లో 10 నుంచి 30 కిమీ లోతులో ఉన్నట్లు– యుఎస్‌జిఎస్ తెలియజేసింది. ప్రాథమిక సమాచారం ప్రకారం భూకంపం వల్ల గణనీయ స్థాయిలో నష్టం సంభవించిందని రెడ్ క్రాస్ తెలియజేసింది. 'మానవతావాద సాయం అవసరాలపై సమాచారం ఇంకా సమీకరిస్తున్నాం' అని సంస్థ తెలిపింది. బ్యాంకాక్‌లో కుప్పకూలిన భవనం ప్రదేశం నుంచి శిథిలాలు తన ట్రక్కును బలంగా తాకినప్పుడు ఒక నిర్మాణ కార్మికుడు దుర్మరణం చెందగా, శిథిలాల కింద మరొకరు నలిగిపోయినట్లు చెప్పాడు. మొత్తం ముగ్గురు వ్యక్తులు మరణించినట్లు–, 90 మంది గల్లంతైనట్లు థాయిలాండ్ రక్షణ శాఖ మంత్రితెలిపారు. ప్రస్తుతం సాగుతున్న రక్షణ, సహాయ కార్యక్రమాల గురించి ఆయన ఇతర వివరాలు తెలియజేయలేదు. కానీ, కూలిపోయిన భవనం వెలుపల నుంచి ఇప్పటి వరకు ఏడుగురిని రక్షించినట్లు– సహాయక సిబ్బంది తెలిపారు. బ్యాంకాక్‌కు ప్రముఖ చతుచాక్ మార్కెట్ సమీపంలో భవనం కూలిపోయినప్పటి వీడియో సోషల్ మీడియాలో వైరల్ కాగా, టాప్‌లో ఒక క్రేన్ ఉన్న బహుళ అంతస్తుల భవనం కుప్పకూలినప్పుడు దుమ్ము ధూళి వ్యాపించగా, జనం భయంతో కేకలు వేస్తూ పరుగులు తీయడం కనిపించింది. భూకంపం ధాటికి భవనాలు అటూ ఇటూ ఊగిపోవడంతో జనం రోడ్లపైకి పరుగులు పెట్టారు. భారీ భవంతులపైన ఉన్న స్విమ్మింగ్ పూల్స్ నుంచి జలధారలు కిందికి రావడం కనిపించింది. పలు చోట్ల శిథిలాల నుంచి రక్షించమని ఆర్తనాదాలు వినిపించాయి. బ్యాంకాక్‌లో ఇతర ప్రదేశాల్లో తమ భవనాల్లో నుంచి ఖాళీ చేయించిన ప్రజలను దూరంగా ఉండవలసిందని హెచ్చరించారు

# కాలం చెల్లిన స్వీట్స్ రీ సైక్లింగ్

- మళ్లీ కొత్తగా స్వీట్స్ తయారీ
- మల్లాపూర్ అమన్ స్వీట్స్ షాప్‌పై దాడి
- లైసెన్స్ రద్దు చసి, షాపు సీజ్ చేసిన అధికారులు

**హైదరాబాద్,మార్చి28( వెలుతురు):**

ప్రముఖ స్వీట్ షాపులో కూడా కల్తీ జరుగుతుందని విషయం ఇప్పుడు బయటపడింది.. ప్రముఖ స్వీట్ షాపులకు సరఫరా చేస్తున్నా తయారీ కేంద్రం పైన ఫుడ్ అండ్ సేఫ్టీ అధికారులు సోదాలు నిర్వహించారు.. ఈ సోదాల్లో భయంకరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి.. మల్లాపూర్ లోని అమన్ స్వీట్స్ తయారీ కేంద్రం పైన ఫుడ్ సేఫ్టీ అధికారులు సోదాలు నిర్వహించారు.. భయంకరమైన నిజాలతో వెంటనే దానిని సీజ్ చేయడం జరిగింది.. స్వీట్ షాపుల్లో మిగిలిపోయిన లేదా కాలం చెల్లిన స్వీట్స్ ని అన్నిటిని ఇక్కడికి చేర్చి వాటితో మళ్లీ కొత్త స్వీట్స్ తయారు చేసి అదే స్వీట్ షాప్ లోకి పంపిస్తున్నారు. కాలం చెల్లిన స్వీట్స్ ని రీసైకిల్ చేసి కొత్త స్వీట్స్ పై కొత్త లేబులింగ్ చేసి తిరిగి షాపుల్లోకి స్లపై చేస్తున్నారు.. దీంతో పాటు నాసిరకం వస్తువులను వాడుతున్నారు.. అపరిశుభ్రత మధ్యలో స్వీట్స్ ను తయారుచేసి స్లపై చేస్తున్నట్లు– ఫుడ్ సేఫ్టీ అధికారుల విచారణలో బయటపడింది ..దీంతో స్వీట్ షాపు స్వీట్ కర్మగారాన్ని వెంటనే అధికారులు సీజ్ చేశారు.. దాని లైసెన్సులు కూడా రద్దు చేస్తున్నట్లు– ప్రకటించారు. మల్లాపూర్ లో అమన్ స్వీట్స్ తయారీ కేంద్రం లో విజిలెన్స్, ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీ చేశారు. ఈ దాడిలో, సరైన పరిశుభ్రత మరియు పారిశుధ్య నిర్వహణ లోపం, ఆహార పదార్థాల లేబులింగ్, రికార్డుల గడువు ముగిసిన ఆహార పదార్థాలను చూసి అవాక్కు అయ్యారు. గడువు ముగిసిన స్వీట్లను మళ్లీ కొత్త స్వీట్లు– తయారీలో వాడటన్ని, పరిశుభ్రత లేని ప్రదేశంలో తయారు చేయడం అధికారులు గుర్తించారు. వేరే జిల్లా లో తీసుకున్న లైసెన్సుతో మల్లాపూర్ లో పరిశ్రమను ఏర్పాటు చేయడం పై అధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. లైసెన్సు క్యాన్సల్ చేస్తున్నామని తెలిపారు. శాంపిల్ ను సేకరించి ల్యాబ్ కు పంపిస్తున్నమని తెలిపారు.



# శనగరైతులకు కేంద్రం ఊరట

- దిగుమతులపై 10శాతం సుంకం విధింపు

**న్యూఢిల్లీ,మార్చి28( వెలుతురు):**

దేశంలో ఈ ఏడాది దేశీ శనగ ఉత్పత్తి 11.5 మిలియన్ టన్నులకు చేరుకోవడంతో కేంద్ర ప్రభుత్వం అవసరమైన చర్యలు చేపడుతోంది. దేశంలోని రైతులకు మేలు జరిగేలా ఏప్రిల్ 1 నుంచి వచ్చే కొత్త ఆర్థిక సంవత్సరం నుంచి శనగ దిగుమతులపై 10శాతం దిగుమతి సుంకాన్ని విధిస్తూ నిర్ణయం తీసుకుంది. గత సంవత్సరం పాటించిన సుంకం లేని విధానాన్ని రద్దు చేస్తూ కేంద్రం చర్యలు చేపట్టింది. బదులుగా ఏప్రిల్ 1 నుండి దేశీ శనగపై 10దిగుమతి సుంకాన్ని తిరిగి ప్రవేశపెట్టింది. దేశంలో ఈ ఏడాది చనగ ఉత్పత్తి 11.5 మిలియన్ టన్నులకు పెరుగుతుందని అంచనా వేస్తున్నందున ఈ చర్యలకు ఉపక్రమించాల్సి వచ్చిందని కేంద్రం చెబుతోంది. ఏప్రిల్ 1 నుండి అమలులోకి వచ్చేలా దేశీ శనగ పై ప్రభుత్వం 10శాతం దిగుమతి సుంకాన్ని విధించింది. గత సంవత్సరం మే నెలలో, దేశీయ లభ్యతను పెంచడానికి, ధరలను నియంత్రించడానికి ప్రభుత్వం సుంకం లేని శనగ దిగుమతిని అనుమతించింది. దిగుమతి సుంకం మినహాయింపు మార్చి 31, 2025 వరకు వర్తిస్తుంది. ఈ మార్పుకు సంబంధించి ఈ నెల 27న ఆర్థిక మంత్రిత్వ శాఖ ఒక నోటిఫికేషన్ జారీ చేసింది. ప్రభుత్వ డేటా ప్రకారం, చనగ ఉత్పత్తి 2024–25లో 11.5 మిలియన్ టన్నులుగా అంచనా వేశారు. అయితే, ఇది గతేడాది ఇది 11 మిలియన్ టన్నులు.

# రైతులపై దమనకాండ దారుణం

- ఆందోళనలో నష్పోయిన రైతులను ఆదుకోవాలి
- కిసాన్ మజ్దూర్ సంఘర్ష్ కమిటీ నేత సర్వన్ సింగ్ పాంధర్



**పటియాలా,మార్చి28( వెలుతురు):**

రైతుల నిరసనల్లో జరిగిన నష్టానికి రైతులకు నష్టపరిహారాన్ని ఇవ్వాలని కిసాన్ మజ్దూర్ సంఘర్ష్ కమిటీకి చెందిన రైతు నేత సర్వన్ సింగ్ పాంధర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులపట్ల కర్కశంగా వ్యవహరిస్తున్నదని పంజాబ్‌లోని ఆప్ ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. రైతుల డిమాండ్లను పరిష్కరించకపోగా.. నిరసనలు చేస్తున్న రైతుల పట్ల కర్కశంగా వ్యవహరిస్తున్న సిఎం భగవంత్‌మాన్, ఆప్ ప్రభుత్వంపైనా ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. నేడు ఆయన ముక్త్‌సర్ సాహిబ్ జైలు నుండి విడుదలయ్యాడు. రైతుల ఉద్యమాన్ని అణిచివేస్తున్న ఆప్ ప్రభుత్వ చర్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. ఆయన జైలు నుంచి విడుదల అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. 'కేంద్ర ప్రభుత్వం రైతుల ఆందోళలను అణచివేస్తోంది. దీనికి వ్యతిరేకమని రైతుల నిరసనలకు మద్దతిస్తామని ఆప్, సిఎం భగవంత్ మాన్ చెబుతున్నారు. కానీ పంజాబ్‌లో వాస్తవానికి జరుగుతున్నదేంటి? ఆప్ ప్రభుత్వం కూడా రైతు ఉద్యమాన్ని అణచివేస్తోంది. వారి న్యాయమైన డిమాండ్ల కోసం నిరసనలు చేస్తున్న రైతులపై పంజాబ్ ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకుంటుంది ప్రభుత్వ చర్యల వల్ల మా –టె–ంట్లు–, ట్రాక్టర్లు మొదలైన వాటికి నష్టం వాటిల్లింది. వీటికి నష్టపరిహారాన్ని ప్రభుత్వం ఇవ్వాలి. మా డిమాండ్లు నెరవేరే వరకు మా ఉద్యమం కొనసాగుతుంది' అని ఆయన అన్నారు.

## అభాగ్యులకు ఉచితంగా అన్నదానం చేస్తున్న వైట్ హౌస్ మేనేజ్మెంటు



**వెలుతురు, బేగంపేట్, మార్చ్, 28,**
గత పది ఏళ్లుగా పేద అభాగ్యులకు అండగా ఉంటూ అన్నదానం చేస్తున్న వైట్ హౌస్ మేనేజ్మెంట్ రాజ్ కుమార్ అగర్వాల్ ,నర్సింగ్ దాస్ లు ప్రతి నిత్యం అన్న దాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. గతంలో కరోనా మహమ్మారి సోకి చాలా మంది అనేక కుటుంబాలు భాధ పడుతున్న సమయంలో, కేంద్ర ప్రభుత్వం లాక్ డౌన్ విధించిన విషయం విధితమే. అప్పటి నుంచి నేటి వరకు పేదల కు ఈ మేనేజ్మెంట్ అన్న దానం చేస్తూ అభాగ్యులకు అండగా నిలుస్తున్నారు దీంతో వారికి హర్షం వ్యక్తం చేస్తున్నారు ,ప్రతి నిత్యం సుమారుగా 2,3 వందల వరుకు అన్నదానం చేయడం ఈ ఇక్కడికి వివిధ గ్రామాల నుంచి వచ్చే వారికి కుడా అన్న దానం చేస్తారు. అయితే వైట్ హౌస్ సంస్థ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తూ అందరి మన్ననలను రాజ్ కుమార్ అగర్వాల్ ,నర్సింగ్ దాస్ లు అందుకుంటున్నారు.

## శ్రీశైలంలో ఏప్రిల్ 18 న జరిగే జాంబ వంతుని విగ్రహ భూమి పూజ కార్యక్రమానికి ఆహ్వానం పలికిన శ్రీ ఆది జాంబవ సేవాసమితి



**రంగారెడ్డి వెలుతురు మార్చి 28:**
శ్రీ ఆది జాంబావ సమాజ సేవ సమితి వ్యస్థాపక అధ్యక్షులు దారి వేముల శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి అముదాల పల్లి వెంకట నర్సింహా (శిల్పి నర్సింహా ) గారి అద్వర్యం లో వచ్చే నెల ఏప్రిల్ 18 వ తేదీ నాడు శ్రీశైలం సమీపంలోని దోర్నాల వద్ద తలపెట్టిన శ్రీ శ్రీ ఆది జాంబవంతుని విగ్రహ భూమి పూజకు రావాలని హైద్రాబాద్ లో బిజెపి రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు బోసుపల్లి ప్రతాప్ గారిని మరియు రాష్ట్ర ఎస్సిమోర్చా కార్యదర్శి కొండ్రు పురుషోత్తం గారిని బిజెపి ఎస్సి మోర్చా రాష్ట్ర కోశాధికారి బచ్చిగళ్ల రమేష్ గారిని ఇట్టి కార్యక్రమానికి రావాలని శ్రీశైలం మల్లన్న స్వామీ వారి తీర్ధ ప్రసాదాలు ఇచ్చి ఆహ్వానించడం జరిగింది.

## ఏప్రిల్ రెండవ తేదీన దద్దరిల్లనున్న దేశ రాజధాని



**న్యూఢిల్లీ వెలుతురు మార్చి 28:**
ఏప్రిల్ 2 వ తేదీన దేశ రాజధాని న్యూఢిల్లీ లోని జంతర్ మంతర్ లో జరగబోయే" బీసీ ల పోరు గర్జన " మహా ధర్నా కార్యక్రమానికి సంబంధించి ఏర్పాట్ల కోసం జాతీయ బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షులు కనకాల శ్యామ్ కురుమ మరియు జాతీయ బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు తాటికొండ విక్రమ్ గౌడ్ గత నాలుగు రోజులు గా ఢిల్లీ చేరుకొని ఏర్పాట్లపై పరిశీలిస్తూ ఈ బీసీ లకు 42% రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్ లో ఆమోదించే వరకు ఢిల్లీ వదిలిపెట్టి వచ్చేదే లేదని మరియు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి బీసీ బిడ్డలు కదలి రావాలని ఆయన కోరారు.

## నిబంధనలకు విరుద్ధంగా ఇంటర్మీడియట్ అడ్మిషన్లు

- చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న ఇంటర్మీడియట్ అధికారులు
- బీసీ నేత జాజుల లింగం గౌడ్ ఆగ్రహం



**హైదరాబాద్ వెలుతురు మార్చి 28:**
2025–2026 విద్యా సంవత్సరానికి సంబంధించిన ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం అడ్మిషన్లను కార్పొరేట్ కళాశాలలో యదేచ్చగా కొనసాగిస్తున్నారుని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10వ తరగతి పరీక్షలు పూర్తి గాక ముందే డబ్బులకు కక్కుర్తి బడి కొన్ని కార్పొరేట్ కళాశాలలో విద్యార్థులను మభ్యపెడుతూ అడ్మిషన్లు కొనసాగిస్తున్నారని వెంటనే వాటిపై చర్యలు తీసుకోవాలని అన్నారు. అంతేకాకుండా మొదటి సంవత్సరం అయిపోయిన ఇంటర్మీడియట్ విద్యార్థులకు కూడా ద్వితీయ సంవత్సరం తరగతులు నిర్వహిస్తున్నారు. కనీస ప్రమాణాలు ఫైర్ సేఫ్టీ తరగతి గదుల్లో వెంటిలేషన్ బాత్రూంలు కూడా సరిగా ఉండవని కమర్షియల్ భవనంలో ఒక్కో రూమ్ లో వంద మంది విద్యార్థులను ఉంచి విద్యను బోధిస్తున్నారని ఇంటర్మీడియట్ అధికారులు స్పందించి ఆయా కళాశాలపై చర్యలు తీసుకోవాలని లింగంగౌడ్ కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యార్థి యువజన పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు బూర శ్రీనివాస్ ఓయూ జేఏసీ నాయకులు బండి నరేష్ మాల మహానాడు నాయకులు చంద్రమోహన్ బీసీ విద్యార్థి సంఘం నాయకులు రవీందర్ పాల్గొన్నారు.

## హయత్ నగర్ లో ఇఫ్తార్ విందు

- పాల్గొన్న కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి - ముస్లీం సోదరులు



**వెలుతురు, హయత్ నగర్, మార్చి 28:**
హయత్ నగర్ పాత గ్రామం లో శుక్ర వారం నాడు రంజాన్ పవిత్ర మాసం సందర్భంగా చిన్న మసీదులో ఏర్పాటు చేసినా ఇఫ్తార్ విందు కార్యక్రమం లో ముఖ్య అతిధి గా స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేసి ఉపవాస దీక్షను వీరవంపచేసారు. ఈ కార్యక్రమం లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కళ్లెం రవీందర్ రెడ్డి ,హయత్ నగర్ గ్రామ ప్రముఖులు కళ్లెం శంకర్ రెడ్డి ,బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉగాది ఎల్లప్ప,డివిజన్ అధ్యక్షులు గంగాని శ్రీను , ప్రధాన కార్యదర్శి సంఘీ అశోక్ , నాయకులుజనార్ధన్ ,సురేష్ , ముస్లిం సోదరులు జఫర్ , హుస్సేన్ అలీ , రఫిక్ , అమీర్ , వజిత్ , ఆసిఫ్ , పాషా , సల్మాన్ , సాజిద్, రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ ఆరోగ్యశ్రీ ఎంప్యానెల్మెంట్పై ముందస్తు ఓరియంటేషన్ సమావేశం

**వెలుతురు హైదరాబాద్, 28 మార్చి 2025:**
జిల్లా వైద్య & ఆరోగ్య అధికారి, హైదరాబాద్, రాజీవ్ ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ సహకారంతో, రాజీవ్ ఆరోగ్యశ్రీ ఎంపానెల్మెంట్పై ఈరోజు గాంధీ మెడికల్ కాలేజ్ పూర్వ విద్యార్థుల సమావేశ మందిరంలో (అల్యూమి మీటింగ్ హాల్ )ముందస్తు ఓరియంటేషన్ సమావేశాన్ని విజయవంతంగా నిర్వహించారు.ఈదకార్యక్రమంలో Dr.వెంకటి , DM & HO, హైదరాబాద్ గారు మాట్లాడుతూ 30 బెడ్స్ ఆ పైన ఉన్న హాస్పిటల్స్ అన్నియు ఆరోగ్యశ్రీ కింద రిజిస్ట్రేషన్ చేసుకొని పేద ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని, ఆరోగ్యశ్రీ కింద ఎంపెనీల్మెంట్ కొరకు ఆరోగ్యశ్రీ ట్రస్ట్ చాలా సులభతరమైన ప్రొసీజర్స్ చేపట్టిందని అందరూ ఆరోగ్యశ్రీ కింద ఎంపెనీల్మెంట్ చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో Dr రాంబాబు జనరల్ మేనేజరు రాజీవ్





ఆరోగ్యశ్రీ ట్రస్ట్, మాట్లాడుతూ ప్రతి 30 బెడ్స్ ఆ పైన ఉన్న హాస్పిటల్స్ ఆరోగ్యశ్రీ ట్రస్ట్ కింద ఎంపెనీల్మెంట్ చేసుకోవాలని ఏదైనా సమాచారం కోసం మా ఆరోగ్యశ్రీ ట్రస్టు కార్యాలయానికి వచ్చి హాస్పిటల్ ఎంపెనీల్మెంట్ కొరకు సంప్రదించి ప్రజలకు ఉచితంగా మెరుగైన సేవలు అందించడానికి ఆరోగ్యశ్రీ ఎంపానెల్మెంట్ ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. ఆరోగ్యశ్రీ కింద ఎంప్యానెల్మెంట్ ప్రక్రియపై స్పష్టత అందించే లక్ష్యంతో హైదరాబాద్లోని నమోదు చేయబడిన ప్రైవేట్ ఆసుపత్రుల (30 పడకలు & అంతకంటే ఎక్కువ) నుండి 105 ప్రతినిధులు ఈ సెషన్కు హాజరయ్యారు. ఇంకా ఈ కార్యక్రమంలో సురేష్ గౌడ్ THANA ప్రెసిడెంట్ మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ ట్రస్ట్ ఎంపెనీల్మెంట్ కొరకు ప్రొసీజర్స్ సులభతరం చేసిందని ఇంకా 25 బెడ్స్ ఉన్న హాస్పిటల్స్ కూడా ఆరోగ్యశ్రీ ఫస్ట్ కింద ఎంపెనీల్మెంట్ చేసుకోవడానికి అనుమతులు ఇవ్వవలసిందిగా కోరారు. THANA తరపున ఆరోగ్యశ్రీ ట్రస్ట్ కింద ఎంపెనీల్మెంట్ కొరకు హాస్పిటల్ అన్నియు చేసుకునే విధంగా THANA తరపున కృషి చేస్తామని తెలియజేశారు.

కీలక చర్చలు ఉన్నాయి:
ఆరోగ్యశ్రీ ఎంప్యానెల్మెంట్ ప్రక్రియ యొక్క అవలోకనం
ఆసుపత్రుల కోసం అర్హత ప్రమాణాలు & మార్గదర్శకాలు
డాక్యుమెంటేషన్ & సమ్మతి అవసరాలు
పాల్గొనేవారి ప్రశ్నలను పరిష్కరించడానికి ఇంటరాక్టివ్ Q&A సెషన్
ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు నాణ్యమైన వైద్యం అందుబాటులోకి వచ్చేలా ఆరోగ్యశ్రీ పథకంలో క్రమబద్ధమైన ఆసుపత్రి భాగస్వామ్యం యొక్క ప్రాముఖ్యతను సమావేశం నొక్కి చెప్పింది. ఎంప్యానెల్మెంట్ ప్రక్రియను సులభతరం చేయడానికి అన్ని ఆసుపత్రులు నిర్ణీత ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా చూడాలని అధికారులు కోరారు.
మరిన్ని వివరాలు లేదా సందేహాల కోసం, ఆసుపత్రులు ఆర్గనైజింగ్ అధికారులను సంప్రదించవలసిందిగా అభ్యర్థించబడింది. ఈ కార్యక్రమంలో మెడికల్ డైరెక్టర్స్, ప్రోగ్రాం ఆఫీసర్స్, SPHO's , జక్కుల రాములు , జిల్లా మాస్ మీడియా అధికారి, నరసింహ డ్యూపుటి డెమో ఇతర అధికారులు పాల్గొన్నారు

# ఆర్థిక భరోసానిచ్చేది సీఎం సహాయనిధి

### - బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**గాజుల రామారం వెలుతురు మార్చి 28:**
125 – గాజుల రామారం డివిజన్ ఇందిరా నగర్ ప్రాంతానికి చెందిన అల్లుకుటూర్ విజయ్ కుమార్ తండ్రి అల్లుకుటూర్ ముత్తు స్వామి (58) ఆరోగ్య పరిస్థితిపై కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారిని ఆశ్రయించగా వారి ఆర్థిక పరిస్థితి, ఆరోగ్య పరిస్థితిపై చలించిన ఎమ్మెల్యే గారు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి అల్లుకుటూర్ విజయ్ కుమార్ తండ్రి అల్లుకుటూర్ ముత్తు (2,00,000/-) కి ఎల్ఓసీ మంజూరు చేయించగా ఈరోజు పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే గారి క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ లబ్ధిదారునికి ఎల్ఓసీ చెక్కును పంపిణీ చేశారు. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ



ఆపదలో ఉన్న నిరుపేదలకు ఆర్థిక భద్రతనిచ్చేది, ఆరోగ్య భరోసానిచ్చేది ముఖ్యమంత్రి సహాయనిధి అని అన్నారు. ఈ కార్యక్రమంలో జగద్గిరిగుట్ట డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, కుత్బుల్లాపూర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి సత్తిరెడ్డి, నాయకులు ఎర్వ సాయికిరణ్, ఇమ్రాన్ బేగ్ తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సేవలు అభినందనీయం

***నూతన కార్యవర్గం సభ్యులను అభినందించిన బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్***



**కుత్బుల్లాపూర్ వెలుతురు మార్చి 28:**
శుక్రవారం రోజున పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే గారి క్యాంప్ కార్యాలయంలో "కుత్బుల్లాపూర్ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్" నూతన కార్యవర్గం సభ్యులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం సభ్యులకు నా శుభాకాంక్షలు. కుత్బుల్లాపూర్ గ్రామ సమస్యలను తమ సమస్యలుగా భావించి సమస్యల పరిష్కారం కోసం పనిచేసే సీనియర్ సిటిజన్స్ సభ్యుల సేవలు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఎస్. నరసింహారెడ్డి, సలహాదారులు జి. బలవంత రెడ్డి, ప్రధాన కార్యదర్శి పెద్ది మల్లేశం, కోశాధికారి ఆర్. మురళి గౌడ్, ముఖ్య ఉపాధ్యక్షులు లింగం గౌడ్, ఉపాధ్యక్షులు ఎన్. నాగేష్ కుర్మ, సమీక కార్యదర్శి సత్యనారాయణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ లక్ష్మణాచారి, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు మేలు చేసేది కాంగ్రెస్ ప్రభుత్వమే: ఎమ్మెల్యే రంగారెడ్డి

**వెలుతురు, రంగారెడ్డి జిల్లా, మార్చి 28:**
శుక్ర వారం నాడు తుర్క యాంజాల్ ఎఫ్సీఎస్ సమావేశం తుర్క యాంజాల్ రైతు సేవా సహకార సంఘం లో జరిగింది, ఈ సమావేశంలో పాల్గొన్న ఇబ్రహీం పట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగా రెడ్డిలో పాల్గొన్ని మాట్లాడారు, రైతులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం ఉంటుందని చెప్పారు, రైతులకు మేలు జరిగేలా ప్రభుత్వం అన్ని విధాలుగా



కృషి చేస్తుందన్నారు, రైతులకు మంచి జరుగుతుందని చెప్పారు, రైతులకు మద్దతు ధరను ప్రభుత్వం కల్పించిందని, రైతులకు రుణమాఫీ అమలు చేశామన్నారు మహాజన సభ సమావేశం లో చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య, డైరెక్టర్ లు , రైతులు, రైతు ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు,

## ఆధ్యాత్మిక ఉపన్యాసకులు శ్రీ మదన్ గుప్తా గారిని జాంబ వంతుని భూమి పూజ కార్యక్రమానికి ఆహ్వానించిన ఆది జాంబవ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దారి వేముల శ్రీనివాస్



**హైదరాబాద్ వెలుతురు మార్చి 28:**
శ్రీ ఆది జాంబావ సమాజ సేవ సమితి వ్యస్థాపక అధ్యక్షులు శ్రీ దారి వేముల శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి అముదాల పల్లి వెంకట నర్సింహా (శిల్పి నర్సింహా ) గారూ వాసిరెడ్డి హరికృష్ణ కోశాధికారి ఆద్వర్యం లో వచ్చే నెల ఏప్రిల్ 18 వ తేదీ నాడు శ్రీశైలం సమీపంలోని దోర్నాల వద్ద తలపెట్టిన శ్రీ శ్రీ ఆది జాంబవంతుని విగ్రహ భూమి పూజకు రావాలని హైద్రాబాద్ లోని శ్రీ నగర్ కాలనీ లో ఆధ్యాత్మిక ఉపన్యాసకులు
శ్రీ మదన్ గుప్త గారిని కార్యక్రమానికి ముఖ్య వక్తగా రావాలని, డా ॥ భాస్కర్ రాజు గారిని అలాగే జగన్ మోహన్ గారిని బిజెపి ఓబీసీ మోర్చా మహిళా నాయకురాలు రూపా గారిని కలిసి శ్రీశైలం మల్లన్న స్వామీ వారి తీర్ధ ప్రసాదాలు ఇచ్చి ఆహ్వానించడం జరిగింది

## బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి వివేకానంద్ని మర్యాదపూర్వకంగా కలిసిన ఎన్ఎంసీ డివిజన్ అధ్యక్షులు సతీష్ రెడ్డి



**పేట్ బషీరాబాద్ వెలుతురు మార్చి 28:**
శుక్రవారం రోజున పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే గారి క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారిని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 20వ డివిజన్ అధ్యక్షులు సతీష్ రెడ్డి తన పుట్టిన రోజు సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ఎన్ఎంసీ నాయకులు బొబ్బ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



**హయత్ నగర్ వెలుతురు మార్చి 28:**
ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అలాగే హయత్ నగర్ డివిజన్ పరిధిలోని పాత గ్రామంలోని చిన్న మసీదులో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎల్.బి. నగర్ శాసనసభ్యుడు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా, మతాలకు అతీతంగా పండుగలను సామరస్యంగా జరుపుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సామ తిరుమల రెడ్డి, సీనియర్ నాయకులు మల్లేష్ ముదిరాజ్, భాస్కర్ సాగర్, అమీర్, నవీద్, హలీమ్ గార్లు అలాగే పలువురు నాయకులు, ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే పరమావధిగా ప్రతీ ఒక్కరికి అందుబాటులో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**పేట్ బషీరాబాద్ వెలుతురు మార్చి 28:**
శుక్రవారం రోజున పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే గారి క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారిని నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు, సంక్షేమ సంఘాల సభ్యులు, కార్యకర్తలు, మహిళా నాయకురాలు మర్యాద పూర్వకంగా కలిసి పలు ఆహ్వానాలు, వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమం, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధికై పాటుపడుతూ ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటానని అన్నారు.

## ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ని మర్యాదపూర్వకంగా కలిసిన మాదిగ చైతన్య సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం



**పేట్ బషీరాబాద్ వెలుతురు మార్చి 28:**
శుక్రవారం రోజున పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే గారి క్యాంప్ కార్యాలయంలో మాదిగ చైతన్య సంక్షేమ సంఘం నూతన కమిటీ అధ్యక్షులు జి.బలరాం, ప్రధాన కార్యదర్శి బి.బాలరాజు కోశాధికారి జి.పరమేష్ మరియు ఇతర కార్యవర్గ సభ్యులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో పి.సాయిలు, కె.యాదగిరి, ఏ.అంజనేయులు, కె.గోపాల్ జీ.యాదగిరి ఏ.సత్యనారాయణ, డప్పు రవీందర్, పి. శ్రీహరి జీ.రామ్మూర్తి, కే.రాజు, జి. ఉపేందర్, ఏ.చింటూ, ఏ.వెంకటేష్, మరియు కమిటీ గౌరవ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పిఏసిఎస్ సర్వసభ్య సమావేశం




**వెలుతురు న్యూస్, చౌటుప్పల్ మార్చి 28 :**
చౌటుప్పల పిఏసిఎస్ సర్వసభ్య సమావేశం శుక్రవారం రోజున చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు సంఘ కార్యదర్శి జమ ఖర్చులు, అంచనా బడ్జెట్ చదివి వినిపించగా సభ్యులు, సమావేశంలో కొన్ని తీర్మానాలు ప్రవేశపెట్టి ఆమోదించారు . ఈ కార్యక్రమంలో ఎంఏఓ నాగరాజు, సంఘ పిఐసి మెంబర్స్ చేన్నగోని అంజయ్య గౌడ్, బోరం నర్సిరెడ్డి, దుర్క కృష్ణ, పబ్బతి వెంకటయ్య, దొడ్డి శ్రీశైలం బొడ్డు పద్మ, దుబ్బాక నవీన్ రెడ్డి, దౌడీ బాతరాజు సాయిలు తదితరులు పాల్గొన్నారు

## విజయధారణీ...!!

వెలుగు రేఖలు విచ్చుకుంటున్నాయి
జిగేల్ మని కాంతులు విరజిమ్ముతూ
జగతిన అంధకారమును వెళ్ళగొట్టగ
వీనులవిందు చేయుచున్నది వో
కుహూ కోయిలా సరాగ పరాగము
జీవన జవసత్వాలకు ఊపిరులివ్వగ
పులుపు వలపుల కలగలుపులతో
కొత్త మావి చిగురు చిలిపి సోయగంతో
నడచి వస్తున్నది నయాగరములా
పులకరించిన నవ వసంత యామిని
శ్రీ విశ్వావసు నాప రూప ధారిణీ
కోటి ఆశల పలకరింతల పల్లకీలో
షడ్రుచుల సంగమ విహంగమోలె
నవ జీవన సేవన మృదంగమయ్యి
పంచాంగ శ్రవణ బృందావనమయ్యి
నవ యుగాది మన్మధ మధురిమలయ్యి
తెలుగు లోగిళ్ళు దివ్య శోభితములయ్యి
శ్రీ విశ్వావసు విజయధారిణియయ్యి
మృదుల తరంగ భావాలతో ప్రతి మదీ నిండాలి
ఆశల మల్లెలు విరబూస్తూనే ఉండాలి
*( శ్రీ విశ్వావసు నామ యుగాది శుభాకాంక్షలతో... )*




**పాల్వంచ హరికిషన్**
రామన్నపేట
9502451780 .

## చరిత్రలో నిలిచిపోయేలి బిఆర్ఎస్ రజతోత్సవ సభ

***బిఆర్ఎస్ నేతలు వినోద్ తదితరుల వెల్లడి***

**హన్మకొండ,మార్చి28( వెలుతురు):**
హనుమకొండలో జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభ చరిత్రలో నిలిచిపోయేలా ఉంటుందని మాజీ ఎంపి వినోద్ కుమా అన్నారు. సభ ఏర్పాట్లపై బీఆర్ఎస్ నేతలు మాజీ ఎంపీ వినోద్ కుమార్, మాజీ చీఫ్ విప్ వినయ్ భాస్కర్, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియాతో మాజీ ఎంపీ వినోద్ కుమార్ మాట్లాడుతూ, ఎల్కతుర్తిలో జరగబోయే రజతోత్సవ సభ కొత్త తరానికి కొత్త ఆలోచనలు కలిగించే వేదికగా మారుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి అగ్రగామిగా నిలిపిన ఘనత బీఆర్ఎస్దే అని పేర్కొన్నారు. గతంలో తెలుగుదేశం, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు బీఆర్ఎస్పై విమర్శలు చేశాయని, అయితే బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి కార్యక్రమాలు అన్నింటికన్నా ప్రత్యేకమని అన్నారు. మాజీ చీఫ్ విప్ వినయ్ భాస్కర్ మాట్లాడుతూ, 25 వసంతాల పండుగకు లక్షలాది మంది ప్రజలు హాజరుకానున్నారని, ఈ సభ తెలంగాణ రాజకీయాల్లో కీలక మలుపుగా మారనుందని చెప్పారు. కేసీఆర్ స్పెషల్ ఆదేశాల మేరకు సభ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు- పూర్తి చేశామని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ 25 వసంతాల పండుగను వరంగల్లో జరపడం గర్వించదగ్గ విషయం అన్నారు. ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఎండాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని అన్ని రకాల వసతులు అందించాలని కేసీఆర్ ఆదేశించారని తెలిపారు. ఈ సభ కోసం విశాల స్థలాన్ని కేటాయించామని, సభ నిర్వహణ కోసం రైతులు అనుమతి ఇచ్చారని పేర్కొన్నారు. ఈ సభతో రాష్ట్ర రాజకీయాల్లో కీలక మార్పులు చోటు- చేసుకుంటాయని నేతలు అభిప్రాయపడ్డారు.

## బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో మున్సిపాలిటీ ప్రజల నుండి దరఖాస్తుల స్వీకరణ

**వెలుతురు న్యూస్, చౌటుప్పల్ మార్చి 28 :**
2023 సాధారణ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికలలో హామీల్లో భాగంగా 6 గ్యారంటీలు, 420 హామీలు ఇచ్చి అమలు చేయకపోవడంలో విఫలమైనందున, శుక్రవారం రోజున చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో లింగోజిగూడెం (3 వార్డు) గ్రామంలో భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షురాలు కడారి కల్పన ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో ఈ కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి 15 నెలలు కావస్తున్న ఇంతవరకు ఏ హామీలు నెరవేర్చక పోవడంతోటి ప్రజల నుండి దరఖాస్తుల స్వీకరణ ప్రారంభించడం జరిగింది. వృద్ధులకు, వితంతువులకు మరియు వికలాంగులకు పెన్షన్ను 2000 నుండి 4000 చేస్తామని హామీలు ఇచ్చి ఇంతవరకు కార్యరూపం దాల్చలేదు, అదేవిధంగా మహాలక్ష్మి పథకం కింద ప్రతి గృహిణికి 2500 ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇయ్యగా అది ఇంతవరకు కార్యరూపం దాల్చలేదు. అందువలన ప్రజల పక్షాన బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ గంగిడి మనోహర్ రెడ్డి ప్రారంభిస్తూ, ఈ యొక్క దరఖాస్తులు మండల ఎమ్మార్వో ఆఫీసర్ గారికి, జిల్లా కలెక్టర్ గారికి, ప్రజల నుండి తీసుకున్న దరఖాస్తులు ఇవ్వడం జరుగుతుంది. ఈ



కాంగ్రెస్,రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఈ హామీలను నెరవేర్చే వరకు, తెలంగాణలో ప్రతి ఒక్క అసెంబ్లీ కానిస్టేషన్లో మునుముందు కొనసాగిస్తామని రాష్ట్ర ఉపాధ్యక్షులు పేర్కొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ ఉపాధ్యక్షులు డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డి పాల్గొన్నారు. అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షం గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు రమణ గోని శంకరయ్య, రూరల్ అధ్యక్షులు కైరం కొండ అశోక్, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, బత్తుల జంగయ్య గౌడ్, శాగ చంద్రశేఖర్ రెడ్డి, ఉడుగు యాదయ్య గౌడ్,కడారి ఐలయ్య యాదవ్, కట్ట కృష్ణ ,బండారు మహేందర్ రెడ్డి, ఊదరి రంగయ్య, 26వ బూత్ అధ్యక్షులు బాతరాజు ప్రవీణ్, 27వ బూత్ అధ్యక్షులు ఇటికాల దామోదర్ రెడ్డి, బాతరాజు లింగస్వామి, భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు మిత్రులు పాల్గొనడం జరిగింది.

## మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం నిధులతో సిసి రోడ్లు నిర్మాణం

- **రోడ్డు నిర్మాణానికి, త్రాగు నీటి బోర్ వేయుటకు సహకరించిన ఎమ్మెల్యే**
- **కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**



**సంస్థాన్ నారాయణపురం వెలుతురు మార్చ్ 28:**
సంస్థాన్ నారాయణపురం మండలం కంకణాలగూడెం గ్రామ పంచాయతీ లోని దేశ్య తండాలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం నిధుల ద్వారా సీసీ రోడ్ల నిర్మాణం చేయడం జరిగింది. గ్రామ ప్రాంతాల అభివృద్ధి ప్రజా పాలన కొనసాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలపై దృష్టి పెట్టి ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించే విధంగా కృషి చేస్తున్నదని ఈ సందర్భంగా చెప్పారు. అదేవిధంగా వేసవి కాలము లో మంచినీరు దొరకక ప్రజలు అవస్థలు పడుతుంటే మంచినీటి ఎద్దడి నివారణకు స్థానిక శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తమ సొంత నిధులతో బోర్లు వేయించి ప్రజల దహము తీర్చుటకు తీవ్ర కృషి చేస్తున్నారని ఈ సందర్భంగా చెప్పటం జరిగింది. ఈ యొక్క సీసీ రోడ్ల నిర్మాణం పనులకు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎం డి అక్బర్ అలీ,ఐ.ఎన్.టి.యు.సి జిల్లా ఉపాధ్యక్షులు కంకణాలగూడెం మాజీ సర్పంచ్ కరెంటోతు ప్రజ్ఞా నాయక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సెక్రటరీ ఏపూరి సతీష్ నారాయణపురం. మాజీ సర్పంచ్ కొనిరెడ్డి నర్సింహా మండల యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు రాచకొండ రమేష్ కంకణాలగూడెం మాజీ సర్పంచ్ శైలజ సత్య నారాయణ కంకణాలగూడెం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి సిరిపంగి బాలకృష్ణ,ఆర్.టి.సి - ఐ.ఎన్.టి.యు.సి స్టేట్ ఉపాధ్యక్షుడు ఇదా శంకరయ్య, కద్దాల నర్సింహా, బూరుగు అంజయ్య,సిరిపంగి పెంటయ్య, కద్దాల చంద్రయ్య,దారావత్ లక్ష్మణ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండారి మాధవ రెడ్డి, కద్దాల కిషోర్ పార్టీ కార్యకర్తలు మరియు గ్రామ పెద్దలు మహిళలు పలుకొనడం జరిగింది.

## చేనేత సహకార సంఘ భవన పునర్నిర్మాణానికి ప్రభుత్వం సహాయ సహకారాలు అందించాలి : కడారి బిక్షం

**సూర్యాపేట వెలుతురు మార్చి 28:**
జిల్లా చేనేత సహకార సంఘ భవనం శిథిలావస్థకు చేరుకుందని దీనిని పునాన్నిర్మాణానికి ప్రభుత్వం సహాయ సహకారాలు అందించాలని సూర్యాపేట చేనేత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు కడారి బిక్షం కోరారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని చేనేత సహకార సంఘ భవనం నందు సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ చేనేత అభివృద్ధి కొరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేనేత అభయాహస్తం , పొదుపునిధి, భద్రత భరోసా పథకాలు ప్రకటించడం జరిగిందని తెలిపారు. ఈ పథకాలు వర్తించాలంటే ప్రతి నేతన్నకు జియో టాకింగ్ వెంటనే అమలు చేసి ఈ పథకాలు వర్తించే విధంగా చూడాలని కోరారు. ఎప్పటిలాగే సమావేశం ఏర్పాటు చేసుకొని సభ్యుల సమక్షంలో లావాదేవీల గురించి చర్చించుకోవడం జరుగుతుందని వెల్లడించారు. నేతన్నల సమస్యలను తెలుసుకుని సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడడం జరుగుతుందని తెలిపారు. సంఘ సభ్యులను అందర్నీ కలుపుకొని ముందుకు పోవడం జరుగుతుందని పేర్కొన్నారు. అలాగే శిథిలావస్థలో ఉన్న సహకార సంఘ భవనం పునర్నిర్మాణం చేసుకోవడం వల్ల చేనేత మొగ్గాల



ఏర్పాటు చేసుకోవడానికి వీలుగా ఉంటుందని వెల్లడించారు. ఇటీవల మాజీ మంత్రి, సూర్యాపేట ఇన్చార్జి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొప్పుల వేనారెడ్డికి భవన పునర్నిర్మాణానికి సహాయ సహకారాలు అందించాలని వినతి పత్రం ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో ముశం వెంకట నారాయణ, గంజి సత్యవతి బాలేన మల్లయ్య, ch నరసింహారావు అప్పం శ్రీనివాస్ రావు ,రాపోలు గిరీష్ కుమార్ ,గందూరి రమేష్ ,నాగుల శ్రీనివాస్ , ముశం హరి, యలగందుల సాయి నేత ,మోత్కూరి మధు యలగందుల లక్ష్మయ్య ,ఆంజనేయులు, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అనుమతి లేని పాఠశాలలు అడ్మిషన్లు స్వీకరిస్తున్నారు అని ధర్నా చేసిన బీజేవైఎం నాయకులు.





**చౌటుప్పల్ మండలం వెలుతురు మార్చ్ 28:**
భారతీయ జనతా యువమోర్చా చౌటుప్పల్ మండల శాఖ పబ్బు వంశీ గౌడ్ ఆధ్వర్యంలో అనుమతి లేని భవనాలలో పాఠశాలను నడుపుతున్న అంబిటాస్ ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. విద్యాహక్కు చట్టానికి విరుద్ధంగా చౌటుప్పల్ మండలంలోని వలిగొండ రోడ్ లో గల అంబిటాస్ పాఠశాల వచ్చే విద్య సంవత్సరానికి అడ్మిషన్లు స్వీకరిస్తున్నది. పాఠశాల భవనానికి పర్మిషన్ లేకుండా తరగతులు నిర్వహించకూడదని మండల విద్యాధికారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. బీజేవైఎం జిల్లా నాయకులు దిండు భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రుల నుండి అడ్మిషన్ పేరుతో డబ్బులు వసూలు చేస్తూ విద్యార్థులను వారి కుటుంబాలను రోడ్డున పడతాయని ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న విద్యా సంవత్సరానికి పాఠశాల యాజమాన్యం పూర్తిస్థాయి అనుమతులను తీసుకున్న తర్వాతనే అడ్మిషన్లు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర నాయకులు మునగాల రాజశేఖర్ రెడ్డి, బిజెపి మండల నాయకులు చింతకింది కిషోర్, పందుల శరత్ గౌడ్, పల్లె వెంకటేష్,శివ మల్లారెడ్డి, వినయ్ రెడ్డి, అల్మాస్ పేట గౌతమ్, తూర్పునూరు సాయి, భాను ప్రసాద్, మధు, సన్నీ తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం శ్రీ సీతారాముల కల్యాణానికి పాదయాత్రగా బయలుదేరిన మార్గ సురేష్ సగర,తేజా సగర లకు ఘన స్వాగతం



**చౌటుప్పల్ మండలం వెలుతురు,మార్చి28:**
శ్రీరామనవమి సందర్భంగా భద్రాచలంలో జరుగు శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాన మహొత్సవానికి తెలంగాణ రాష్ట్ర సగర సంఘం ఆధ్వర్యంలో పట్టు వస్త్రాలు ముత్యాల తలంబ్రాలు సమర్పించడానికి భాగ్యనగరం నుంచి భద్రాచలం వరకు పాదయాత్ర చేస్తున్న తెలంగాణ రాష్ట్ర సగర యువజన సంఘం అధ్యక్షుడు మార్క సురేష్ సగర,తేజ సగర కు చౌటుప్పల్ లో ఘనంగా స్వాగతం. ఈ కార్యక్రమంలో భగీరథ ట్రస్ట్ మెంబర్ రాసాల వెంకటేశం సగర,రాష్ట్ర యూత్ సభ్యులు కల్లెట్ల నాగరాజ్ సగర,ఎదటి తిరుమలేష్ సగర,ఎదటి అరుణ్ కుమార్ సగర,తదితరులు, పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో ఒకరికి జైలు శిక్ష

- **మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు**
- **ట్రాఫిక్ ఎస్ఐ ఆర్ సాయిరాం**



**సూర్యాపేట వెలుతురు మార్చి 28:**
మద్యం తాగి వాహనాలు నడుపుతున్న ఏడుగురిని అరెస్టు చేసి సూర్యాపేట స్పెషల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ గౌరవనీయులు శ్రీమతి బి వెంకటరమణ ముందు శుక్రవారం హాజరు పరచగా అందులో ఒకరికి జైలు శిక్ష, మరో ఆరుగురికి 8000 జరిమానా విధిస్తూ ఆదేశాలు జారీ చేశారు. సూర్యాపేట ట్రాఫిక్ ఎస్ఐ ఆర్.సాయిరాం తెలిపిన వివరాల ప్రకారం... ట్రాఫిక్ ఎస్ఐ ఆర్ సాయిరాం ఆధ్వర్యంలో మార్చి 27 సాయంత్రం సూర్యాపేట పట్టణంలోని పలు ప్రాంతాలలో ట్రాఫిక్ సిబ్బంది డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించగా ఏడుగురు వ్యక్తులు పట్టుపడ్డారు. వారిని శుక్రవారం సూర్యాపేట స్పెషల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ గౌరవనీయులు శ్రీమతి బి వెంకటరమణ న్యాయమూర్తి గారి ఎదుట హాజరు పరిచారు. వీరిలో ఒకరికి రెండు రోజుల జైలు శిక్షతోపాటు మిగిలిన వారికి వెయ్యి రూపాయల చొప్పున జరిమాన విధిస్తూ న్యాయమూర్తి గారు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా సూర్యపేట ట్రాఫిక్ ఎస్ఐ ఆర్ సాయిరాం మాట్లాడుతూ... వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపవద్దని సూచించారు.

## ఉగాది సంబరాల కరపత్రిక ఆవిష్కరణ

**వెలుతురు న్యూస్, చౌటుప్పల్ మార్చి 28 :**



పట్టణ కేంద్రంలో గ్రామీణ కలల పరిరక్షణ సేవా సమితి ఆధ్వర్యంలో ఉగాది పర్వదినం రోజున సంస్థ ఉగాది సంబరాలలో యక్షగాన ప్రదర్శన, శ్రీ రేణుక ఎల్లమ్మ చరిత్ర, భాగవత ప్రదర్శన జరిపి సన్మాన కార్యక్రమాలు నిర్వహిస్తామని శుక్రవారం రోజున కరపత్రిక ఆవిష్కరణ ద్వారా తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గ్యార కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి బడుగు బాలరాజు, మాజీ అధ్యక్షులు పోలోజు శ్రీధర్ బాబు, ఎరుకల మల్లేశం గౌడ్, ముప్పిడి సైదులు గౌడ్, పాశం రామరాజు, చింతకింది అంజయ్య గౌడ్, ద్వర్క రాములు, యాట వెంకటేశం తదితరులు పాల్గొన్నారు

## గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని ప్రజల నుండి దరఖాస్థులు స్వీకరిస్తున్న బీజేపీ నాయకులు

- **కాంగ్రెస్ పార్టీది అభయహస్తం కాదు భస్మాసుర హస్తం**
- **బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి**

**సంస్థాన్ నారాయణపురం మండలం వెలుతురు మార్చ్ 28:**
తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ అభయ హస్తం పేరుతో ఇచ్చిన 6 గ్యారెంటీలలో ఏ ఒక్కటి నెరవేర్చకపోవడంతో నారాయణపురం మండలం గుజ్జ గ్రామంలో భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షులు సుర్వి రాజుగౌడ్ ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలపై ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ మహిళలకు మహాలక్ష్మి పథకం కింద 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు నెలకు 2500 రూపాయలు,వృద్ధులకు ఆసరా పింఛన్ 4000 రూపాయలు ఇస్తానని బూటకపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారు. అప్పటి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నేటి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల మేనిఫెస్టో లో 6 గ్యారంటీలా ద్వారా ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందిస్తామని అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేస్తున్నారు. ఆడపిల్లల పెళ్లిళ్లకు తులం బంగారం ఇస్తాము అన్నారు.



ఆ యొక్క పథకాలను వెంటనే అమలు చేయాలని గుజ్జ గ్రామంలో ప్రజల తరపున భారతీయ జనతా పార్టీ దరఖాస్తులు స్వీకరిస్తున్నామని దానికి ప్రజల తరపునుండి అనూహ్య స్పందన ఉన్నది. ఈరోజు మేము తీసుకున్న దరఖాస్తులను ప్రజల తరపున మండల తహసీల్దార్ కి, జిల్లా కలెక్టర్ కి భారతీయ జనతా పార్టీ సంస్థాన్ నారాయణపురం మండల శాఖ ఆధ్వర్యంలో అందజేస్తాము. ఆ రోజు నుండి మండలం లోని ప్రతి గ్రామం లో ప్రజలు నుండి దరఖాస్తులు తీసుకొనున్నాము ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొనాలని అన్నారు. అంతేకాకుండా ఈ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చినటువంటి ఆరు గ్యారంటీలలో అమలు కానీ ఇతర అనేక పథకాలు, రైతుల సమస్యలు, నిరుద్యోగుల సమస్యలు,విద్యార్థుల సమస్యల పట్ల భారతీయ జనతా పార్టీ అలుపెరుగని పోరాటాలు చేస్తుంది. ఆచరణ సాధ్యం కానీ హామీలను ప్రజలు గ్రహించి గారడీ మాట్లాలా పార్టీలకు బుద్ధి చెప్పాలి అని అన్నారు. గ్రామాల్లో నిర్మించే సీ.సీ రోడ్డుల నిధుకు కేంద్ర ప్రభుత్వం పథకాల నిదులేనాని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షం గౌడ్,గుజ్జ బిజెపి నాయకులు కుకుడాల మహేందర్ రెడ్డి,ఎలిజాల శీను,జిల్లా నాయకులు భాస్కర నరసింహ,వంగరి రఘు, నందగిరి జగత్ కుమార్,మండల నాయకులు సంపతి సుధాకర్ రెడ్డి,భూసా శీను, కట్కూరి వెంకటయ్య గౌడ్,ఆత్కూరి రాములు, గోధుమ గడ్డ వెంకట్ రెడ్డి,గూడూరు మంజునాథ్ రెడ్డి,బద్దం



యాదయ్య గౌడ్,కట్కూరి శ్రీకాంత్ గౌడ్,ఓర్సు విజయ్, ఎర్ర వెంకటేశం, మల్లె నరేందర్ రెడ్డి,చాడ రాములు, చాడ అంజయ్య, పడసనబోయిన యాదగిరి,బంగారు నవీన్, చిలువేరు సతీష్,బొద్దుల సాంబశివ,పోలోజు వెంకటేష్,చాడ శ్రీశైలం, పడసనబోయిన శంకర్,బంగారు వేణు,నీళ్ల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు

- హాజరైన మత పెద్దలు
- కుల మతాలకు అతీతంగా కార్యక్రమం ఏర్పాటు
- రామన్నపేట డాన్ బోస్కో హైస్కూల్ కరస్పాండెంట్ చిట్టిబాబు





**రామన్నపేట వెలుతురు న్యూస్ మార్చి 28**

కేంద్రంలోనీ కూడా డాన్ బాస్కో స్కూల్ యాజమాన్యం శుక్రవారం సాయంత్రం ముస్లీం సోదరులకి రంజాన్ మాసం సందర్భంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ ఇఫ్తార్ విందు మండలంలోని ముస్లీం సోదరులు, మత పెద్దలతో పాటు కుల, మత ప్రాంతీయ, రాజకీయ విభేదాలు లేకుండా ప్రతి ఒక్కరూ హాజరైయ్యారు. తను ఆహ్వానాన్ని మన్నించి హాజరైన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంజాన్ మాసంలో ఉపవాస దీక్షల సందర్భంగా ఇఫ్తార్ విందును ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. రంజాన్ మాసంలో ఈ విందు ప్రతి ఒక్కరికి ఆకలి విలువ తెలిసే విధంగా ఉంటుందని దీనికి ఎటువంటి తారతమ్యాలు, విభేదాలు లేకుండా ఆకలి తీర్చడమే ఉద్దేశంతో ఈ విందును ఏర్పాటు చేస్తారని అన్నారు. అనంతరం ముస్లిం మత పెద్దలు ప్రత్యేక ప్రార్ధనలు చేసి విందును ప్రారంభించారు. ముస్లిం మత పెద్దలు మాట్లాడుతూ రంజాన్ మాసంలో ఉపవాస దీక్షల సందర్భంగా మాకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసిన డాన్ బాస్కో మ్మాల్ యాజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, సోదరులు, వివిధ కూలలు, మతాలకు, వివిధ రాజకీయ పార్టీలకి చెందిన ప్రముఖులు, ప్రిన్సిపాల్ జనార్ధన్, సయ్యద్ ఖదీర్, అస్మాత్ బేగం, షాహిన్, ఇడూన్, అనిల్ కుమార్, వెంకట్ కాంబ్లీ, సవీన్ కుమార్, సునీత, హీనా, సంతోషి, మౌనిక, అశ్వని, రేష్మా, విజయ లక్ష్మి, భవాని, కల్యాణి, మహాలక్ష్మి, హరిశంకర్, జోజప్ప, మత్స్యగిరి, ఉ మారాజు, ఉపేందర్, జువ్వెరియా, శోభరాణి, లింగస్వామి, నర్సయ్య, నజీర్, శ్రీరాం, సరేష్, తదితరులు పాల్గొన్నారు.

# గంగిపల్లి గ్రామ వాస్తవ్యునికి డాక్టరేట్

**కరీంనగర్ వెలుతురు మార్చి 28:**



శాతవాహన యూనివర్సిటీ రసాయన శాస్త్ర విభాగంలో యాంటీ క్యాన్సర్ ఏజెంట్స్ పైన పరిశోధనకు గాను కుడికాల సదానందం కి శాతవాహన విశ్వవిద్యాలయం కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ డాక్టర్ బి సురేష్ కుమార్ డాక్టరేట్ ప్రధానం చేశారు. డాక్టర్ ఎం. సరసిజా అసిస్టెంట్ ప్రొఫెసర్ పర్యవేక్షణలో " సర్చ్ ఫర్ యాంటీ క్యాన్సర్ ఏజెంట్స్ గ్రీన్ సింథసిస్ ఆఫ్ హెటిరోసైక్లిక్ కాంపౌండ్స్అనే శీర్షికతో పరిశోధన చేసినందుకు గాను సదానందం కు డాక్టరేట్ ప్రధానం చేశారు. మానకొండూరు మండలం గంగిపల్లి గ్రామానికి చెందిన ఒక నిరుపేద కుటుంబంలో జన్మించి, కష్టపడి చదివి ఈ మధ్యకాలంలోనే గురుకుల జూనియర్ లెక్చరర్ గా ఉద్యోగం సాధించి తన చిరకాల వాంఛ అయిన పి.హెచ్ డి పట్టాని పొందినందుకు చాలా సంతోషంగా ఉందని కుడికాల సదానందం అభిప్రాయపడ్డారు.

# సిరిపురం గ్రామంలో చేనేత సహకార సంఘం 73వ వార్షికోత్సవం

## ముఖ్యఅతిథిగా విచ్చేసిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

**రామన్నపేట వెలుతురు న్యూస్ మార్చి 28**



గత ప్రభుత్వం 10 సంవత్సరాలుగా చేనేత సహకార సంఘాలను నిర్వీర్యం చేసిందని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం విమర్శించారు. గురువారం మండలంలోని సిరిపురం గ్రామంలో సిరిపురం చేనేత సహకార సంఘం 73వ వార్షిక 78వ సాధారణ మహాసభ సంఘం అధ్యక్షులు అప్పం రామేశ్వరం అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సందర్భంలో ఆప్కో ద్వారా చేనేత వస్త్రాలను కొనుగోలు చేసేవారని, తద్వారా చేనేత వృత్తిదారులకు ఎంతో మేలు జరిగిందని ఆయన తెలిపారు. గడిచిన ప్రభుత్వం ఆప్కోను పట్టించుకోలేదని, సొసైటీలను కూడా పట్టించుకోలేదని ఆయన అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేనేత సహకార సంఘాలకు ఆర్థిక బలోపేతం కలిగిస్తున్నారని, రుణాల మాఫీని కూడా చేశారని ఆయన తెలిపారు. సొసైటీల బలోపేతం కోసం ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు. చేనేతౌలి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ను మనందరం వెళ్లి ఆయనను కలిసి జియో టాగ్, ఇతర సమస్యలను వివరిద్దామని ఆయన తెలిపారు. గత ప్రభుత్వం ఎనిమిదిన్నర లక్షల కోట్లకు పైగా అప్పులు చేశారని, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను ఒక గాడిలో పెట్టడానికి ముఖ్యమంత్రి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. సంక్షేమ పథకాల అమలులో కొద్దిగా ఆలస్యమైంది కానీ తప్పకుండా అందరికీ మేలు జరుగుతుందని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మూడు లక్షల కోట్ల బడ్జెట్ ప్రవేశపెట్టిందని, 56 వేల ఉద్యోగాలను భర్తీ చేసిందని అని తెలిపారు. నియోజకవర్గంలో ఐదువేల మంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి ప్రణాళిక సిద్ధమైందన్నారు. బీసీ కుల గణన ద్వారా బీసీల అందరికీ న్యాయం జరుగుతుందని, ఆయన తెలిపారు. రేవంత్ రెడ్డి ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగుతున్నారని, ఆయనకు మనం అందరం అండగా నిలవాలని, ఆశీర్వదించాలని కోరారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు గ్రామాలకు వచ్చిన సందర్భంలో గందరగోళాన్ని సృష్టించొద్దని వారు ఏమి చెబుతున్నారో వినాలని తద్వారా మనకు మేలు జరుగుతుందని ఆయన సూచించారు. నూతనంగా అధ్యక్షునిగా బాధ్యతలు స్వీకరిస్తున్న అప్పం రామేశ్వరం, ఇతర కార్యవర్గం బాధ్యతగా పనిచేయాలని సిరిపురం చేనేత సహకార సంఘానికి మంచి పేరు ప్రతిష్టలు తేవాలని ఆయన సూచించారు. సిరిపురం గ్రామంలో రాజకీయాల టైములోనే రాజకీయాలు చేస్తారని ఇతర సమయంలో అందరూ కలిసిమెలిసి ఉంటారని ఈ వాతావరణం అన్ని గ్రామాలలో ఉండాలన్నారు. ఈ సందర్భంగా అప్పం రామేశ్వరం కు అభినందనలు తెలిపారు. అంతకుముందు సొసైటీ అధ్యక్షులు అప్పం రామేశ్వరం మాట్లాడుతూ సిరిపురం చేనేత సహకార సంఘం నిర్వీర్యం అయిపోయిందని గత ఏడు సంవత్సరాలుగా ఎలాంటి ఉత్పత్తులు, కొనుగోలు, అమ్మకాలు లేవన్నారు. ఎమ్మెల్యే వేముల వీరేశం దేవుడిలా సిరిపురం చేనేత సహకార సంఘాన్ని కాపాడిందని ఆయన అన్నారు. అందరి సహకారంతో సంఘానికి ఇక పూర్వ వైభోగం తీసుకొస్తామని, చేనేత వృత్తిదారుల అందరికీ చేతినిండా పని కల్పిస్తామని ఆయన సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరీ కార్పోరేషన్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు రాపోలు నరసింహ, చేనేత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీర మోహన్, మాజీ సర్పంచ్ అప్పం లక్ష్మీనర్సు, కేంద్ర సహకార బ్యాంకు మాజీ డైరెక్టర్ పిల్లలమర్రి శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీలు బడుగు రమేష్, పున్న వెంకటేశం, గోశిక చక్రపాణి, మిర్యాల భాస్కర్ బడుగు శంకరయ్య జెల్ల శ్రీరాములు, జెల్ల శ్రీనివాస్, రాపోలు రమేష్, పున్న రమణ విశ్వం, అప్పం గోయల్, జెల్ల వెంకటేష్, గోదాసు పృథ్వీరాజ్, ఎండి జమీరోద్దీన్, పున్న వెంకటేశం, అప్పం పెంటయ్య, రాపోలు స్వామి, రాపోలు యాదగిరి, జెల్ల లక్ష్మీనారాయణ, ఏలే నరసింహ, సంగిశెట్టి వెంకటమ్మ, చేనేత వృత్తిదారులు, పద్మశాలి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రామన్నపేట మండల ప్రజా సమస్యలు పరిష్కారమయ్యేదాకా సిపిఎం పోరాటం ఆపదు

- సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు
- పాదయాత్ర ముగింపు సందర్భంగా తాహసీల్దార్ కార్యాలయం ధర్నా నిర్వహించిన సిపిఎం
- ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలి
- మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

**రామన్నపేట వెలుతురు న్యూస్ మార్చి 28**



మండలం ప్రజా సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు సిపిఎం పోరాటం ఆపదని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు అన్నారు. మండల సమగ్రాభివృద్ధి ప్రజా సమస్యలు పరిష్కరించాలని ఆరు రోజులు, 24గ్రామాల్లో నిర్వహించిన సిపిఎం ప్రజా చైతన్య పాదయాత్ర ముగింపు సందర్భంగా వచ్చిన ప్రజా సమస్యలపై స్థానిక తహసీల్దార్ కార్యాలయం ముందు మహా ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నాలో మండల వ్యాప్తంగా ప్రజలు, సిపిఎం శ్రేణులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా హాజరైన చెరుపల్లి సీతారాములు మాట్లాడుతూ రామన్నపేట పాత నియోజకవర్గంగా, పాత తాలూకాగా వెలసిల్లీ ఇప్పుడు మండలంగా మాత్రమే ఉండి అభివృద్ధికి ఆమడదూరంలో ఉన్నది.నూతనంగా ఏర్పాటయ్యే నియోజకవర్గాల పునఃవిభజనలో రామన్నపేటను నియోజకవర్గంగా ఏర్పాటు చేయాలి. శిదిలావవస్థకు చేరిన ప్రభుత్వ ఆసుపత్రిని వంద పడకలుగా మారుస్తామని దశబ్ద కాలంగా ప్రభుత్వం చెబుతూ కాలమెల్లదీస్తుంది. కనీస సౌకర్యాలు లేవు వెంటనే నూతన భవనం నిర్మించి మెరుగైన వైద్యం అందించాలి.రెండు దశబ్దాలు గడుస్తున్నా పిలాయిపల్లి, ధర్మారెడ్డిపల్లి కాలువలు పూర్తి కావడంలేదు రైతులకు నీరందడంలేదువెంటనే పూర్తి చేయాలి. ఇప్పటికీ మండలంలో ఏ గ్రామానికీ కనీసం బస్సు సౌకర్యం లేక విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారు. ఇలా అనేక సమస్యలు పెండింగ్లో ఉన్నవి. వీటితో పాటు గ్రామాల్లో పేరుకుపోయిన అనేక సమస్యలను ప్రభుత్వం పరిష్కారం చేసేందుకు చొరవ చూపాలి. లేని పక్షంలో రామన్నపేట మండల ప్రజలను గ్రామాల నుండి వేలాదిమందిని సమీకరించి కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహిస్తామని అన్నారు. ఎన్నికల ముందు ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలి.



## మాజీ ఎమ్మెల్యే జూలకంటి

ఎన్నికల ముందు రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. సిరిపురం గ్రామంలో సిపిఎం పాదయాత్ర సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ ప్రభుత్వం అనేక వాగ్దానాలు చేసి అమలు చేయడంలో విఫలమవుతుంది. అర్హులైన పేదలకు రాజకీయాలకు అతీతాంగా సంక్షేమ పథకాలు అందించాలని లేనిపక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తామని అన్నారు. ధర్నా లాల్ బహదూర్ కు పాదయాత్రలో వచ్చిన సమస్యల వినతి పత్రాలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి యండి. జహంగీర్, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి, పాదయాత్ర సారధి జల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, మండల కార్యదర్శివర్గ సభ్యులు బోయిని ఆనంద్, కందుల హనుమంతు, గన్నేబోయిన విజయభాస్కర్, బొడిగే రజిత, వేముల సైదులు, మేడి గణేష్, కొమ్ము అంజమ్మ, శానగొండ రాము, జిల్లా కమిటీ సభ్యులు వనం ఉపేందర్, బల్గురి అంజయ్య, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి నగేష్, ఐలు జిల్లా అధ్యక్షుడు మామిడి వెంకట్ రెడ్డి, మాజీ వైస్ యంపిపి నాగటి ఉపేందర్, నీల ఐలయ్య, సిరిపురం శాఖ కార్యదర్శి అంబటి మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నియంత్రణ భద్రత సామాగ్రి, బ్రీత్ అనలైజర్ పరికరాలు పోలీసు సిబ్బందికి అందించిన జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్.

- నిబంధనలు అతిక్రమించే వాహనదారులపై కేసులు తప్పవు.
- మద్యం మత్తులో వాహనాలు తోలాడం అత్యంత ప్రమాదకరం.
- రోడ్డు ప్రమాదాల నివారణకోసమే జరిమానా.
- రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసు సిబ్బంది పని చేయాలి.
- కె నరసింహ ఐపిఎస్ ఎస్పి సూర్యాపేట జిల్లా.





**సూర్యాపేట వెలుతురు మార్చి 28:**

పోలీసు సిబ్బంది ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల తనిఖీలు సమయంలో పోలీసు సిబ్బంది తీసుకోవాల్సిన జాగ్రత్తలకు సంబంధించి భద్రతా సామాగ్రి ఇండికేట్ రేడియం బెల్ట్, ట్రాఫిక్ లాఠీ (బ్యాటెన్), రేడియం స్టిక్కరింగ్ రోల్స్, డ్రంకన్ డ్రైవ్ తనిఖీ చేసే బ్రీత్ అనలైజర్ పరికరం మొదలగు సామాగ్రిని శుక్రవారం రోజున సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయం నందు ఎస్పి నరసింహ ఐపిఎస్ సిబ్బందికి అందించారు. వాహనాల తనిఖీ, ఎన్ఫోర్స్మెంట్ విధుల నిర్వహణ సమయంలో పోలీసు సిబ్బంది స్వీయ రక్షణ కలిగి ఉండాలని, జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. సమస్యలు ఉంటే అధికారులకు తెలపాలని కోరారు. మద్యం మత్తులో వాహనాలు నడిపితే అలాంటి వారిని పరీక్షించి కేసులు నమోదు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. రోడ్డు భద్రత నియమ నిభందనలు ఉల్లంఘించే వానదారులపై కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసు సిబ్బంది ప్రణాళిక ప్రకారం పనిచేయాలని సూచించారు. రోజు వాహనాల తనిఖీలు నిర్వహిస్తూ ఎన్ఫోర్స్మెంట్ చేయడం వల్ల ప్రమాదాలను నివారించవచ్చని అన్నారు. మోటార్ ట్రాన్స్పోర్ట్ చట్టం నిబంధనలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని, నిభందనలు ఉల్లంఘించి వాహనాలు నడిపితే జరిమానాలు తప్పవు అని హెచ్చరించారు. పోలీసు జరిమానాలు విధించేది ప్రజలను ఇబ్బందులకు గురి చేసే ఉద్దేశం కాదని కేవలం నిబంధనలు అమలు చేస్తూ రోడ్డు ప్రమాదాలను నివారించడం కోసమే అని ఎస్పీ గారు తెలిపారు. ట్రాఫిక్ సేఫ్టీ సామాగ్రి అందించిన కార్యక్రమంలో ఎఆర్ డీఎస్పీ నరసింహ చారి, సూర్యాపేట పట్టణ ఇన్స్పెక్టర్ వీర రాఘవులు, ఆర్ ఐ నారాయణ రాజు, నరసింహ, ఎస్ఐ లు ట్రాఫిక్ ఎస్ఐ సాయి రామ్, బాలునాయక్, మహేశ్వర్, ఐటీ కోర్ ఆర్ఎస్ఐ రాజశేఖర్, ట్రాఫిక్ సిబ్బంది, చివ్వెంల, సూర్యాపేట టౌన్ సిబ్బంది ఉన్నారు.

## హెూంగార్డ్ సిబ్బందికి ఆర్థిక చేయూత

జిల్లా హెూంగార్డ్ ఆర్గనైజేషన్ నందు పనిచేస్తూ అనారోగ్య కారణంగా వైద్య ఖర్చులు పెట్టుకున్న హెూంగార్డ్ సిబ్బంది కుటుంబాలకు సిబ్బంది సంక్షేమంలో భాగంగా మెడికల్ రియంబర్స్మెంట్ ఇచ్చి ఆర్థిక సాయం చేయడం జరుగుతుంది. భాగంగా శు క్రవారం రోజున జిల్లా ఎస్పీ నరసింహ జిల్లా పోలీస్ కార్యాలయం నందు ఇద్దరు హెూంగార్డ్ సిబ్బందికి మెడికల్ రీయంబర్స్మెంట్ చెక్కులు అందించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పి నరసింహ చారి ఆర్ఐ నారాయణరాజు, నరసింహ ఆర్ఎస్ఐలు అశోక్ రాజశేఖర్ సాయిరాం ఉన్నారు.



# నెక్సాస్ టెక్నో స్కూల్ లో ఘనంగా వార్షికోత్సవం

## విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అవరోధించాలి కరస్పాండెంట్ నరేష్ చారి

**వెలుతురు నారాయణఖేడ్ మార్చ్ 29 :**




నారాయణఖేడ్ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అవరోధించాలని మరియు తల్లిదండ్రులను, చదువు చెప్పిన గురువులను గౌరవించాలని నెక్సస్ టెక్నో స్కూల్ పాఠశాల కరస్పాండెంట్ నరేష్ కుమార్ చారి, కిషన్లు అన్నారు. గురువారం పట్టణంలోని నెక్స్ట్ సిగ్నల్ స్కూల్ పాఠశాల ఆవరణలో రెండో వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదవాలి, తల్లిదండ్రులను మరియు గురువులను గౌరవించాలి అని సూచించారు. విద్య విద్యార్థుల భవిష్యత్‌ను తీర్చిదిద్దే అస్త్రమని, సరిగ్గా ఉపయోగించుకుంటే గొప్ప విజయాలు సాధించవచ్చని అన్నారు. నెక్సాస్ టెక్నో స్కూల్ విద్యా ప్రమాణాలను పెంపొందించేందుకు నిరంతరం కృషి చేస్తోందని, విద్యార్థుల సమగ్రాభివృద్ధికి తగిన మార్గదర్శకత్వాన్ని అందిస్తున్నామని తెలిపారు. ఈ వేడుకల్లో విద్యార్థులు ప్రదర్శించిన, నృత్యాలు, నాటికలు, సంగీత ప్రదర్శనలు, విశేషంగా అందర్నీ ఆకర్షించాయి. విద్యార్థి కనబరిచిన ప్రతిభను, అతిథులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రశంసించారు. వివిధ క్రీడలలో, నృత్యాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో, పాఠశాల ప్రిన్సిపాల్ నిర్మల, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద ఎత్తున హాజరై వేడుకలను విజయవంతం చేశారు.

# విశ్వవసు నామ సంవత్సర పంచాంగ ఆవిష్కరణ



**జహీరాబాద్ వెలుతురు మార్చి 28:**

సూర్య, చంద్రుల సంచరణ తో పంచాంగం అనుసంధానం అయి ఉంటుందని, రాసుల, గ్రహాల సంచారాన్ని పంచాంగం తెలియజేస్తుందని సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ లో బ్రాహ్మణ సమాజ బ్రాహ్మణ సమాజ సేవా సంస్థ జహీరాబాద్ శాఖ అధ్యక్షులు రాజ్ కుమార్ దేశ్ పాండే పేర్కొన్నారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ బ్రాహ్మణ సేవా సంస్థ ఆధ్వర్యంలో గురువారం రాత్రి హౌసింగ్ బోర్డులో సంస్థ కార్యాలయం లో విశ్వవసు నామ సంవత్సర పంచాంగ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సేవా సంస్థ అధ్యక్షులు రాజ్ కుమార్ దేశ్ పాండే తో పాటు ఆ సంఘం నాయకులు కృష్ణ రావు, రాఘవేంద్ర రావు, వసంత్ రావు, మురళి అయ్యర్, మహిళా అధ్యక్షులు సరస్వతి కుల్కర్ణి, ఉపాధ్యక్షురాలు నర్మదా దేశపాండే, ప్రధాన కార్యదర్శి అఖిల జోషి, కోశాధికారి భవాని కుల్కర్ణి మంజులా కుల్కర్ణి, గాయత్రి అయ్యర్, చంద్ర కళ, సీనియర్ జర్నలిస్ట్, కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్ శాస్త్రి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పంచాంగం అంటే తిధి, వార, నక్షత్ర, కరణం, యోగం లని అర్థం అని అయన వివరించారు. శుభ, అశుభ ముహుర్తాలు, గ్రహణాలు పంచాంగం లో తెలుస్తాయని వివరించారు.

# అదిలాబాదులో రైతు సత్యాగ్రహ దీక్ష



**ఆదిలాబాద్ వెలుతురు మార్చి 28:**

శుక్రవారం రోజున అదిలాబాద్ కలెక్టరేట్ ఎదురుంగా రైతులు సత్యాగ్రహ దీక్ష నిర్వహించడం జరిగింది. భారతీయ జనతా పార్టీ రైతుల పక్షాన ఈరోజు రైతు సత్యకురా దీక్షలు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు వచ్చిన హామీలు రెండు లక్షల రుణమాఫీ, తెలంగాణలో ఫసల్ బీమా యోజన అమలు, రైతుబంధు, కల వర్షాలు వల్ల నష్టపోయిన రోజు ఆదుకోవాలని శుక్రవారం రోజున కలెక్టరేట్ ఎదుట దీక్షా శిబిరంలో రైతుల తరఫున బిజెపి అధ్యక్షులు బ్రహ్మానందం మాట్లాడుతూ రైతులపై ఎటువంటి చిత్తశుద్ధి లేని ఈ ప్రభుత్వం ఈ పాట వరకు రెండు లక్షల రుణమాఫీ చాలామంది రైతులకు కాలేదు. అలాగే ఈ రోజు వరకు ఫసల్ బీమా పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయట్లేదు. అకాల వర్షాల ద్వారా నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఈ పాటీ వరకు కల్పించలేదు మరియు తెలంగాణలో ప్రతిరోజు ఒక రైతు ఆత్మహత్య చేసుకోవడానికి కారణమైన ప్రభుత్వం వెంటనే గద్దె దిగాలి. లేని పక్షాన ఇచ్చిన హామీలను నెరవేర్చి రైతులని ఆదుకోవాలని భారతీయ జనతా పార్టీ అదిలాబాద్ తరఫున జిల్లా అధ్యక్షులు బ్రహ్మానందం డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రాష్ట్ర జిల్లా పదాధికారులు మండలాల నుండి రైతులు మరియు బిజెపి నాయకులు బన్ని . దయాకర్ సంతోష్. విజయ్ శ్రీనివాస్ రవి కృష్ణ యాదవ్. జోగు రవి బాబా రావు పటేల్ సూర్య తదితరులు పాల్గొన్నారు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# ఏసీబీ వలలో చిక్కిన అవినీతి అధికారి

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, మార్చి 28:**



రాష్ట్రంలో ప్రతి నిత్యం ఎదో ఒక చోట లంచం తీసుకుంటూ అడ్డంగా దొరికిపోతున్న అధికారుల వార్త నిత్య కృత్యంగా మారిపోయింది, అవినీతి అధికారుల పట్ల ఏసీబీ అధికారులు ఉక్కుపాదం మోపుతున్నారు, కాగా శుక్ర వారం నాడు సైతం ఏసీబీ అధికారులకు ఓ అవినీతి అధికారి అడ్డంగా దొరికిపోయాడు, దీనికి సంబంధించిన వివరాల ప్రకారం రూ. 30 వేల లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డ ఆదిలాబాద్ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి కార్యాలయ – జిల్లా విస్తరణ & మీడియా అధికారి మాచర్లపోశెట్టి రవి శంకర్ కాగా ఆయన ను ఏసీబీ అధికారులు అరెస్టు చేసి విచారిస్తున్నారు, బాధితుడి ఫిర్యాదు మేరకు ఏసీబీ అధికారులు ఆయనను వల వేసి పట్టు కున్నారు, ఏసీబీ అధికారులు దర్యాప్తు చేపట్టారు,అలాగే ఏసీబీ అధికారులు మాట్లాడుతూ ఎవరైనా లంచం అడిగితే 1064 కు కచ్చితంగా కాల్ చేయండి అంటూ ప్రజలకు సూచించారు,

# ఖమ్మం గోపా నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక హర్షణీయం

## డాక్టర్ బండి సాయన్న గౌడ్, రాష్ట్ర అధ్యక్షులు గోపా.





**ఖమ్మం వెలుతురు మార్చి 28:**

ఐఎంఏ హాల్ గౌడ్ అఫీషియన్స్ & ప్రొఫెషనల్ అసోసియేషన్ (గోపా) జనరల్ బాడీ సమావేశం జిల్లా అధ్యక్షులు గుడిద శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన ఘనంగా జరిగింది . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోపా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమలు నిర్వహించామని గౌడ విద్యార్థులకు మెటీరియల్, నగదు బహుమతి పురస్కారాలు , నూతనంగా ప్రభుత్వం ఉద్యోగం పొందిన గౌడ్ ల ను సన్మానించడం , వన భోజనాలు , చదువులలో ముందుండి ఆర్థికంగా వెసులుబాటు లేని విద్యార్థులకు దాతలు ద్వారా సహాయం అందించడం వంటి కార్యక్రమాలు చేపట్టామని పేర్కొన్నారు . కార్యదర్శి రిపోర్టను మరికంటి వెంకటేశ్వర గౌడ్ , ఫైనాన్స్ రిపోర్టను కప్పుల మధు గౌడ్ సభలో వార్షికని వేదికలు ప్రవేశపెట్టాగా సభ్యులందరూ ఆమోదించనైనది . సభ్యుల ఆమోదంతో గోపా సంఘానికి ఏకగ్రీవంగా నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది . గోపా జిల్లా అధ్యక్షులుగా డాక్టర్ బోల్లికొండ శ్రీనివాసరావు గౌడ్ , ప్రధాన కార్యదర్శి బోలగాని శ్రీనివాసరావు గౌడ్ , కోశాధికారి గండు యాదగిరి గౌడ్ లు . ఎన్నికల సమన్వయకర్తగా బిచ్చల తిరుమలరావు వ్యవహరించడం జరిగింది . ఈ సందర్భంగా గోపా నూతన జిల్లా అధ్యక్షుడు డాక్టర్ బోల్లికొండ శ్రీనివాసరావు మాట్లాడుతూ రాబోయే రోజులలో ఇంకెన్నో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ , ఆరోగ్య చైతన్య సదాసులు , విద్యార్థుల కోసం మెరిట్ అవార్డులు , నగదు బహుమతి పురస్కారాలని అందజేయడం జరుగుతుందని అన్నారు . ప్రధాన కార్యదర్శి బోలగాని శ్రీనివాసరావు మాట్లాడుతూ సభ్యత్వ నమోదును కొనసాగిస్తూ గోపా సంఘాని బలోపేతం చేసి , అందరికీ అందుబాటులో గోపా కార్యక్రమాలను చేపడతామని తెలిపారు . గోపా సంఘం రాష్ట్ర అధ్యక్షులు బండి సామన్న మాట్లాడుతూ గోపా సంఘాన్ని అన్ని జిల్లాలో బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు . అన్ని జిల్లాల కంటే ఖమ్మం జిల్లలో గోపా సంఘం కార్యక్రమాలు చాలా చైతన్యవంతంగా చేపడుతుందని అన్నారు .

రాష్ట్ర గోపా ప్రధాన కార్యదర్శి జి వి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లా గోపా పై గురుతరమైన బాధ్యతను నిర్వహించాలని సూచించారు. అందరూ నిబద్ధతతో పనిచేయాలని గుర్తు చేశారు. రాష్ట్ర గోపా ఉపాధ్యక్షులు చెక్కిళ్ళ మధుసూదన్ గౌడ్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో ఎక్కువ సభ్యత్వం చేసి అన్ని జిల్లాలకు ఆదర్శంగా నిలవాలని కోరారు. అందరూ కలసి కట్టుగా పనిచేయాలని గుర్తు చేశారు.సుప్రీం కోర్ట్ న్యాయవాది ఈడా శేషగిరిరావు గౌడ్ మాట్లాడుతూ గోపా



కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టి ఎక్కువ మంది సభ్యులను చేర్పించి , సంఘాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని కోరారు . ఉపాధ్యక్షులు ముద్దగొని రామ్మోహన్ గౌడ్ ,ఖమ్మం గౌడ సంఘం నాయకులు అమర గాని వెంకన్న గౌడ్ , బోడపట్ల వెంకన్న గౌడ్ , తెలంగాణ గౌడ్ సంఘం జిల్లా అధ్యక్షులు కత్తి నెహ్రూ గౌడ్ , మల్లయ్య స్వామి గౌడ్ (ఏసీపీ )పోతాగాని కృష్ణారావు గౌడ్ , ఉడుగు శ్రీనివాసరావు గౌడ్ ,రాష్ట్ర గౌడ సంఘం ఉపాధ్యక్షులు చింతలపాటి వెంకటేశ్వరరావు గౌడ్ , పబ్బత్త శ్రీనివాసరావు గౌడ్ డిఈ , కందిమల్ల పద్మనాభరావు గౌడ్ , తోడేటి దుర్గాప్రసాద్ గౌడ్ , సింగం జనార్ధన్ గౌడ్ ,తిరుపతమ్మ గౌడ్ , సుజాత గౌడ్ , ఝాన్సీ గౌడ్ , శ్రీదేవి గౌడ్ , సురేందర్ గౌడ్ , రామకృష్ణ గౌడ్ , శరత్ గౌడ్ , మారగాని సుదర్శన్ గౌడ్ , వెంకటేశ్వర గౌడ్ , నాగేశ్వర గౌడ్ , టేకుమట్ల హుస్సేన్ గౌడ్ , యాదగిరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు .

# నేటి యువతే దేశానికి విలువైన సంపద...

- రక్తదానం మహోన్నత కార్యం అన్ని దానాల్లో కెల్లా గొప్పదానం రక్తదానం...
- మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు..








**కరీంనగర్ వెలుతురు మార్చి 28:**

యువత తలుచుకుంటే సాధించలేనిది ఏమీ లేదని, నేటి యువతే దేశానికి విలువైన సంపదని తాజా మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఒకటో డివిజన్ తీగల గుట్టపల్లి లో జరుగుతున్న ప్రత్యేక వేసవి జాతీయ సేవా పథకం శిబిరంలో భాగంగా శు క్రవారం రోజున సంవేదన 2 అంతర్జాతీయ రక్తదాన మహోత్సవశిబిర కార్యక్రమం మాజీ కార్పొరేటర్, నిఫా రాష్ట్ర సెక్రెటరీ కొలగాని శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మేయర్ యాదగిరిసునిల్ రావు ప్రోగ్రాంలో పాల్గొన్న ఎన్ఎస్ఎ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. యువత చేతిలోనే దేశ భవిష్యత్తు ఉందన్నారు. యువతలో అనంతశక్తి దాగి ఉందని, దేశ సంపద యువతే, దేశ శక్తి యువతే ,దేశ రక్షణ యువత అనే విషయాన్ని యువత అర్థం చేసుకోగలిగితే, దేన్నైనా సాధించవచ్చన్నారు . ప్రధానంగా యువత సమాజసేవ అలవాటు చేసుకోవాలన్నారు., సమాజ హితువును కోరి నేటి యువతకు స్ఫూర్తిదాయకంగా మారిన ఆనాటి భగత్ సింగ్ ,రాజ్ గురు, సుకుదేవుల అడుగుజాడల్లో నడిచి , వారి ఆదర్శాలను స్ఫూర్తిగా తీసుకొని ముందు సాగాలన్నారు. ప్రత్యేక శిబిరాల కార్యక్రమాలు సమాజానికి ఎంతో దోహదపడతాయని , అలాంటి కార్యక్రమాల ద్వారా గ్రామాలకు ఎంతో సేవ చేయవచ్చన్నారు . ముఖ్యంగా రక్తదానం మహోన్నత కార్యమని , అన్ని దానాల్లోకెల్లా రక్తదానం గొప్పదన్నారు. రాష్ట్ర అధ్యక్షులు యాదవరాజు మాట్లాడుతూ నేటి యువత దేశం కోసం ప్రాణాలర్పించిన ఫ్రీడమ్ ఫైటర్స్ ను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. దేశం కోసం , దేశ భవిష్యత్తు కోసం ఆలోచన చేసి పోరాటం చేసి అమరులైన ఎంతోమంది మహనీయులు ఉన్నారన్నారు. అనంతరం భగత్ సింగ్, రాజుగురు ,సుఖ దేవ్ యొక్క చిత్రపటాలకు పూలమాల వేసి రక్తదాన శిబిర కార్యక్రమాన్ని సునీల్ రావు ప్రారంభించారు. 150 పైగా మంది యువత రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేసి కరీంనగర్ స్థానిక సివిల్ హాస్పిటల్ కు అందించారు. ఇట్టి రక్తదాన శిబిరంలో పాల్గొన్న ప్రతి ఒక్కరిని సునీల్ రావు అభినందిస్తూ , ప్రశంస పత్రాలను అందజేశారు. అనంతరం మాజీ కార్పొరేటర్, నిఫా సెక్రెటరీ కొలగాని శ్రీనివాస్ ఆహ్వాన అతిథులందరికీ శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఇట్టి కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా ఎస్సార్ కళాశాల ప్రిన్సిపల్ రామకృష్ణ, ఎన్ఎస్-ఎస్ యూనిట్ వన్ టూ త్రీ ప్రోగ్రాం ఆఫీసర్స్ ఎలిజిబెత్ , పడాల తిరుపతి , శ్రీనివాస్ రెడ్డి లతోపాటు డాక్టర్ ఉషాఖండల్ , నీఫా కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గొల్లె తిరుపతి లు ఇట్టి ప్రోగ్రాంకు ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరయ్యారు.

# కరీంనగర్ ప్రజలకు తాగునీటి కష్టాలు ఎందుకు తీసుకు వస్తున్నారు..?

- ఇప్పుడే నీటి కష్టాలు మొదలైతే వేసవి వరకు తాగునీటిని ఎలా సరఫరా చేస్తారు...
- డ్యాం నుండి కిందికి నీటిని వదులుతూ డే బై డే తాగునీటిని అందిస్తూ ప్రజలను ఇబ్బంది పెడుతున్నారు..
- డేడ్ స్టోరేజ్ రాకముందే ఎస్సారెస్పీ నుండి నాలుగు టీఎంసీల నీటిని విడుదల చేయాలి..
- ప్రజలకు తాగు నీటి కష్టాలు తేవాలని కుట్రలు చేస్తే , బిజెపి చూస్తూ ఊరుకోదు..
- మీడియా సమావేశంలో బిజెపి నాయకులు తాజా మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు వ్యాఖ్యలు..



**కరీంనగర్ వెలుతురు మార్చి 28:**

లోయర్ మానేరు డ్యాం నుండి ప్రణాళిక లేకుండా నీటిని కిందికి విడిచి పెడుతూ , కరీంనగర్ పట్టణ ప్రజలకు తాగునీటి కష్టాలు తీసుకు వస్తున్నారని , ప్రస్తుతం డే బై డే నీటిని సరఫరా చేస్తే, రాబోయే కాలంలో తాగునీటిని సరఫరా చేస్తారా...? లేకపోతే ప్రజలను మంచినీళ్ల కోసం గోస పడేలా చేస్తారా...? అని బిజెపి నాయకులు , తాజా మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు ప్రశ్నించారు. శుక్రవారం సాయంత్రం కరీంనగర్లోని ఎస్ బి ఎస్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం లోయర్ మానేరు డ్యామ్ లో ఐదున్నర టీఎంసీల నీరు మాత్రమే ఉందని , అలాంటప్పుడు నీటిని కిందికి వదిలితే కరీంనగర్ ప్రజల తాగునీటి అవసరాలను ఎలా తీరుస్తారని ప్రశ్నించారు. ప్రస్తుతం ఉన్న నీటిలో రెండు టీఎంసీల వరకు సిల్ట్ ఉంటుందని అధికారులే చెబుతున్నారని, ఉన్న మూడు టీఎంసీలను పూర్తిగా కిందికి వదిలితే , డ్యామ్ లో నీళ్లు ఎక్కడుంటాయన్నారు. కనీసం తాగునీళ్లు ఇవ్వకుండా ప్రజలను ఇబ్బంది పెడతారా..? ఇదేమి కుట్ర...? ప్రజల మీద కాంగ్రెస్ ప్రభుత్వానికి అంత కోపం ఎందుకు...? 16 నెలల్లో కరీంనగర్ లో ఒక్క అభివృద్ధి పని చేపట్టలేదు., మీరు అభివృద్ధి చేయకపోయినా పర్వాలేదు , కనీసం ప్రజలకు తాగునీటిని సరఫరా చేయండి , ఇప్పటివరకు కరీంనగర్ ప్రజలు నీళ్ల కోసం ఇబ్బంది పడ్డ పరిస్థితులు లేవు., ప్రజలను, ముఖ్యంగా మహిళలను నీళ్ల కోసం ఇబ్బంది పెట్టే పరిస్థితి తీసుకురావద్దన్నారు. రాబోయే వేసవి కాలాన్ని దృష్టి లో ఉంచుకొని తాగునీటి అవసరాల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం, జిల్లా ఇన్చార్జి మంత్రి , మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్, జిల్లా కలెక్టర్, కమిషనర్లు ఇప్పటి నుంచే తగిన చర్యలు చేపట్టాలని, . వెంటనే ఎస్సారెస్పీనుండి నాలుగు టీఎంసీల నీటిని లోయర్ మన డ్యామ్ కు విడుదల చేయాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ప్రజలకు తాగునీటి కష్టాలు తేవాలని రాష్ట్ర ప్రభుత్వం కుట్రలు చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని బిజెపి ప్రజలకు అండగా నిలుస్తుందని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. ఇట్టి సమావేశంలో తాజా మాజీ కార్పొరేటర్లు కొలగని శ్రీనివాస్, దుర్శెట్టి అనుప్, చంద్రమౌళి , వంగల పవన్, బిజెపి నాయకులు కటకం లోకేష్, బొంతల కళ్యాణ్ చంద్ర, నాంపల్లి శ్రీనివాస్ ,పొన్నం మొండయ్య గౌడ్, కొలిపాక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన అధ్యక్షులను సన్మానించిన బిజెపి పట్టణ అధ్యక్షులు దార కళ్యాణి





**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 28**

భారతీయ జనతా పార్టీ బెల్లంపల్లి పట్టణ అధ్యక్షులు దార కళ్యాణి ఆధ్వర్యంలో న్యాయవాదుల సంఘం అధ్యక్షులుగా గెలుపొందిన అంకం శివ, వైస్ ప్రెసిడెంట్ గజం అనిల్ కుమార్, సంయుక్త కార్యదర్శి సిరిపల్లి సునీల్ కుమార్ కార్యనిర్వాహక సభ్యులు అడ్డూరి ప్రతాప్ లను సన్మానించిన అనంతరం ప్రధాన కార్యదర్శి చేను రవిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. అనంతరం వారుమాట్లాడుతూ న్యాయవ్యవస్థలో ఎన్నో కేసులు వచ్చినప్పటికీ ఏ ఒక్క అపరాధికి శిక్ష పడకుండా కాపాడుతున్నటువంటి న్యాయవాదులకు కృతజ్ఞతలు తెలియజేశారు.సమాజంలో న్యాయవాదులకు ఉన్నటువంటి ప్రత్యేక బాధ్యతలు గుర్తు చేస్తూ వారికి శు భాకాంక్షలు తెలియజేశారు. న్యాయవాదులు సమాజంలో ఒక కీలక పాత్ర పోషిస్తారు, న్యాయం, సమానత్వం,చట్టబద్ధమైన పాలనను నిర్ధారించడంలో సహాయపడతారు. న్యాయవాదుల ప్రాముఖ్యతను మరింతగా వివరిస్తూ న్యాయ సమానత్వం న్యాయవాదులు ప్రతి ఒక్కరికీ చట్టం ముందు సమానంగా ఉండాలని న్యాయం అందరికీ అందుబాటులో ఉండాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు సీనియర్ నాయకులు జిదుల రాములు, బెల్లంపల్లి నియోజక వర్గస్థాయి బిజెపి లీగల్ సెల్ కన్వీనర్ గోలి శ్రీనివాస్, ఎస్సీ మోర్చ కార్యదర్శి కళ్ళేపల్లి నవీన్, ఎస్సీ మోర్చా కార్యవర్గ సభ్యులు ఎరుకల నర్సింగ్,పట్టణ కార్యదర్శి సల్లం సుమలత, భూత్ అధ్యక్షుడు ఎర్రోజు శ్రీనివాస్, గౌడ్ షేక్ బాబా, కోదాటి కళావతి, చింతకింది లావణ్య, తోటపల్లి ఓం సాయి, గాదే సూర్య తేజ, కునిరాజుల అరవింద్, కార్యకర్తలు మరియు నాయకులు పాల్గొన్నారు

## ఏపీలో నామినేటెడ్ పదవుల జాతర

**అమరావతి, మార్చి28( వెలుతురు):**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నామినేటెడ్ పదవుల జాతర మొదలైంది. 47 మార్కెట్ కమిటీలకు సంబంధించి తెలుగు దేశం పార్టీ శుక్రవారం ఛైర్మన్లను ప్రకటించింది. 47 మార్కెట్ కమిటీలకు గానూ.. సభ్యులతో కలిపి 705 నామినేటెడ్ పదవులు భర్తీ చేయనుంది. ఇక, అభ్యర్థుల ఎంపికకు ప్రజాభిప్రాయ సేకరణ సైతం చేయనుంది. ప్రకటించిన 47 ఏఎంసీ ఛైర్మెన్ల పదవుల్లో 37 టిడిపి, 8 జనసేన, 2 బీజేపీ నాయకులకు దక్కాయి. టీడీపీ త్వరలోనే మిగిలిన మార్కెట్ కమిటీల ఛైర్మెన్లను ప్రకటించనుంది. టీడీపీ గత ఏడాది సెప్టెంబరులో నామినేటెడ్ పోస్టుల భర్తీకి శ్రీకారం చుట్టింది. మహానాడు కంతా అన్ని పదవులు భర్తీ చేయాలని తెలుగు దేశం పార్టీ అధిష్టానం భావిస్తోంది. ఈ క్రమంలో టీడీపీ నుంచి పెద్ద సంఖ్యలో ఆశావాహులు ప్రయత్నాలు మొదలుపెట్టారు. ఏకంగా 60 వేలకు పైగా దరఖాస్తులు వచ్చాయి. తొలి జాబితాలో 20 కార్పొరేషన్ల చైర్మన్లతోపాటు మొత్తం 99 మందికి అవకాశం కల్పించారు. రెండో జాబితాలో మొత్తం 59 మందికి అవకాశం కల్పించారు.

## విష్ణుప్రియకు కోర్టులో చుక్కెదురు

**హైదరాబాద్, మార్చి28( వెలుతురు):**



బెట్టింగ్ యాప్‌ల కేసులో నటి విష్ణుప్రియకు తెలంగాణ హైకోర్టులో ఎదురు దెబ్బ తగిలింది. మియాపూర్ పోలీసులు తనపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్ కొట్టేయాలంటూ ఆమె హైకోర్టులో ఇటీవల పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్‌ను శుక్రవారం తెలంగాణ హైకోర్టు విచారించింది. ఎఫ్ఐఆర్ కొట్టేసేందుకు.. అలాగే ఈ దర్యాప్తుపై స్టే విధించేందుకు హైకోర్టు నిరాకరించింది. అంతేకాకుండా..ఈ కేసులో పోలీసులకు సహకరించాలని విష్ణు ప్రియను హైకోర్టు ఆదేశించింది. అలాగే చట్ట ప్రకారం ముందుకు వెళ్లాలని పోలీసులకు హైకోర్టు స్పష్టం చేసింది. బెట్టింగ్ యాప్‌లపై ప్రచారం చేసిన పలువురు నటులు, ఇన్‌ఫ్లూయన్సర్లపై మియాపూర్‌తోపాటు పంజాగుట్ట పోలీసులు పలు కేసులు నమోదు చేసిన సంగతి తెలిసిందే. ఆ క్రమంలో వారిని పోలీస్ స్టేషన్‌కు పిలిపించి విచారిస్తున్నారు. ఈ నేపథ్యంలో ముందస్తుగా పలువురు హైకోర్టును ఆశ్రయిస్తున్నారు. బెయిల్ పొందేందుకు పిటిషన్లు దాఖలు చేస్తున్నారు.

## వల్లభనేని వంశీకి భారీషాక్

**అమరావతి, మార్చి28( వెలుతురు):**



వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి మరోసారి భారీ షాక్ తగిలింది. గన్నవరం టీడీపీ ఆఫీసుపై దాడి ఘటనలో ఫిర్యాదుదారుడు సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులో వంశీకి చుక్కెదురైంది. ఈ కేసులో వంశీ దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌ను విజయవాడ ఎస్సీ ఎస్టీ కోర్టు డిస్మిస్ చేసింది. ఈ సందర్భంగా న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులో ప్రాసిక్యూషన్ తరపు వాదనలను తాము పరిగణనలోకి తీసుకోలేదని తెలిపింది. అలాగే సత్య వర్ధన్ కిడ్నాప్ కేసులో ఐఓకు, ప్రాసిక్యూషన్ జాయింట్ డైరెక్టర్ న్యాయస్థానం షోకాజ్ నోటీసులు జారీ చేసింది. బెయిల్ పిటిషన్ వాదనల సందర్భంగా కోర్టును ధిక్కరించేలా వ్యవహరించారని ఎస్సీ ఎస్టీ కేసుల ప్రత్యేక న్యాయస్థానం వెల్లడించింది.

# రైతుల సమస్యల పరిష్కారం కోసం కలెక్టరేట్ ఎదుట సత్యాగ్రహ దీక్ష చేపట్టిన బిజెపి...

- ఎన్నికల ముందు కోతలు.. ఎన్నికల తర్వాత ఎగవేతలు...
- మోసాల పునాదిపై కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది...
- రుణమాఫీ పై ప్రభుత్వం శ్వేత పత్రంవిడుదలచేయాలి.
- ఎంతమంది రైతులకు రుణమాఫీ జరిగిందో ప్రభుత్వం చెప్పాలి...
- రుణమాఫీ 30 పైసలు ఇచ్చి, 70 పైసలు ఎగ్గొట్టారు...
- కుంటి సాకులతో కోతలు పెడుతున్నారు.. రైతులను గోసపెడుతున్నారు.
- రైతు భరోసా,వ్యవసాయ కూలీలకిస్తామన్న ఆత్మీయ భరోసా ఏమైంది..?
- రైతు బోనస్ ను బోగస్ ప్రక్రియగా మార్చారు...
- దీక్షలో బిజెపి నేతలు కొండపల్లి శ్రీధర్ రెడ్డి, గంగాడి కృష్ణారెడ్డి వ్యాఖ్యలు....





**కరీంనగర్ వెలుతురు మార్చి 28:**

రైతులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను పరిష్కరించాలని , రైతు రుణమాఫీ , ఫసల్ బీమా యోజన అమలు , రైతు భరోసా , అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు అన్నాడి రాజారెడ్డి ఆధ్వర్యంలో శు క్రవారం రోజున కరీంనగర్లోని కలెక్టరేట్ వద్ద సత్యాగ్రహ దీక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇట్టి దీక్షా కార్యక్రమానికిముఖ్యఅతిథిగా హాజరైన బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతులను నట్టేట ముంచిందన్నారు. ఎన్నికల ముందు వరంగల్ రైతు డిక్లరేషన్ పేరుతో అనేక హామీలు వాగ్దానాలు చేసిందన్నారు. ఎన్నికల ముందు కోతలు కోసిన రేవంత్ రెడ్డి , ఎన్నికల తర్వాత ఎగవేతల ను నమ్ముకొని , కుంటి సాకులతో రైతులకు ఇచ్చిన అన్ని హామీల్లో వాగ్దానాల్లో కోతలు పెడుతూ , రైతాంగాన్ని గోసపెడుతున్నారని మండిపడ్డారు. గత కెసిఆర్ ప్రభుత్వం రైతాంగాన్ని మోసం చేసినట్టే నేడు అంతకంటే దారుణంగా కాంగ్రెస్ సర్కార్ మోసం చేస్తుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 64 లక్షల మంది రైతులు పంట రుణాలు తీసుకుంటే , నేడు కాంగ్రెస్ ప్రభుత్వం 25 లక్షల మంది కూడా రుణమాఫీ చేయలేదన 70% మందికి ఎగ్గొట్టారని ఆరోపించారు. రైతులపై కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రేమ ఉంటే ఎంతమంది రైతులకు రుణమాఫీ జరిగిందో తెలియజేయాలని, ఈ విషయంపై శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇక రైతు భరోసా విషయంలో కూడా రైతాంగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్రంగా మోసం చేసిందన్నారు. ఎన్నికల ముందు రూ. 15వేలు ఇస్తామని , నేడు అధికారంలోకి వచ్చాక 12 వేలు ఇస్తామని మాట మార్చిందన్నారు. రైతు భరోసా నేటికీ చాలామంది రైతులకు రైతు పెట్టుబడి సాయం అందలేదని , కాలయాపనతో రైతులను తీవ్ర ఇబ్బంది గురిచేస్తుందన్నారు. అలాగే రైతు కూలీలకు 12 వేల ఆర్థిక సహాయం అందిస్తామని నేటికీ ఎంతమంది రైతు కూలీలకు సహాయం అందించారని వారు ఈ సందర్భంగా ప్రశ్నించారు. 14 పంటలకు బోనస్ ఇస్తామని కాంగ్రెస్ మేనిఫెస్టోలో మేల్కొని, నేడు కేవలం ఒక సన్న వడ్లకే బోనస్ ఇస్తామని , ఆ అంశాన్ని పూర్తిగా బోగస్ ప్రక్రియగా మార్చిందన్నారు. రైతులకు తక్షణం బోను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఎండలు మండిపోతుండడంతో, పంటలకు నీరు అందక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సరిగ్గా నీటిని విడుదల చేయలేని పరిస్థితులు ఏర్పడడంతో రైతుల పంటలు ఎండిపోయి, నష్టపోయే పరిస్థితులు వచ్చాయన్నారు. అకాల వర్షాలు , వడగండ్ల కారణంగా పంట నష్టపోయిన రైతులు కాంగ్రెస్ ప్రభుత్వానికి కనబడటం లేదా...? రైతులను ఆదుకునే ఉద్దేశం రాష్ట్ర ప్రభుత్వానికి లేకపోవడం శోచనీయమన్నారు. ముఖ్యంగా ఈ విషయంలో కేంద్రం ఇచ్చే సాయం రైతులకు అందకుండా రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకుంటుందన్నారు. ప్రకృతి వైపరీత్యాలతో పంట నష్టపోయిన రైతులను ఆదుకోవడానికి ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రంలో అమలు చేయడం లేదని తెలిపారు. రాష్ట్రంలో ఫసల్ బీమా యోజన లేదు, పంటల బీమా లేదు, రైతు బీమా అందడం లేదని పేర్కొన్నారు. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం క్వింటాలు ధాన్యానికి రూ.2320 కనీస మద్దతు ధర నిర్ణయించి రైతులకు అండగా నిలుస్తుంది, కానీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేయలేని దుస్థితిలో ఉందన్నారు . క్వింటాలుకు కనీస, మద్దతు ధరతో పాటు హమాలీ చార్జెస్, ట్రాన్స్పోర్ట్ చార్జెలు, ఐకెపి సెంటర్లు, రైతు సంఘాలు , మార్కెట్ యార్డులకు కమిషన్, గోడౌన్ చార్జీలు, ప్రభుత్వ అధికారులకు చార్జీలు, వడ్ల బస్తాలకు, గన్ని బ్యాగులకు, సూతిల్ దారానికి అయ్యే ప్రతి పైసా కేంద్రమే భరిస్తుందన్నారు. పంటను సక్రమంగా కొనుగోలు చేయాల్సిన అయినా రాష్ట్ర ప్రభుత్వం కొనుగోళ్ల సమయంలో అనేక ఆంక్షలు, కొర్రీలు పెడుతూ రైతాంగాన్ని తీవ్రంగా ఇబ్బంది పెడుతూ , నష్టపెడుతుందన్నారు. రైతుల సమస్యల ను పరిష్కరించడంలో రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం , నేటి కాంగ్రెస్ ప్రభుత్వ పాలనకు పెద్ద తేడా ఏమీ లేదని, దొందు దొందేనన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలు వాగ్దానాలన్నీ నెరవేర్చాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఆ సమస్యలు పరిష్కారమయ్యే వరకు రైతుల పక్షాన బిజెపి నిరంతర పోరాటం కొనసాగిస్తుందని వారు ఈ సందర్భంగా హెచ్చరించారు. ఉమ్మడి జిల్లా బిజెపి అధ్యక్షులు రెడ్డబోయిన గోపి, యాదగిరి , కర్ర సంజీవ రెడ్డి, బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కరివేద మహిపాల్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభక్క మాజీ మేయర్ సునీల్ రావు, డి శంకర్, రాష్ట్ర నాయకులు బాస సత్యనారాయణ, గుగ్గిలపు రమేష్, ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, కన్నెబోయిన ఓదెలు, బోయినపల్లి ప్రవీణ్ రావు, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు మాడ వెంకట రెడ్డి , బత్తుల లక్ష్మీ నారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వెంకట రెడ్డి ,ఎర్రబెల్లి సంపత్ రావు , బొంతల కళ్యాణ్ చంద్ర , బింగి కరుణాకర్, అలు వేలి సమ్మిరెడ్డి, చొప్పరి జయశ్రీ, మడుగురి సమ్మి రెడ్డి, దుర్శెట్టి సంపత్ , కటకం లోకేష్ , ఏన్నం ప్రకాష్, బల్బీర్ సింగ్, పుప్పాల రఘు, నాంపల్లి శ్రీనివాస్, ప్రవీణ్, మహేష్ , ఉప్పరపల్లి శ్రీనివాస్ తాజా మాజీ కార్పొరేటర్లు , మాజీ ప్రజా ప్రతినిధులు , మోర్చల బాధ్యులు, మండల అధ్యక్షులు , కార్యకర్తలు, నాయకుల తో పాటు రైతులు పాల్గొన్నారు.

# షెడ్యూల్డ్ కులముల, షెడ్యూల్ తెగల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

**రాష్ట్ర ఎస్.సి., ఎస్.టి. కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య**





**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 28**

జిల్లాలో ఎస్.సి., ఎస్.టి. సమస్యల పరిష్కారంపై అధికార యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపట్టాలని రాష్ట్ర ఎస్.సి., ఎస్.టి. కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. శు క్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశానికి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, కమీషన్ సభ్యులు రాంబాబునాయక్, కె. లక్ష్మినారాయణ, కుస్రం నీలాదేవి, రేణికుంట్ల ప్రవీణ్, జిల్ల శంకర్, డి.సి.పి. ఎ. భాస్కర్, జిల్లా అటవీ అధికారి శివ్ ఆశిష్ సింగ్ లతో కలిసి జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, కమిటీ సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎస్.సి., ఎస్.టి. కమీషన్ చైర్మన్ మాట్లాడుతూ జిల్లాలో నెలకొన్న ఎస్.సి., ఎస్.టి. సమస్యలను పరిష్కరించి బాధితులకు సత్వరమే న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పోలీసు శాఖ పరిధిలోని అట్రాసిటీ కేసులు కార్యచరణ ప్రకారంగా పరిష్కరించేందుకు కృషి చేయాలని, పాత కేసులను మే 31వ తేదీలోగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పోలీసు కేసులకు సంబంధించి కుల ధృవీకరణ పత్రాలను మంజూరు చేసేందుకు తహశిల్దార్లు ప్రత్యేక కార్యక్రమం చేపట్టి నిబంధనల మేరకు జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎస్.సి., ఎస్.టి.లకు సంబంధించి భూ సమస్యలపై అందిన దరఖాస్తులను ఏప్రిల్ 30వ తేదీ లోగా పరిష్కరించాలని తెలిపారు. జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం క్రింద చేపడుతున్న అభివృద్ధి పనులలో ఎస్.సి., ఎస్.టి. కూలీల సంఖ్య పెంపొందించి 100 శాతం పనిదినాలు కల్పించాలని, వేసవి దృష్ట్యా పని ప్రదేశాలలో త్రాగునీరు, నీడ, ఓ. ఆర్.ఎస్. ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని తెలిపారు. జిల్లాకు కేటాయించబడిన ఎస్.సి., ఎస్.టి. సబ్లన్ నిధులు ప్రక్కదారి పట్టకుండా జిల్లా అధికారులు పర్యవేక్షిస్తూ సమర్థవంతంగా వినియోగించబడి లబ్ధిదారులకు అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ శాఖలలో ఎస్.సి., ఎస్.టి. అధికారులు, ఉద్యోగులలో రోస్టర్ పాయింట్ ప్రకారం పదోన్నతులలో పారదర్శకంగా వ్యవహరించాలని తెలిపారు. జిల్లాలో పోలీసు శాఖ తరపున ఎస్.సి., ఎస్.టి. లు నమోదు చేసిన అట్రాసిటీ కేసుల వివరాలు, బాధితులకు జరిగిన న్యాయం, అందిన పరిహారం, జిల్లాలో ఎస్.సి., ఎస్.టి. లకు జరిగిన భూ పంపిణీ, భూ వివాదాలు, పోడు భూముల పరిష్కారం, గురుకులాలు, వసతి గృహాలలో చదువుతున్న ఎస్.సి., ఎస్.టి. విద్యార్థులకు కల్పిస్తున్న వసతులపై సమీక్షించారు. పోలీస్ స్టేషన్లో ఎస్.సి., ఎస్.టి. లకు నమోదు అవుతున్న అట్రాసిటీ కేసులపై సంబంధిత బాధితులకు సత్వరం న్యాయం చేయాలని, వారికి పరిహారం త్వరగా అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్.సి., ఎస్.టి. కమిషన్ దృష్టిలో వచ్చిన సమస్యలను త్వరగా పరిష్కరించే విధంగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. భూ సంబంధిత సమస్యలపై అందిన దరఖాస్తులను కనీసం 15 రోజులు, గరిష్టంగా 21 రోజుల లోపుగా పరిష్కరించేందుకు అధికారుల సమన్వయంతో చర్యలు చేపడుతున్నామని తెలిపారు. జిల్లాలోని కస్తూరిభా గాంధీ విద్యాలయాలు, గురుకుల, ఆశ్రమ, ఆదర్శ, ప్రభుత్వ పాఠశాలలలో 76 వేల 993 మంది మంది విద్యార్థులు విద్య అభ్యసిస్తుండగా 522 మంది ఎస్.సి., 221 మంది ఎస్.టి. ఉపాధ్యాయులు ఉన్నారని తెలిపారు.డి.ఎస్.సి. క్రింద 264 పోస్టులు భర్తీ చేయగా 58 మంది ఎస్.సి., 22 మంది ఎస్.టి. లను నియమించడం జరిగిందని తెలిపారు. జిల్లా ఉపాధి కల్పన శాఖ పరిధిలో 25 ఏజెన్సీలు ఉన్నాయని, ఎస్.సి., ఎస్.టి.లకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఎస్.సి., ఎస్.టి. కాలనీలలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు భూగర్భ జలాన్ని పెంపొందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. మెటీరియల్ కాంపోనెంట్ క్రింద 43 కోట్ల రూపాయలు మంజూరు కాగా 34 కోట్ల రూపాయలను వినియోగించడం జరిగిందని, ఉపాధిహామీ పథకంలో ఎస్.సి., ఎస్.టి.లకు పని దినాలు పెంచే విధంగా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. అటవీ శాఖ ద్వారా ఎస్.సి., ఎస్.టి.లకు సామాజిక వసతులు కల్పించడం జరుగుతుందని, వెదురు, టసార్ పట్టు తదితర పంటల ద్వారా లబ్ది పొందేలా చర్యలు తీసుకోవడంలో భాగంగా 4 లక్షల మొక్కలు సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు. ఆరోగ్యలక్ష్మి పథకం క్రింద జిల్లాలో 12 వేల 682 మంది ఎస్.సి.లు, 5 వేల 688 మంది ఎస్.టి.లు లబ్ది పొందడం జరుగుతుందని, దివ్యాంగులకు సహాయ ఉపకరణాలు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. మున్సిపాలిటీలలో పారిశుద్ధ్య విభాగంలో పని చేస్తున్న ఎస్.సి., ఎస్.టి. కార్మికులకు ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, ప్రతి నెల వేతనాలు సకాలంలో అందించడం జరుగుతుందని తెలిపారు. డి.సి.పి. మాట్లాడుతూ జిల్లాలో నమోదు అవుతున్న అట్రాసిటీ కేసులలో 60-70 శాతం మాత్రమే నిజమైనవి ఉంటున్నాయని, ఎస్.సి, ఎస్.టి. అట్రాసిటీ కేసులలో ఎఫ్.ఐ.ఆర్. నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. 2024 లో 86 కేసులు కాగా ఇందులో 56 కేసులను కోర్టుకు పంపించడం జరిగిందని, 2025లో 21 కేసులు నమోదు కాగా 1 కేసు చార్జ్ షీట్ చేయడం జరిగిందని, మిగతావి పరిశీలనలో ఉన్నాయని, కేసులలో సాక్షులను సమగ్రంగా విచారించడం జరుగుతుందని తెలిపారు. కేసులను త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అంతకుముందు సమీకృత కలెక్టరేట్ భవనానికి చేరుకున్న కమిషన్ చైర్మన్, సభ్యులకు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. అనంతరం కమిషన్ చైర్మన్ పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. సమావేశం అనంతరం కమీషన్ చైర్మన్, సభ్యులను జిల్లా కలెక్టర్ శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, పోలీసు శాఖ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సౌకర్యార్థం ఆర్.ఓ. ప్లాంట్

*- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్*

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 28**





జిల్లా కేంద్రంలోని రాజస్వ మండల అధికారి కార్యాలయంలో ప్రజల సౌకర్యార్థం ఆర్.ఓ. ప్లాంట్ ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని రాజస్వ మండల అధికారి కార్యాలయంలో ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాటర్ ఫిల్టర్ను మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాసరావు, ఆలయ ఫౌండేషన్ ప్రతినిధులు చిర్ర రాజు, పాంపాటి అనిల్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాజస్వ మండల అధికారి కార్యాలయానికి వివిధ పనుల నిమిత్తం ఎంతో మంది ప్రజలు వస్తుంటారని, వారి సౌకర్యార్థం దాదాపు 40 వేల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన వాటర్ ఫిల్టర్ 1 గంటకు 80 లీటర్ల నీటిని అందిస్తుందని తెలిపారు. కార్యాలయానికి, ప్రజల కొరకు ఆలయ ఫౌండేషన్ వారు వాటర్ ఫిల్టర్ అందించడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమం లో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వేసవి ఎండలతో తాగునీటి సరఫరాపై దృష్టి

● అధికారులతో సమీక్షించిన మంత్రి నారాయణ



**అమరావతి,మార్చి28( వెలుతురు):**

ఎండలు దంచికొడుతున్నాయి.. రికార్డుస్థాయిలో గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి.. దీంతో, సమ్మర్ యాక్షన్ ప్లాన్ పై ఫోకస్ పెట్టింది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం.. మరోవైపు.. మున్సిపాలిటీల్లో సమ్మర్ యాక్షన్ ప్లాన్ పై మంత్రి నారాయణ దృష్టిసారించారు.. తాగు నీటి ఎద్దడి రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులతో మంత్రి నారాయణ సమీక్ష సమావేశం నిర్వహించారు..వేసవిని దృష్టిలో పెట్టుకొని తాగునీటి ఎద్దడి లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి నారాయణ సూచించారు.. తాగు నీరు సరఫరాలో ఇబ్బందులు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని ఆదేశాలు జారీ చేశారు.. మున్సిపల్ శాఖ ఉన్నతాధికారులు, అన్ని మున్సిపాలిటీల కమిషనర్లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.. మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్, డైరెక్టర్ సంపత్ కుమార్, ఇంజినీర్ ఇన్ చీఫ్ మరియన్న తదితరులు పాల్గొన్నారు.. వారంలో మూడు సార్లు డ్రింకింగ్ వాటర్ సరఫరాపై సమీక్ష చేస్తానని వెల్లడించారు మంత్రి నారాయణ.. శివారు ప్రాంతాలకు కూడా అవసరమైన మేర డ్రింకింగ్ వాటర్ స్లపై చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు.. పారిశుధ్యం పైనా ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.. చెత్త పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు తొలగించాలని ఉన్నతాధికారులను ఆదేశించారు మంత్రి నారాయణ..

## యువకుడిని నరకిచంపిన యువతి తండ్రి

● ప్రేమ వ్యవహారంతోనే ఘటన



**పెద్దపల్లి, మార్చి28( వెలుతురు):**

పుట్టిన రోజే ఓ యువకుడిని యువతి తండ్రి గొడ్డలిలో అత్యంత దారుణంగా హత్య చేసిన సంఘటన జిల్లాలో కలకలం సృష్టించింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...ఎలిగేడు మండలం ముప్పిరితోట గ్రామానికి చెందిన పూరేళ్ల సాయికుమార్ గౌడ్ (17) వేరే సామాజిక వర్గానికి చెందిన యువతి ప్రేమిస్తున్నాడు. ఈ క్రమంలో సాయి తన పుట్టినరోజు వేడుకలు చేసుకుంటుండగా అక్కడకు వచ్చిన యువతి తండ్రి సాయిపై గొడ్డలితో వేటు వేశాడు. మొదట సాయి మెడపై అమ్మాయి తండ్రి వేటు వేయగా.. తీవ్రంగా గాయపడిన యువకుడు అక్కడిని నుంచి ప్రాణాలను కాపాడుకునేందుకు పరిగెత్తాడు. అయినప్పటికీ అతడిని వదలలేదు. సాయి కుమార్‌ను కాపాడటానికి స్నేహితులు కూడా వెనకే పరిగెత్తారు. కానీ బొడ్రాయి దగ్గర మళ్లీ వరుసగా సాయిపై గొడ్డలి పోట్లు పడ్డాయి. దీంతో యువకుడు అక్కడికక్కడే మృతిచెందాడు. సాయిని నరికిన వెంటనే నిందితుడు అక్కడి నుంచి పరారయ్యాడు. కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

## అభివృద్ధి తెలంగాణ కాస్త.. ఆత్మహత్యల తెలంగాణగా మారింది

● 15 నెలల్లోనే రాష్ట్రం దివాలా : కేటీఆర్



**వరంగల్, మార్చి28( వెలుతురు):**

నాటి బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందితే... 15 నెలలకాలంలోనే రాష్ట్రం దివాలా తీసిందని మాజీమంత్రి కేటీఆర్ విమర్శించారు. పదేండ్ల కేసీఆర్ పాలనలో సౌభాగ్యనంగరంగా ఉన్న హైదరాబాద్ కాంగ్రెస్ ఏలుబడిలో అభాగ్యనగరంగా మారిందన్నారు. హైడ్రా, మూసీ ప్రక్షాళన పేరుతో నగరంలో ఇండ్ల కొనుగోళ్లు తగ్గాయని విమర్శించారు. అమ్మకాలు జరగకపోవడంతో రియల్టర్లు ఆందోళనలో ఉన్నారని చెప్పారు. అన్నదాతలే కాదు అమాయక రియల్ వ్యాపారులు కూడా ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వచ్చిందన్నారు. కూల్చడం కాదు కట్టడం నేర్చుకోవాలని, అబద్ధాలు చెప్పడం కాదు అభివృద్ధి చేయడం నేర్చుకోవాలని కాంగ్రెస్ పాలకులకు చురకలంటించారు. పేదల ఇండ్ల పైకి బుల్డోజర్లు, పెద్దల ఆస్తులతో సెటిల్మెంట్లు. రియల్ ధమాల్.. ఇన్ఫ్రా సజీవ సమాధి, మూసీ, హైడ్రా పేరుతో మూటలు కడుతున్న కాంగ్రెస్ గద్దలన్నారు. హైదరాబాద్‌లో గత త్రైమాసికంలో 49 శాతం విక్రయాలు తగ్గాయని తెలిపారు. ఇంకా కాంగ్రెస్ పాలనలో ఎన్ని దారుణాలు చూడాలోనని ఆందోళన వ్యక్తంచేశారు.

## పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీయ హెూదా ఇవ్వలేం

● తేల్చిచెప్పిన కేంద్ర ప్రభుత్వం

**హైదరాబాద్, మార్చి28( వెలుతురు):**

పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం జాతీయ ప్రాజెక్టు ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వం వెనక్కు పంపింది. కృష్ణా నదీ జలాల వినియోగంపై రెండు రాష్ట్రాల మధ్య ప్రస్తుత వివాదం సుప్రీంకోర్టులో ఉందని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. కృష్ణా ట్రిబ్యునల్2 ఇందుకు సంబంధించిన విచారణ చేపడుతోందని కేంద్ర జలశక్తి శాఖ అధికారులు ప్రస్తావించారు. కోర్టు వివాదం నేపథ్యంలో ఈ ప్రాజెక్టు టెక్నో ఎకనామిక్ రిపోర్ట్‌ను పరిగణనలోకి తీసుకోవడం సాధ్యం కాదని కేంద్రజల్‌శక్తి శాఖ తేల్చిచెప్పింది. ఈ నేపథ్యంలో ప్రతిపాదనలు తెలంగాణ రాష్ట్రానికి తిరిగి పంపినట్లు లోక్‌సభలో కేంద్రం తెలిపింది. 2022 సెప్టెంబర్‌లో ప్రాజెక్టుకు జాతీయ హెూదా కల్పించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర జల సంఘానికి ప్రతిపాదనలు పంపిందని కేంద్ర ప్రభుత్వం గుర్తుచేసింది. 2024 డిసెంబర్‌లో ఈ ప్రతిపాదనలు తిప్పి పంపామని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. లోక్‌సభలో పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం జాతీయ ప్రాజెక్టు విషయంపై భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రశ్న అడిగారు. ఈ ప్రశ్నకు జలశక్తి శాఖ సహాయ మంత్రి రాజ్ భూషణ్ చౌదరి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు.

# రైజింగ్ లో రియల్ రంగం



**హైదరాబాద్, మార్చి 28, ( వెలుతురు)**

హైదరాబాద్ లో రియల్ ఎస్టేట్ దారుణంగా పడిపోయిందన్నది కేవలం ప్రచారం మాత్రమే. ధరలు ఏ మాత్రం తగ్గలేదు. కొనుగోళ్లు కొంత వరకూ తగ్గి ఉండవచ్చేమో కానీ, ఇతర నగరాలకంటే హైదరాబాద్ లో స్థిరపడాలనుకునే వారి సంఖ్య ఈరోజుకు కూడా ఎక్కువగా కనపడుతుంది. ఎందుకంటే అవుటర్ రింగ్ రోడ్డు దగ్గర, రీజనల్ రింగ్ రోడ్డు ప్రాంతంలోనూ భూముల ధరలు ఏమాత్రం తగ్గడం లేదన్నారు. ఇందుకు ఒక ఉదాహరణ చెప్పాలంటే తెల్లాపూర్ లో చదరపు గజం ధర ఎనభై వేల రూపాయలు పలుకుతుంది. నిజానికి రియల్ ఎస్టేట్ రంగం ఏ మాత్రం పడిపోయినా భూముల ధరలు పెరగవు.కనీసం స్థిరంగానైనా కొనసాగేవని రియల్ ఎస్టేట్ వ్యాపారులే చెబుతున్నారు.అయితే అంతర్జాతీయంగా జరుగుతున్న పరిణామాల ప్రభావం కొంత రియల్ ఎస్టేట్ పై పడిందని కొందరు అంగీకరిస్తున్నారు. అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ ఎన్నికయిన తర్వాత ఆయన తీసుకుంటున్న నిర్ణయాలు భారతీయ కుటుంబాలపై ఎక్కువగా ప్రభావం చూపాయి. దీంతో కొంత కొనుగోళ్లు ఈ ఏడాది జనవరి నెల నుంచి కొంత తగ్గింది వాస్తవమే అయినా పూర్తిగా పడిపోయాయన్నది అవాస్తవమని, కేవలం బీఆర్ఎస్ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారు తప్పించి ఇంకా ధరలు భవిష్యత్ లో పెరుగుతున్నాయని తెలిపారు. ఇక ఫ్యూచర్ సిటీ సమీపంలోనూ ఇటీవల భూముల ధరలకు రెక్కలు వచ్చాయని, అక్కడ ఎకరం పొలం ధర యాభై లక్షల రూపాయల నుంచి కోటి రూపాయల వరకూ పలుకుతుందని తెలిపారు. ఇతర రాష్ట్రాల రాజధానుల కల్లా హైదరాబాద్ నగరంలో రియల్ ఎస్టేట్ రంగం నిత్యం రైజింగ్ లోనే ఉందని రియల్ ఎస్టేట్ రంగ నిపుణులు చెబుతున్నారు. బెంగళూరు నగరంలో కనీసం యాభై లక్షలకు డబుల్ బెడ్ రూం కొనలేని పరిస్థితి ఉందని, అక్కడి ట్రాఫిక్ తో పాటు తాగునీటి ఇబ్బందులు, భూగర్భజలాలు ఎండిపోవడం, వర్షాకాలంలో మునిగిపోవడం వంటివి హైదరాబాద్ లో లేని కారణంగా ఎక్కువ మంది స్థిరాస్థిపై పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నారు. అదే సమయంలో చెన్నై లాంటి నగరంలోని వాతావరణం కూడా సహకరించకపోవడంతో ఇప్పటికీ రియల్ ధరలు ఏమాత్రం తగ్గలేదని బిజినెస్ నిపుణులు చెబుతున్నారు. ఎప్పటికప్పుడు కొత్త వెంచర్లు పుట్టుకొస్తుండటమే ఇందుకు ఉదాహరణ అని అంటున్నారు. ఈ రెండు నగరాలు పరిధికి మించి విస్తరించడం కూడా హైదరాబాద్ లో కొనుగోళ్లు పెరగడానికి కారణంగా చెబుతున్నారు. అయితే హైడ్రా వచ్చిన తొలినాళ్లలో కొంత రియల్ ఎస్టేట్ రంగం దెబ్బతిన్న మాట వాస్తవమే అయినప్పటికీ ఇప్పుడు అన్నీ సరిచూసుకుని, న్యాయవాదులతో సరి చూపించుకుని కొనుగోలు చేసేవారి సంఖ్య ఎక్కువగా కనపడుతుందని తెలిపారు. మరోవైపు ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి భూముల విలువ పెరుగుతుందని మంత్రి చెప్పిన తర్వాత గత రెండు రోజుల నుంచి రిజిస్ట్రేషన్ల సంఖ్య కూడా ఎక్కువగా కనిపిస్తుందని తెలిపారు. గతంలో ఎన్ఆర్ఐలు కొంత ఇక్కడ ఆస్తులు కొనుగోలు చేసేందుకు వెనుకంజ వేసినా తర్వాత తిరిగి గత రెండు నెలల నుంచి పుంజుకోవడంతో రియల్ ఎస్టేట్ రంగం మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లుతుందని, అయితే అన్ని సదుపాయలను, న్యాయపరంగా చిక్కులు ఏమీ లేవని తెలుసుకున్న తర్వాత మాత్రమే కొనుగోలు చేస్తున్నందున కొంత ఆలస్యమవుతుందని రియల్ రంగ నిపుణులు అంటున్నారు. 9 ప్లాట్ల వేలం రద్దు హైదరాబాద్ కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు వేలం వేసిన ప్లాట్ల వ్యవహారం మళ్లీ మొదటికి వచ్చింది. ప్లాట్లు వేలంలో సొంతం చేసుకున్న కొందరు డబ్బులు కట్టకపోవడంతో వేలం రద్దు చేయాలని హౌసింగ్ బోర్డు తాజాగా డిసైడ్ అయింది. గతేడాది డిసెంబరులో కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు పరిధిలో మిగిలిన ప్లాట్లను వేలం వేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. మొత్తం 72 ప్లాట్లను వేలం వేయాలని అనుకున్నారు. కానీ కొన్ని కారణాల వల్ల 44 ప్లాట్లకు మాత్రమే వేలం వేశారు. వాటిలో కేవలం 19 ప్లాట్లు మాత్రమే అమ్ముడుపోయాయి.పశ్చిమ జోన్‌లో మ్మొత్తం 12 ప్లాట్లు అమ్ముడుపోగా.. వాటిలో 9 ప్లాట్ల వేలం రద్దు చేయాలని అధికారులు తాజాగా నిర్ణయించారు. రూల్స్ ప్రకారం.. వేలంలో ప్లాటు దక్కించుకున్న వారు అయిదు రోజుల్లో 25 శాతం డబ్బు చెల్లించాల్సి ఉంటుంది. మిగిలిన డబ్బు రిజిస్ట్రేషన్ సమయంలో చెల్లించాలి. కానీ ముగ్గురు మాత్రమే పూర్తి డబ్బును చెల్లించారు. మిగిలిన వారు కొంత డబ్బు కట్టి వేలంలో పాల్గొన్నారు. ప్రస్తుతం వేలంపై తెలంగాణ హైకోర్టులో కేసు నడుస్తోంది. కోర్టు తీర్పు వచ్చాక రిజిస్ట్రేషన్ చేయాలని అధికారులు అనుకుంటున్నారు. వేలం జరిగి రెండు నెలలు అయినా.. 9 మంది 25 శాతం కూడా డబ్బు కట్టలేదు. అందుకే ఆ ప్లాట్ల వేలం రద్దు చేయాలని తాజాగా నిర్ణయించారు. డబ్బులు చెల్లించిన వారికి నోటీసులు పంపిస్తున్నట్లు అధికారులు తెలిపారు. నోటీసులు జారీ చేసే ప్రక్రియ మొదలుపెట్టినట్లు తెలిపారు.ప్లాట్ల వేలంపై వివాదం.. అయితే, హౌసింగ్ బోర్డు ప్లాట్ల వేలంపై వివాదాలు నెలకొన్నాయి. గతేడాది వేలంపాట జరగ్గా.. ఫేజ్-15 నివాసితులు వ్యతిరేకించారు. వారు ప్లాట్ల వేలాన్ని నిలిపివేయాలని తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. వేలం వేసిన భూమిలో కొంత భాగాన్ని రోడ్డు విస్తరణ కోసం కేటాయించారని.. నిబంధనలను ఉల్లంఘించి ప్లాట్లను విక్రయిస్తున్నారని పిటిషనర్లు హైకోర్టును ఆశ్రయించారు. మొదట 80 నుండి 100 అడుగులకు రహదారిని విస్తరించాలని అనుకున్నా ప్రతిపాదిత రహదారిలోని 10 అడుగులను అమ్మకానికి పెట్టారని పేర్కొన్నారు. దీనిపై ప్రస్తుతం హైకోర్టులో కేసు నడుస్తోంది. ఈ కేసు పూర్తయిన తర్వాత ప్లాట్లు దక్కించుకున్నవారికి రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేస్తామని ప్రభుత్వం చెబుతోంది.

# కేబినెట్‌కు ఎస్సీ వర్గీకరణ గండం...

**హైదరాబాద్, మార్చి 28, ( వెలుతురు)**



తెలంగాణ క్యాబినెట్ విస్తరణకు కాంగ్రెస్ అధిష్ఠానం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఎవరెవరికి బెర్తులు దక్కబోతున్నాయో పేర్లు కూడా ప్రకటిస్తారంటూ ప్రచారం జరుగుతోన్న వేళ క్లైమాక్స్‌లో ట్విస్ట్ రేంజ్‌లో..హస్తం పార్టీలో మాల, మాదిగల పంచాయితీ షురూ అయింది. ఇప్పటికే మాలలకు పలు పదవులు ఇచ్చారని, మళ్లీ వారికే ఇస్తామంటే ఎలా అంటూ అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు మాదిగ వర్గం ఎమ్మెల్యేలు. తమ వర్గానికి కూడా అవకాశం ఇవ్వాలంటూ ప్రయత్నాలను ముమ్మరం చేస్తున్నట్టు తెలుస్తోంది.ఈ క్రమంలో పలువురు మాదిగ వర్గం ఎమ్మెల్యేలు అధిష్ఠానం పెద్దల దగ్గర విన్నవించేందుకు ఢిల్లీకి వెళ్తున్నట్లు టాక్. ఇప్పటికే ఏఐసీసీ చీఫ్ మల్లిఖార్జున ఖర్గే, ఏఐసీసీ అగ్రనేతలు రాహుల్, కేసీ వేణుగోపాల్‌తో పాటు రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్‌కు లేఖ రాశారు కాంగ్రెస్ ఎస్సీ ఎమ్మెల్యేలు. అడ్లూరి లక్ష్మణ్, కవ్వంపల్లి సత్యనారాయణ, వేముల వీరేశం, మందుల సామేలు, కాలే యాదయ్య లాంటి శాసనసభ్యులు..క్యాబినెట్‌లో మాదిగలకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు.కాంగ్రెస్‌లో మాల సామాజిక వర్గానికి పదవులు ఎక్కువగా ఇచ్చారనే చర్చ ఉన్న నేపథ్యంలో వారికి ఇంకా ఎన్ని పదవులు ఇస్తారని మాదిగ ఎమ్మెల్యేలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే ఆ వర్గానికి ఓ మంత్రి పదవి స్పీకర్ పోస్ట్ ఇచ్చారని..ఎస్సీ కోటాలో మూడు లోక్‌సభ సీట్లు ఉంటే రెండు మాలలకే ఇచ్చారని అభ్యంతరం తెలుపుతున్నారు.అంతేకాదు.. లేటెస్ట్‌గా ఎమ్మెల్సీ కోటా ఎమ్మెల్సీల్లోనూ మాల వర్గానికే అవకాశం ఇచ్చారని ..ఈసారి తమకు కచ్చితంగా క్యాబినెట్‌లో చోటు కల్పించాలని కోరుతున్నారట. అయితే చెన్నూరు ఎమ్మెల్యే వివేక్‌కు మంత్రివర్గంలో చోటు కల్పిస్తారన్న ప్రచారం జరుగుతుండటంతోనే మాదిగ ఎమ్మెల్యేలు అలర్ట్ అయినట్లు తెలుస్తోంది. ఒకే కుటుంబంలో రెండు ఎమ్మెల్యే పదవులు, ఒక ఎంపీ పదవి ఇవ్వడమే కాక మళ్లీ మంత్రి పదవి ఇస్తే ప్రజలకు, పార్టీ క్యాడర్‌కు తప్పుడు సంకేతాలు వెళ్తాయని అంటున్నారట మాదిగ వర్గం ఎమ్మెల్యేలు.అయితే మొన్నటి వరకు మాల, మాదిగల మధ్య వర్గీకరణ గొడవ నడిచింది. ఈ నేపథ్యంలో మాదిగలు లక్ష డప్పులతో నిరసన తెలిపేందుకు ప్లాన్ చేశారు. అంతలోపే మాలల సభలు నిర్వహించారు వివేక్. ఆయనలా సభలు పెట్టడం..మాదిగ వర్గం ప్రజా ప్రతినిధులకు నచ్చలేదు. అదే టైమ్‌లో కాంగ్రెస్ పార్టీలో మాల వర్సెస్ మాదిగా పంచాయితీ పీక్ లెవల్‌కు చేరింది.ఒకానొక టైమ్‌లో వివేక్ టార్గెట్‌గా పలువురు మాదిగ వర్గానికి చెందిన నేతలు విమర్శల దాడి చేశారు. ఆ తర్వాత తెలంగాణ సర్కార్ ఎస్సీ వర్గీకరణకు ఓకే చెప్పడంతో వివాదం ముగిసిందనుకున్నారు. ఇంతలోనే మంత్రివర్గ విస్తరణ జరగబోతోందన్న ప్రచారంతో పాటు..ఎమ్మెల్యే వివేక్ పేరు మంత్రి పదవి రేసులో తెరమీదకు రావడంతో మాదిగ వర్గం ఎమ్మెల్యేలు గళమెత్తడం చర్చనీయాంశంగా మారింది.ఇక మాల, మాదిగ పంచాయితీ ఇలా ఉంటే..మైనార్టీ కోటా కింద మంత్రివర్గంలో ఓ బెర్త్ కల్పించాలని భావిస్తున్నారట. ఎమ్మెల్సీ అమీర్ అలీ ఖాన్‌కు అవకాశం ఇవ్వాలని అనుకుంటున్నారట. అయితే అమీర్ అలీ ఖాన్‌కు ఎంఐఎం చీఫ్ అసదుద్దీన్‌తో సఖ్యత లేదని..అమీర్‌కు మంత్రి పదవి ఇస్తామంటే అసద్ అభ్యంతరం తెలుపుతున్నారని ప్రచారం జరుగుతోంది. దీంతో ఎంఐఎంతో గ్యాప్ పెంచుకోవడం ఎందుకని..మైనార్టీ కోటాలో క్యాబినెట్‌లోకి ఇప్పుడు ఎవరినీ తీసుకోవద్దని భావిస్తున్నారట సీఎం రేవంత్.మైనార్టీ కోటాలో అజారుద్దీన్‌తో పాటు నాంపల్లి నేత ఫిరోజ్ ఖాన్ పేర్లు వినిపిస్తున్నా..ఫిరోజ్‌ఖాన్ అంటే కూడా అసద్‌కు పొసగదు. ఇక అజారుద్దీన్‌ను మంత్రివర్గంలోకి తీసుకోవాలంటే ఆయనను ఎమ్మెల్సీ చేయాల్సి ఉంటుంది. ఇదంతా అయ్యే పని కాదని..ప్రస్తుతానికి మైనార్టీ కోటా మ్యాటర్ పక్కాకు పెట్టాలని అనుకుంటున్నారట. దాంతో మైనార్టీ వర్గం నేతల నుంచి అసంతృప్తి, అభ్యంతరాలు వ్యక్తం అవుతున్నట్లు తెలుస్తోంది.ఆల్మోస్ట్ కంప్లీట్ అయిపోయిందనుకున్న క్యాబినెట్ విస్తరణ.. ఈ రెండు వర్గాల అభ్యంతరాలతో మళ్లీ మొదటికి వస్తుందా అనే చర్చ జరుగుతోంది. మైనార్టీ కోటాలో ఎవరినీ తీసుకోకపోయినా..లేక వివేక్‌కు లాస్ట్ మినిట్‌లో మినిస్ట్రీ మిస్ అయినా..అసంతృప్తి తప్పదని అంచనా వేస్తున్నారట. క్యాబినెట్ విస్తరణ ఎపిసోడ్ క్లైమాక్స్‌కు చేరిన వేళ వస్తున్న అభ్యంతరాలను..కాంగ్రెస్ పెద్దలు, అధిష్టానం ఎలా సెట్ చేస్తారో చూడాలి మరి.

## అమెరికా, భారత్ మధ్య చర్చలు

**న్యూఢిల్లీ, మార్చి 28, ( వెలుతురు)**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన పరస్పర సుంకాలు ఏప్రిల్ 2 నుంచి అమల్లోకి రానున్న నేపథ్యంలో, భారత్- అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందంపై చర్చలు బుధవారం దిల్లీలో ప్రారంభమయ్యాయి. ఈ చర్చల్లో అమెరికా ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. భారత్‌ను చైనా, కెనడా, మెక్సికోలతో పోల్చి చూడబోమని యూఎస్ స్పష్టం చేసింది. ఈ దేశాలతో కరెన్సీ అవకతవకలు, అక్రమ వలసలు, భద్రతా సమస్యలు ఉన్నప్పటికీ, భారత్‌తో కేవలం సుంకాల సమస్య మాత్రమే ఉందని పేర్కొంది. ఈ సమస్యను ఇరు దేశాలు సామరస్యపూర్వకంగా పరిష్కరించుకోవాలని భావిస్తున్నాయి. ఈ చర్చల కోసం వాషింగ్టన్‌వాణిజ్య అధికారి బ్రెండన్ లించ్ తన బృందంతో భారత్‌కు చేరుకున్నారు. శుక్రవారం నాటికి ఇరు దేశాలు ఒక ఒప్పందానికి చేరుకునే అవకాశం ఉంది. ఈ ఒప్పందం రెండు దేశాలకు సంతృప్తికరంగా ఉంటుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఇదే సమయంలో, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఏప్రిల్‌లో వాషింగ్టన్‌కు



పర్యటించనున్నారు. ఈ పర్యటనలో సుంకాలు, వాణిజ్యం, ఆర్థిక సంబంధాల బలోపేతంపై చర్చలు జరగనున్నాయి.ట్రంప్ రెండోసారి అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి, మిత్ర దేశాలు, శత్రు దేశాలతో సంబంధం లేకుండా సుంకాలు విధిస్తున్నారు. భారత్ తమ వస్తువులపై భారీ సుంకాలు విధిస్తోందని ఆరోపిస్తూ, ఏప్రిల్(%ూజూతీఱశ్రీ%) నుంచి ప్రతీకార సుంకాలు అమలు చేయనున్నట్లు ప్రకటించారు. ఈ నేపథ్యంలో కేంద్ర వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్‌ఇటీవల అమెరికా పర్యటనలో యూఎస్ వాణిజ్య ప్రతినిధులతో చర్చలు జరిపారు. సుంకాల తగ్గింపు, ద్వైపాక్షిక వాణిజ్యాన్ని మెరుగుపరచడంపై దృష్టి సారించారుప్రధాని నరేంద్ర మోదీ ఇటీవలి అమెరికా పర్యటనలో ట్రంప్‌తో దౌత్య, వాణిజ్య, రక్షణ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ట్రంప్, సుంకాల విషయంలో ఎవరికీ మినహాయింపు లేదని, భారత్ అమెరికా దిగుమతులపై అధిక పన్నులు విధిస్తోందని, ఇకపై తాము కూడా అదే విధంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు. ఈ చర్చలు ఇరు దేశాల మధ్య వాణిజ్య సంబంధాలను మరింత బలోపేతం చేసే దిశగా అడుగులు వేస్తున్నాయి.

## పూరీ జగన్నాథ్‌ను రిజెక్ట్ చేసిన హీరోయిన్

### ఆ తర్వాత సినిమాల కోసం ఎదురుచూపులు

టాలీవుడ్ ఇండస్ట్రీలో డేరింగ్ అండ్ డాషింగ్ డైరెక్టర్ అంటే ఠక్కున గుర్తొచ్చే పేరు పూరి జగన్నాథ్. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన బద్రి సినిమాతో సినీరంగంలోకి అడుగుపెట్టారు. 2006లో మహేష్ బాబు నటించిన పోకిరి సినిమాతో బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టించారు. తెలుగులో ఎన్నో సూపర్ హిట్ చిత్రాలను రూపొందించి.. హీరోయిజం అంటే సరికొత్త అర్థం చెప్పారు. పూరి సినిమాలకు యూత్ లో మంచి క్రేజ్ ఉంటుంది. పూరి జగన్నాథ్ సినిమాల కోసం అభిమానులు, యూత్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తుంటారు. అలాంటి టాప్ డైరెక్టర్ సినిమాలో అవకాశం వస్తే నటించాలని ఎంతో మంది ఆర్టిస్టుల కల. కానీ ఓ హీరోయిన్ మాత్రం పూరి జగన్నాథ్ సినిమా నుంచి ఆఫర్ రిజెక్ట్ చేసిందట. మోడలింగ్ రోజుల్లో ఇండస్ట్రీ గురించి ఏమి తెలియదని.. అప్పుడే పూరి జగన్నాథ్ సినిమాలో ఛాన్స్ వచ్చిందని కానీ ఆ ప్రాజెక్ట్ చేయడానికి ఒప్పుకోలేదని చెప్పుకొచ్చింది. ఇంతకీ ఆమె ఎవరో తెలుసా.. తనే హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్. తెలుగు చిత్రపరిశ్రమలో ఒకప్పుడు టాప్ హీరోయిన్ ఆమె. స్టార్ హీరోల సరసన ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించి తనకంటూ మంచి గుర్తింపు తెచ్చుకుంది. పెళ్లి తర్వాత సైతం కెరీర్ లో రాణిస్తుంది రకుల్. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న రకుల్.. కెరీర్ ఆరంభం, పెళ్లి గురించి ఆసక్తికర విషయాలను పంచుకుంది. కాలేజీలో చదువుకుంటున్న రోజుల్లోనే మోడలింగ్ చేశానని.. ఆ సమయంలో తన ఫోటోస్ చూసి కన్నడ సినిమా నుంచి ఆఫర్ వచ్చిందని.. అప్పట్లో తనకు సౌత్ ఇండస్ట్రీ గురించి అంతగా తెలియదని చెప్పుకొచ్చింది. ఆ సినిమా వాళ్లు తన తండ్రికి ఫోన్ చేసి మాట్లాడటంతో గిల్లి సినిమాలో నటించానని.. సినిమా షూటింగ్ వల్ల చదువులో సమస్యలు వచ్చాయని.. ఫస్ట్ మూవీతోనే నటనకు మంచి గుర్తింపు వచ్చిందని చెప్పుకొచ్చింది. ఆ తర్వాత తనకు పూరి జగన్నాథ్ నుంచి కాల్ వచ్చిందని.. దాదాపు 70 రోజులు డేట్స్ అడిగారని.. అందుకు తాను అంగీకరించలేదని తెలిపింది. కాలేజీ ఉందని.. కావాలంటే నాలుగు రోజులు ఇస్తానని చెప్పిందట. సినిమాల్లో ఎన్ని రోజులు వర్క్ ఉంటుందనేది తనకు అప్పట్లో తెలియదని.. ఆయన తన ఇబ్బందిని అర్థం చేసుకున్నారని తెలిపింది. ఆ సమయంలో ఎన్నో ఆఫర్స్ వదులుకున్నట్లు చెప్పుకొచ్చింది.








## రేసు నుంచి సల్మాన్‌ఖాన్ అవుట్

### అట్లీతో అల్లుఅర్జున్ సినిమా

అట్లీతో ఇప్పట్లో మూవీ చేయడం లేదని స్పష్టం చేశారు. అది భారీ బడ్జెట్ సినిమా అని అందుకే ప్రస్తుతానికి వాయిదా వేస్తున్నామని చెప్పారు. కానీ భవిష్యత్తులో కచ్చితంగా అట్లీతో సినిమా ఉంటుందని అన్నారు. సల్మాన్ ఖాన్ ప్రకటనతో బన్నీ అభిమానుల్లో కొత్త చర్చ మొదలైంది. సల్మాన్ ఖాన్ తో ప్రస్తుతం సినిమా లేనందున అట్లీ అల్లు అర్జున్ కాంబోలో సినిమా సెట్స్ పైకి వెళ్తుందన్న ఊహాగానాలు వినిపిస్తున్నాయి. నిజానికి బన్నీ పుష్ప తర్వాత త్రివిక్రమ్‌తో సినిమా చేయాల్సి ఉంది. అయితే అది భారీ బడ్జెట్ మైథలాజికల్ మూవీ కావడంతో మూవీ పట్టాలెక్కేందుకు ఇంకా టైం పట్టే ఛాన్సుంది. ఈ గ్యాప్‌లో అట్లీతో మూవీ చేయాలని అల్లు అర్జున్ భావిస్తున్నట్లు సమాచారం. అట్లీ, అల్లు అర్జున్ కాంబోలో తెరకెక్కనున్న సినిమాకు ఇప్పటికే కథ ఓకే అయిందని, త్వరలోనే అఫీషియల్ అనౌన్స్ మెంట్ ఉండే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ఉగాది రోజున దీనికి సంబంధించి క్లారిటీ వచ్చే ఛాన్సుంది. ఒకవేళ వీరిద్దరి కాంబోలో సినిమా వస్తే పాన్ ఇండియా రేంజ్ లో మరో హిట్ పక్కా అని బన్నీ ఫ్యాన్స్ అంటున్నారు.




## వెంకటేశ్‌తో హరీశంకర్ సినిమా

ఇటీవల విడుదలైన 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాతో బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సాధించాడు టాలీవుడ్ స్టార్ హీరో విక్టరీ వెంకటేష్. దర్శకుడు అనిల్ రావిపూడి రూపొందించిన ఈ చిత్రం పూర్తి కామెడీ ఎంటర్‌టైనర్‌గా ప్రేక్షకులను ఆకర్షించడంలో విజయవంతమైంది. ఈ సినిమా ద్వారా వెంకటేష్ తన కెరీర్‌లో అతిపెద్ద బ్లాక్‌బస్టర్‌ను తన ఖాతాలో వేసుకున్నాడు. దాదాపు రూ.300 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టాడు. అయితే ఈ సినిమా విజయంతో ఉత్సాహంగా ఉన్న ఈ స్టార్ హీరో, తన తదుపరి చిత్రాన్ని సిద్ధం చేసే పనిలో నిమగ్నమైనట్లు తెలుస్తోంది. ప్రస్తుతం వెంకటేష్ వివిధ దర్శకుల నుంచి కథలు వినడంలో బిజీగా ఉన్నాడని సమాచారం. ఈ సందర్భంలోనే ప్రముఖ దర్శకుడు హరీష్ శంకర్ కూడా ఓ కథను వెంకటేష్‌కు వినిపించినట్లు తెలుస్తోంది. ఈ కథ వెంకీకి నచ్చడమే కాకుండా, నిర్మాత సురేష్ బాబు కూడా దీన్ని ఆమోదించినట్లు వార్తలు వస్తున్నాయి. సినీ వర్గాల్లో ఈ ప్రాజెక్ట్‌ను వెంకటేష్ ఖరారు చేసినట్లు చర్చలు జరుగుతున్నాయి. ఈ చిత్రం వెంకటేష్ కెరీర్‌లో 77వ సినిమాగా రానున్నట్లు సమాచారం. త్వరలోనే ఈ సినిమాను అధికారికంగా ప్రకటించే అవకాశం ఉందని సినీ సర్కిల్స్‌లో టాక్ నడుస్తోంది. సుబ్రహ్మణ్యం ఫర్ సేల్ సినిమా తర్వాత హరీశ్ శంకర్‌కి అసలు హిట్ లేదన్న విషయం తెలిసిందే. దువ్వాడ జగన్నాథం సినిమా కలెక్షన్స్ సాధించిన కూడా ఫ్లాప్‌గా నిలిచింది. ఇక రీసెంట్‌గా మిస్టర్ బచ్చన్ అంటూ వచ్చి డిజాస్టర్‌ను అందుకున్నాడు. దీంతో ఎలాగైన హిట్ కొట్టాలనే కసి మీదా ఉన్న హరీశ్ శంకర్ ప్రస్తుతం వెంకీమామ కోసం సాలిడ్ కథ రెడీ చేసినట్లు తెలుస్తుంది.

## రూ.700 కోట్ల బడ్జెట్‌తో హృతిక్‌రోషన్ సినిమా

బాలీవుడ్ స్టార్ నటుడు హృతిక్ రోషన్ మెగాఫోన్ పడుతున్నాడు. ఈ విషయాన్ని అతడి తండ్రి రాకేష్ రోషన్ ఎక్స్ వేదికగా పంచుకున్నాడు. హృతిక్ రోషన్ హీరోగా నటించిన సూపర్ హీరో చిత్రం క్రిష్ ఎంత పెద్ద హిట్టయిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అప్పటివరకు హాలీవుడ్ సూపర్ హీరోలు మాత్రమే తెలిసిన ప్రేక్షకులకు ఇండియన్ సూపర్ హీరోగా హృతిక్ రోషన్ అలరించాడు. కోయి మిల్ గయా, క్రిష్, క్రిష్ 3 సినిమాలు రాగా బ్లాక్ బస్టర్ అందుకున్నాయి. ఇప్పుడు ఇదే ఫ్రాంచైజీ నుంచి క్రిష్ 4 రాబోతుంది. మొదటి మూడు పార్టులకు హృతిక్ రోషన్ తండ్రి రాకేష్ రోషన్ దర్శకత్వం వహించగా.. తాజాగా వచ్చే క్రిష్ 4తో హృతిక్ మెగాఫోన్ పట్టబోతున్నాడు. ఈ విషయాన్ని తెలుపుతూ.. హృతిక్ తండ్రి రాకేష్ రోషన్ ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టాడు. దుగ్గూ (హృతిక్ రోషన్) 25 సంవత్సరాల క్రితం నిన్ను నటుడిగా పరిచయం చేశాను. ఇప్పుడు 25 ఏళ్ల తర్వాత ఆదిత్య చోప్రా నేను కలిసి దర్శకుడిగా ఇండస్ట్రీకి పరిచయం చేయబోతున్నాం. దర్శకుడిగా నీ ప్రయాణంలో నువ్వు అనేక విజయాలు సాధించాలని ఆశిస్తున్నాను. మా ప్రతిష్టాత్మక చిత్రం 'క్రిష్ 4'కి నీవు దర్శకత్వం వహిస్తుండటం సంతోషంగా ఉందంటూ రాకేష్ రోషన్ రాసుకొచ్చాడు. ఈ విషయం తెలిసిన బాలీవుడ్ ప్రముఖులు హృతిక్‌కి శుభాకాంక్షలు తెలుపుతున్నారు. మరోవైపు ఈ ప్రాజెక్ట్ రూ.700 కోట్ల భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతునట్లు సమాచారం.



## కొత్త లుక్స్‌తో హల్‌చల్ చేస్తున్న అనన్యపాండే



బాలీవుడ్ బ్యూటీ అనన్య పాండే టాలీవుడ్ ప్రేక్షకులకు కూడా సుపరిచితురాలే. ఈ ముద్దుగుమ్మ 1998 అక్టోబర్ 30న ముంబైలో జన్మించింది. ఆమె తండ్రి చంకీ పాండే కూడా బాలీవుడ్‌లో ప్రముఖ నటుడు, తల్లి భావనా పాండే ఒక కాస్ట్యూమ్ డిజైనర్. అనన్య 2019లో "స్టూడెంట్ ఆఫ్ ది ఇయర్ 2" చిత్రంతో సినీ రంగంలోకి అడుగుపెట్టింది. ఈ సినిమాలో ఆమె నటనకు ఫిల్మ్‌ఫేర్ అవార్డు ఫర్ బెస్ట్ ఫీమేల్ డెబ్యూ కూడా లభించింది. ఆతర్వాత వరుసగా సినిమాలు చేసి ప్రేక్షకులను ఆకట్టుకుంది ఈ చిన్నది. అనన్య తన కెరీర్‌లో పతి పత్నీ ఔర్ వో, లైగర్, డ్రీమ్ గర్ల్ 2 వంటి చిత్రాల్లో నటించింది. లైగర్ ఈ బ్యూటీ తొలి తెలుగు చిత్రం. ఈ సినిమాలో విజయ్ దేవరకొండ సరసన ఆమె నటించింది, కానీ ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద విజయం సాధించలేదు. ఆ తర్వాత ఈ భామ ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లపై దృష్టి సారించింది. గెహరాయియా, ఖో గయే హమ్ కహా, కంట్రోల్, కాల్ మీ బే వంటి ప్రాజెక్ట్‌లలో ఆమె నటన ప్రశంసలు అందుకుంది. ఆమె సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటుంది. ఇన్‌స్టాగ్రామ్‌లో అనన్య భారీ ఫాలోయింగ్ ఉంది. వ్యక్తిగత జీవితంలో ఆమె పలుమార్లు ప్రేమ వ్యవహారాల గురించి వార్తల్లో నిలిచింది. ముఖ్యంగా నటుడు ఆదిత్య రాయ్ కపూర్‌తో ఆమె రిలేషన్‌షిప్ గురించి చర్చలు జరిగాయి, అయితే వారు విడిపోయినట్లు వార్తలు వచ్చాయి. అనన్య తన నటనతో పాటు ఫ్యాషన్ సెన్స్‌తో కూడా యువతలో పాపులర్ అయ్యింది.

## క్రేజీ కాంబో

### విజయదేరవకొండతో కీర్తిసురేష్ సినిమా

'మహానటి'తో జాతీయ ఉత్తమ నటి అవార్డు అందుకున్న కీర్తి సురేష్ ఈ మధ్య తెలుగులో కనిపించడం లేదు. గతేడాది వివాహం బంధంలోకి అడుగుపెట్టిన ఈ బ్యూటీ 'బేబీ జాన్'తో బాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది. గతంలో హోమ్లీగా కనిపించే ఈ ముద్దుగుమ్మ బాలీవుడ్‌లోకి వెళ్లగానే తనలోని మరో కోణాన్ని బయటపెట్టింది. బేబీ జాన్‌తో ఆమె గ్లామర్‌కి నార్త్ జనాలు ఫిదా అయిపోయారు. దీంతో సినిమా డిజాస్టర్ అయినా కీర్తి మాత్రం మంచి మార్కులే కొట్టేసింది. పెళ్లి తర్వాత దూకుడి పెంచిన కీర్తి మళ్లీ టాలీవుడ్‌పై ఫోకస్ పెట్టింది. దీంతో ఆమెకు వరుస ఆఫర్లు వెల్లువెత్తుతున్నాయి. నితిన్, వేణు యెల్దండి కాంబినేషన్లో దిల్ రాజు నిర్మిస్తోన్న 'ఎల్లమ్మ'లో కీర్తి సురేష్ నటిస్తోందంటూ వార్తలొస్తున్నాయి. ఈ క్యారెక్టర్ కోసం ముందుగా సాయిపల్లవిని అడిగితే డేట్స్ అడ్జట్స్ లేక నో చెప్పేసిందట. దీంతో ఆమె ఆఫర్ కీర్తి వద్దకు చేరినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. దీనిపై యూనిట్ నుంచి ఎలాంటి సమాచారం లేదు. తాజాగా ఈ భామ రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ పక్కన ఛాన్స్ కొట్టేసింది. ప్రస్తుతం విజయ్ దేవరకొండ 'కింగ్‌డమ్' అనే సినిమాలో నటిస్తున్నాడు. దీని తర్వాత 'రాజావారు రాణిగారు' ఫేమ్ రవికిరణ్ కోలా దర్శకత్వంలో 'రౌడీ జనార్ధన్' మూవీ చేయనున్నాడు. దీనికి దిల్ రాజు నిర్మాత. ఈ ప్రాజెక్టులో కీర్తి సురేష్‌ని తీసుకుంటే కాంబినేషన్ అదిరిపోతుందని మేకర్స్ భావిస్తున్నారట. ఇక సుహాస్ పక్కన 'ఉప్పు కప్పురంబు' మూవీ ఇప్పటికే కన్ఫామ్ అయిన సంగతి తెలిసిందే. జాతీయ ఉత్తమ నటిగా అవార్డు అందుకుని 'మహానటి'గా కీర్తించబడుతోన్న కీర్తి సురేష్ ఇకపై కమర్షియల్ బాటలో నడుస్తూ గ్లామర్ హీరోయిన్‌గా పేరు తెచ్చుకోవాలని తెగ ఆరాటపడుతోందట. చాలామంది హీరోయిన్లు కెరీర్ తొలినాళ్లలో గ్లామర్ పాత్రలు చేసి పెళ్లి తర్వాత హోమ్లీగా కనిపించడానికి ప్రయత్నిస్తారు. కీర్తి మాత్రం ఇన్నాళ్లూ కాస్త పద్ధతిగా కనిపించి పెళ్లి తర్వాత గ్లామర్ ట్రీట్ ఇవ్వడానికి తెగ కష్టపడుతోంది. బాలీవుడ్‌కి వెళ్లిన తర్వాత తత్వం బోధపడి ఇలాంటి నిర్ణయం తీసుకుని ఉండొచ్చని ఫాన్స్ అనుకుంటున్నారు. ప్రస్తుతం టాలీవుడ్‌లో వరుస ప్రాజెక్టులను లైన్లో పెడుతోన్న కీర్తికి ఒకట్రెండు హిట్లు పడ్డాయంటే ఇప్పట్లో ఆమె కెరీర్‌కు ఢోకా ఉండదు. ఇక బాలీవుడ్‌లో 'బేబీ జాన్' తర్వాత రాకింగ్ స్టార్ రణబీర్ కపూర్ పక్కన కీర్తి ఛాన్స్ కొట్టేసినట్లు ప్రచారం జరుగుతోంది. రొమాంటిక్ లవ్ స్టోరీగా తెరకెక్కే ఈ మూవీలో కీర్తి సురేష్ గ్లామర్ షోకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసిందట. అయితే ప్రస్తుతం రామాయణ, లవ్ అండ్ వార్‌బీ యానిమల్ పార్క్ వంటి చిత్రాలతో రణబీర్ బిజీగా ఉండటంతో ఈ ప్రాజెక్టు ఎప్పుడు పట్టాలెక్కుతుందో క్లారిటీ లేదు.



## భద్రాచలం ప్రభుత్వా దవాఖాన వద్ద ఉద్రిక్తత

- భవనం కూలిన ఘటనలో న్యాయం చేయాలని ఆందోళన



భద్రాచలం, మార్చి28( వెలుతురు): భవనం కుప్పకూలిన ఘటనలో శిథిలాల కిందపడి చనిపోయిన మృతుల కుటుంబాలకు న్యాయం చేయాలని కుల సంఘాలు, వామపక్ష, కుల సంఘా నాయకులు, తాపీమేస్త్రి ఉపేందర్ బంధువులు ఆందోళనకు దిగారు. బాధిత కుటుంబాలకు రూ.కోటి నష్ట పరిహారం చెల్లించాలని, ప్రభుత్వ ఉద్యోగం ఇప్పించాలని డిమాండ్ చేశారు. ఆ తర్వాతే మృతదేహాలకు పోస్టుమార్టం చేయాలని ప్రభుత్వ దవాఖాన మార్చురీ ఎదుట ధర్నాకు దిగారు. సమాచారం అందుకున్న పోలీసులు హాస్పిటల్‌కు చేరుకున్నారు. వారికి సర్దిచెప్పే ప్రయత్నం చేశారు. శ్రీపతి సేవా ట్రస్టు పేరిట భద్రాచలంలోని గ్రామ పంచాయతీ కార్యాలయ సమీపంలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న ఆరు అంతస్థుల భవనం బుధవారం కూలిన ఘటన విషాదాన్ని మిగిల్చిన సంగతి తెలిసిందే. శిథిలాల కింద చిక్కుకుని తాపీమేస్త్రి ఉపేందర్, కార్మికుడు కామేశ్వర్‌రావు మృతిచెందారు. గురువారం శిథిలాల్లో చిక్కుకుపోయిన తాపీమేస్త్రి కామేశ్వర్‌రావును అధికారులు ప్రాణాలతో బయటకుతీశారు. కానీ అప్పటికే కాలు, చెయ్యి నుజ్జునుజ్జయి, తీవ్ర రక్తస్రావం జరిగిన కామేశ్వర్‌రావు దవాఖానకు తరలించిన వెంటనే ప్రాణాలు వదిలాడు. శుక్రవారం ఉదయం ఉపేందర్ మృతదేహాన్ని శిథిలాల కిందినుంచి రెస్క్యూ సిబ్బంది వెలికి తీసింది. పోస్టుమార్టం అనంతరం ఉపేందర్ డెడ్‌బాడీని ఆయన కుటుంబ సభ్యులకు అందజేయనున్నారు.

## సమస్యలకు చావే పరిష్కారం కాదు

- కుటుంబ పెద్దలు ఆత్మహత్యలతో కుటుంబాలు చిన్నాభిన్నం
  - మాజీ ఎమ్మెల్సీ పారుఖ్ హుస్సేన్

హైదరాబాద్,మార్చి28( వెలుతురు): చిన్నచిన్న విషయాలకు ఆవేశంతో ఆత్మహత్యలకు పాల్పడవద్దని, దానివల్ల వారి కుటుంబాలు అనాథాలుగా మిగులుతున్నారని మాజీ ఎమ్మెల్సీ ఫారుఖ్ హుస్సేన్ అన్నారు. సిద్దిపేట జిల్లా రాయపోల్ మండల కేంద్రానికి చెందిన మహమ్మద్ షాదుల్లా అనే వ్యక్తి అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్న విషయం తెలుసుకున్న పారుఖ్ హుస్సేన్ బాధిత కుటుంబ సభ్యులను శుక్రవారం ఉదయం పరామర్శించారు. రూ.10 వేల ఆర్థిక సాయం అందించారు. చిన్న వయసులోనే షాదుల్లా మృతి చెందడం బాధాకరమన్నారు. ఆ కుటుంబానికి తాము ఎల్లప్పుడూ అండగా ఉండి వారి పిల్లలను మైనార్టీ హాస్టల్లో చేర్పించి విద్యాబుద్ధులు నేర్పిస్తామని పేర్కొన్నారు. ఆవేశంతో యువకులు ఆత్మహత్యలు చేసుకోవడం బాధాకరమని. వారు ఆత్మహత్యలు చేసుకుంటే కుటుంబాలు అనాథలుగా మిగులుతాయని విచారం వ్యక్తం చేశారు. షాదుల్లా వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్నప్పటికీ వ్యాపారంలో నష్టం రావడం, అప్పులు బాధతో ఆత్మహత్య పరిష్కారంకాదన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు ఆపద ఎక్కడ ఉంటే తాను అక్కడ ఉంటానన్నారు. పదవులు ఎప్పుడూ ఎవరికీ శాశ్వతం కాదని చెప్పారు. తనకు పదవి ఉన్నా లేకున్నా దుబ్బాక ప్రజలతో 30 ఏండ్ల అనుబంధం ఉందని తెలిపారు. తన ప్రాణం ఉన్నంతవరకు దుబ్బాక నియోజకవర్గ ప్రజలను ఎప్పుడు మరిచిపోనని ఆయన గుర్తు చేశారు. గ్రామాల్లో యువకులు మందు కల్లు తాగుడు, బెట్టింగులకు అలవాటు పడంతో ఇలాంటి సంఘటనలు చోటు చేసుకుంటున్నాయని గుర్తు చేశారు. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి చదివిస్తే విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత స్థాయిలో ఉంటే అందరూ సంతోషం వ్యక్తం చేస్తారన్నారు. ఆయన వెంట ఉమ్మడి మండల బీఆర్ఎస్ అధ్యక్షులు చింతకింది మంజూరు, సీనియర్ నాయకులు సత్తుగారి కిష్టారెడ్డి, మాజీ సర్పంచ్ కుమ్మరి శ్రీనివాస్ చారి, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ యూసుఫ్, ఇసాక్, మహమ్మద్ రఫీ, గ్రామ నాయకులు బాసం నరసింహారెడ్డి, గౌరీ గారి పరుశరాములు, బంగారెడ్డి లింగారెడ్డి, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల్లో అశాంతి

- అబద్ధాలతో పాలన సాగిస్తున్న రేవంత్ సర్కార్
- పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే చెల్లించాలని : ఎమ్మెల్సీ కవిత



హైదరాబాద్, మార్చి28( వెలుతురు): కాంగ్రెస్ పాలనలో ప్రజలు అశాంతిగా ఉన్నారని, ఈ పాలన ఎప్పుడు ఆగిపోతుందోనని ఎదురుచూస్తున్నారని ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. శాసనమండలిలో ఇవాళ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీల విలేకరుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మాట్లాడారు. అప్పులపై కాంగ్రెస్ నేతల తప్పులు బయటపడ్డాయని అన్నారు. రాష్ట్రం అప్పులు మొత్తం రూ.4.42 లక్షలుగా పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందని, కానీ సీఎం రేవంత్ రెడ్డి మాత్రం రూ.8 లక్షల కోట్లు అప్పులున్నాయని దష్ప్రచారం చేస్తున్నారని కవిత విమర్శించారు. అబద్దాలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇప్పటికైనా నిజాలు చెప్పాలని అన్నారు. అబద్దాలు చెబుతున్నామని కాంగ్రెస్ పార్టీ ఒప్పుకుంటే మర్యాదగా ఉంటుందని సూచించారు. ప్రజలు, రైతులు, మహిళలు ఇలా అన్ని వర్గాల సమస్యలపై గళమెత్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రతి రోజూ వినూత్న రీతిలో నిరసనలు తెలిపామని గుర్తుచేశారు. కేసీఆర్‌పై ముఖ్యమంత్రి చేసిన అనుచిత వ్యాఖ్యలపై కూడా సభలో నిరసన తెలిపామని అన్నారు. ఫీజు రీయింబర్స్ మెంట్‌పై తాము చేసిన పోరాటానికి ప్రభుత్వం దిగొచ్చిందని, ఎప్పటికప్పుడు ఫీజు రీయింబర్స్ మెంట్ నిధులను విడుదల చేస్తామని మండలి సాక్షిగా ముఖ్యమంత్రి ప్రకటించారని చెప్పారు. ప్రకటించిన విధంగా సీఎం ఫీజు రీయింబర్స్ మెంట్ నిధులను విడుదల చేసేవరకు తాము ప్రశ్నిస్తూనే ఉంటామని కవిత అన్నారు. కాళేశ్వరం బ్యారేజీలు కూలిపోతాయన్నదానిలో వాస్తవం లేదని, స్వయంగా ఇరిగేషన్ మంత్రి మండలిలో ఈ విషయం చెప్పారని అన్నారు. 'నీళ్లు ఇవ్వగలిగి ఇవ్వకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం కాదా..?' అని కవిత ప్రశ్నించారు. ప్రజా క్షేత్రంలో కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగడుతూనే ఉంటామని చెప్పారు. ఏప్రిల్ 27న ఎల్కతుర్తి వద్ద బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ జరుగుతుందని ఆమె తెలిపారు. మహాకుంభమేళా తరహాలో సభను నిర్వహిస్తామని అన్నారు. ఇరవై ఐదు వసంతాల బీఆర్ఎస్ పార్టీ ఉత్సవాల్లో ప్రజలు పెద్దఎత్తున పాల్గొనాలని కవిత పిలుపునిచ్చారు. శాసనమండలిలో బీఆర్ఎస్ ప్రజల గొంతుకగా వ్యవహరించిందని అన్నారు. సమన్వయంతో అన్ని అవకాశాల ను వాడుకొని ప్రభుత్వాన్ని ప్రశ్నించామని, అన్ని చర్చల్లో పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టామని కవిత చెప్పారు. ఈ మండలి సమావేశాలు రాష్ట్ర చరిత్రలో నిలిచిపోతాయని, ఈ సమావేశాల్లోనే బీసీ రిజర్వేషన్ల బిల్లులు, ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం పొందాయని తెలిపారు. ఆ బిల్లుల ఆమోదానికి బీఆర్ఎస్ పార్టీ కృషి ఫలితం ఎంతో ఉందన్నారు. అసెంబ్లీ సాక్షిగా మహిళలను ఉద్దేశించి పరుష పదజాలంతో ముఖ్యమంత్రి అసభ్యంగా మాట్లాడారని, ఆ వ్యాఖ్యలు ఆయన చరిత్రలో మరకగా ఉండిపోతాయని అన్నారు.

## భూకంపాలనూ ప్రధాని మోడీ ఆరా

- మయన్మార్, థాయిలాండ్ దేశాలకు బాసట

న్యూఢిల్లీ,మార్చి28( వెలుతురు):



భారీ భూప్రకంపనలతో బ్యాంకాక్, మయన్మార్ వణికిపోయాయి. రిక్టర్ స్కేల్‌పై 7.7 తీవ్రతతో ప్రకంపనలు రావడంతో ప్రజలు బెంబేలెత్తిపోయారు. భయంతో జనాలు బయటకు పరుగులు తీశారు. పెద్ద పెద్ద బిల్డింగ్‌లు కూలిపోయాయి. అయితే ఈ ఘటనలో భారీగానే ప్రాణనష్టం జరిగి ఉండొచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇక థాయిలాండ్ ప్రధాని అత్యవసర పరిస్థితిని విధించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని.. తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మరోవైపు రెస్క్యూ సిబ్బంది రంగంలోకి దిగి సహా చర్యలు చేపట్టారు. ఇదిలా ఉంటే శుక్రవారం చోటుచేసుకున్న భూప్రకంపనలపై ప్రధాని మోడీ ఆరా తీశారు. మయన్మార్, థాయిలాండ్ భూకంపాలపై ఆందోళన వ్యక్తం చేశారు. భారతదేశం అన్ని విధాలుగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. మయన్మార్, థాయిలాండ్ ప్రభుత్వాలతో సంప్రదింపులు జరపాలని ప్రధాని మోడీ విదేశాంగ మంత్రిత్వ శాఖను కోరారు. సాధ్యమైన అన్ని సహాయాలను అందించడానికి సంసిద్ధతను వ్యక్తం చేశారు. బాధితులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు- తెలిపారు. ఇదిలా ఉంటే భారత్‌లోనూ భూప్రకంపనలు చోటు-చేసుకున్నాయి. రిక్టర్ స్కేల్‌పై 6.8గా నమోదైనట్లు-గా తెలుస్తోంది. దేశ రాజధాని ఢిల్లీ సహా కోల్‌కతా, రాంచీ, త్రిపుర, అస్సాం, పాట్నాలో భూప్రకంపనలు సంభవించాయి. దీంతో భయంతో విద్యార్థులు, అధ్యాపకులు క్లాస్ రూమ్‌లోంచి బయటకు వచ్చేశారు. అలాగే అధికారులు కూడా కార్యాలయాల్లోంచి ఇళ్లకు వెళ్లిపోయారు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

## 47 మార్కెట్ కమిటీలకు చైర్మన్ల ప్రకటన



అమరావతి,మార్చి28( వెలుతురు): ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నామినేటెడ్ పోస్టుల భర్తీపై కూడా ఫోకస్ పెట్టింది.. ఇప్పటికే మెజార్టీ పదవుల్లో కూటమిలోని టీడీపీ, జనసేన, బీజేపీ నేతలను కూర్చోబెట్టిన ప్రభుత్వం.. మరో 47 మార్కెట్ కమిటీలకు ఛైర్మన్లను ప్రకటించింది.. 47 మార్కెట్ కమిటీలకు గాను మొత్తంగా సభ్యులతో కలిపి 705 నామినేటెడ్ పదవులు భర్తీ చేసింది. అభ్యర్థుల ఎంపికకు ప్రజాభిప్రాయ సేకరణ చేసి.. ఆ తర్వాత వారి పేర్లను ప్రకటించింది.. తాజాగా ప్రకటించిన 47 ఏఎంసీ ఛైర్మెన్ల పదవుల్లో 37 టీడీపీ నేతలకు, 8 జనసేన పార్టీ నేతలకు, 2 బీజేపీ నాయకులకు దక్కాయి. త్వరలోనే మిగిలిన మార్కెట్ కమిటీల ఛైర్మెన్లను ప్రకటించనుంది తెలుగుదేశం పార్టీ.. ఇక, కూటమి ప్రభుత్వం ప్రకటించిన 47 మార్కెట్ కమిటీ-లకు సంబంధించిన.. కమిటీలతో పాటు-.. కమిటీ- చైర్మన్‌గా ఎంపికైన నేతల పేర్లు.. వారు ఏ పార్టీకి చెందినవారు అనే విషయాన్ని జాబితాగా విడుదల చేశారు.




Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com